శ్రీ [illegible] గ్రంథమాల - ద్వితీయకుసుమము

శ్రీ హయగ్రీవాయనమః

ప్రతిజ్ఞాయౌగంధరాయణము

ఇది

శ్రీభాసమహాకవి సంస్కృతనాటిక కాంధ్రానువాదము

రచయిత :

కవిశేఖర మధ్వశ్రీ పళ్ళె పూర్ణప్రజ్ఞాచార్యులు

(గుంటూరు హిందూకళాశాల సంస్కృతాధ్యాపకులు)

—: ప్రకాశకులు :—

వేంకట్రామ అండ్ కో.,

ఎడ్యుకేషనల్ పబ్లిషర్సు,

బెజవాడ - మద్రాసు

1947

వెల 1-0-0

ద్వితీయ ముద్రణము
8000 ప్రతులు

వేంకట్రామ్ పవర్ ప్రెస్, ఏలూరు.

సర్వధారినామ సం॥రం
వైశాఖ ౮ ౧౦

శ్రీహయగ్రీవాయనమః

విజ్ఞప్తి

ద్వితీయ ముద్రణమునకు

తెనాలితాలూకామూల్పూరువాస్తవ్యుఁడు, భూస్వామి ఉదారుఁడు, వృద్ధికాముఁడు నగుమద్భాగినేయుఁడుచిరంజీవి శ్రీ మానూరు వేంకటరమణారావు మద్గ్రంథంబులలో నొక్కదానిని ముద్రింప ముచ్చటపడి సాదరంబుగా నా కొసంగినసద్ద్రవ్యము తో నే నీనాటికను 1947 సంవత్సరము మా పూర్ణప్రజ్ఞగ్రంథ మాలలో ద్వితీయ కుసుమముగాఁ దొలుసారి ప్రకటించితిని. భాసమహాకవి యందలి భక్తిచేతనేమి మద్గ్రంథమునందలి గుణలేశముచేతనేమి యనుపదమే యీనాటికను శ్రీఆంధ్ర విశ్వ విద్యాలయమువారు 1950 వ సంవత్సరమునకును, శ్రీ.మద్రాసు యూనివర్సిటీవారు 1951 వ సంవత్సరమునకును ఇంటర్ మీడియేటు పరీక్షకుఁ బాఠ్యగ్రంథముగా నిర్ణయించి ద్వితీయ ముద్రణావకాశమును వెంటనే కలిగించి మా గ్రంథ మాలను బ్రోత్సహించినందులకు ఉభయ విశ్వవిద్యాలయాధి కారులకును మత్కృతజ్ఞతా పూర్వకాభివందనముల నర్పించు చున్నాను.

నాయందభిమానముంచి యేతన్నాటికాపునర్ముద్రణము నకు రు 650 ఆఱువందలయేఁబది రూప్యముల నాకు విరాళ ముగా నొసఁగిన శ్రీ గుంటూరు రామచంద్రపురాగ్రహార సభవారికి నాధన్యవాదములు.

పై విధమున నాకును మద్గ్రంథమాలకును సర్వవిధములఁ దోడ్పడుచున్న విద్యాధికారులకు, గ్రంథ ప్రకాశకులకు, ఉదారులకు, అభిమానులకు, సహాయులకు, మిత్రులకు నా యభివందనములు.

ఇట్లు
గ్రంథకర్త
పళ్ళె పూర్ణప్రజ్ఞాచార్యులు

గుంటూరు
2—6—48

శ్రీహయగ్రీవాయ నమః

విజ్ఞప్తి

మామిత్రులగు శ్రీమాన్ కొమాండూరు కృష్ణమాచార్యుల వారిపీఠికయే భాస, తన్నాటక ప్రాశస్త్యమును బహుభంగుల విశదీకరించుటం జేసి నాభారము చాలవఱకుఁ దగ్గినను సముద్రాచారానుసారము రెండువాక్యముల వ్రాయుచున్నాను.

శ్రీమహామహోపాధ్యాయ టి. గణపతిశాస్త్రిగారి యముద్రిత గ్రంథాన్వేషణ కృషిఫలితముగా లభించిన భాసనాటక చక్రమును గాంచుభాగ్యము నాకు రమారమి యిరువదియైదు వత్సరములకుఁ బూర్వము గలిగినది. అప్పటి తన్నాటకాలోకన జనితానందమే నాకు 'ప్రతిమా, ప్రతిజ్ఞాయౌగంధరాయణ, చారుదత్త, దూతవాక్య, దూతఘటోత్కచ' నాటకాంధ్రీకరణములకు హేతువయ్యెను. ఉత్సాహము కలిగినప్పుడు గ్రంథములు వ్రాయుటయేగాని వానిఁ బ్రకటించుటయందు నా కంతగా దృష్టియుండెడిదిగాదు. కనుకనే కావ్యాలోక, శతలక్షణ్యాది గ్రంథము లెన్నియో మాతృకారూపమున నింటనే యున్నవి. ఇప్పటికేని కొందఱుమిత్రుల ప్రోత్సాహముతో నెలకొల్పఁబడిన మా పూర్ణప్రజ్ఞ గ్రంథమాలలో ఈ ప్రతిజ్ఞా యౌగంధరాయణమును (నాటికను) ద్వితీయ కుసుమముగాఁ బ్రకటింపఁ గలిగినందులకు సంతసించుచున్నాను. ఆదరపూర్వకముగాఁ బీఠికవ్రాసియిచ్చిన యస్మత్ప్రియ మిత్రులకు ధన్యవాదములు. మా గ్రంథమాలయందుఁ బ్రత్యేకాభిమానముఁ జూపుచున్న మిత్రులకును, ప్రకాశకులకును, శ్రీ చంద్రికా ముద్రాలయాధిపతులకును నే నెంతయుఁ గృతజ్ఞుఁడను.

ఇట్లు, గ్రంథకర్త

పల్లె పూర్ణప్రజ్ఞాచార్యులు.

పీఠిక

ప్రథితయశసాం భాససౌమిల్ల కవిపుత్రాదీనాం ప్రబంధా నతి క్రమ్య వర్తమానకవేః కాళిదాసస్య క్రియాయాం కథం బహుమానః.

సూత్రధార కృతారంభై ర్నాటకై ర్బహుభూమికైః సపతాకై ర్యశో లేభే భాసో దేవకులై రివ.

పైనుదాహరింపఁబడిన కాళిదాసబాణమహాకవుల వాక్యముల వలన భాసుని ప్రతిభావిశేష మూహింప వలసినదే గాని వ్రాయ నలవి గాదు. కవితా ప్రపంచమున కవికులగురుండును, గద్యరచనమున నిరవద్య విద్యాచణుఁడగు బాణుఁడును భాసునియందు సమాన ప్రతిపత్తి గల్గి యుండుట గమనింపఁదగిన విషయము.

1910 యవ సంవత్సరప్రాంతమున మహామహోపాధ్యాయ టి. గణపతిశాస్త్రిలవా రీనాటకములను విద్వల్లోకమునకు వెలిఁబుచ్చిరి. అది మొదలుగా భాసకవిని గూర్చియు తత్కృతనాటక త్రయోదశిని గూర్చియు వాదప్రతివాదములు ప్రబలియుండుట పండితులెఱింగినదే. నాటకములు మిక్కిలి సంగ్రహముగా నుండుటవలనను సౌలభ్యాతిశయముగల్గి యుండుటవలనను పూర్వకవికృతములును విస్తృతములు నగునాటకములను రంగస్థలోచితముగా మలయాళమునందలి భరతపుత్రులు కొత్తి వ్రాసికొనియుందురనియు తజ్ఞు లభిప్రాయపడుచున్నారు. ఈ పూర్వకవిభాసుఁడే కానోపు. రచన ననుసరించియు శైలియందలి యార్షభావమునుబట్టియు నీ నాటకములు తప్పక కాళిదాసునకుఁ బూర్వమునఁగల రూపకరంగమును సూచించు చున్నవనుట నిర్వివాదము.

శతానీకపుత్త్రుండగు నుదయనుఁడు క్రీ. వె. 6 వ శతాబ్దము నను ఐదవ శతాబ్దప్రారంభమునను వత్సవిషయము నేలిన వత్సరాజు. ఆకాలముననే భాసుఁడును గలఁడని యొకయభిప్రాయము. మృచ్ఛకటికమునఁగల పాలకుఁడును, మాగధుఁడగు దర్శకుఁడును, ఉజ్జయినీ నాథుఁడగు ప్రద్యోతుఁడును సమకాలికులు. చారుదత్తనాటకమే

మృచ్ఛకటికముగాఁ బరిణమించినది. శూద్రకుఁడు క్రీ. శ. 2 వ శతాబ్దమునఁ గలఁడని నిరూపించిరి. పాణిని క్రీ. పూ. 6 లేక 7 వ శతాబ్దప్రాంతములఁ గలఁడని ఐతిహాసికసమ్మతి. భాసుని అపాణినీయ ప్రయోగముల ననుసరించియు, ఆర్షకావ్య మగు శ్రీమద్రామాయణముతోఁ దులఁదూఁగఁగల శైలీసంవాదము ననుసరించియు, భాసుని కాలము క్రీస్తునకుఁ బూర్వము 4 లేక 5 వ శతాబ్దప్రాంతము గానోపును.

ఈనాటకములందు సౌలభ్య మనునది ప్రథమగుణము. ఔత్తరకాలికనాటకరంగమునఁ బ్రదర్శనయోగ్యము లయ్యును శబ్దార్థవైచిత్ర్యము గలిగి ప్రాచ్యపాశ్చాత్యఖండములందును నగ్రస్థానము వహించిన కాళిదాసనాటకములు మొదలుగా ప్రదర్శనమున కనుకూలములు గానివియును శబ్దార్థాడంబరము గలిగి సుప్రసిద్ధ పాణినీయ ప్రయోగోదాహరణభూతము లగు భవభూతి, మురారి ప్రస్థానముల వఱకును గల శైలీభేదములు భాసునియం దించుకయును గానరావు. ఇంతియ గాక రంగస్థలమున నత్యంతరమణీయములును యామమాత్ర కాలమునఁ బ్రదర్శనార్హములు నగుట యీనాటకములందుఁ గల సామాన్యగుణసంపద. కావున దృశ్యకావ్యము లనుమాట యీనాటకములకే చెల్లినది. ఉత్తరనాటకరంగమున మృచ్ఛకటిక మొక్కటి దక్క తుల్యానుభావము గలనాటకము మచ్చునకైన దొరకదు. పాత్రములగమనిక సినిమారంగమునందువలె నతిశీఘ్ర మగుటయు రసస్ఫూర్తి గల్గి యుండియును పదాడంబరము లేక చర్వణానుకూల మగురీతి నొప్పారుటయును ఈరూపకములందుఁ గలయనన్యసామాన్య ధర్మము. కావున నతిప్రాచీనము లయ్యును బ్రకృతరంగమున కవి యెంతయు ననుకూలము లగుచున్నవి. "ఉదయనకథాకోవిదగ్రామవృద్ధాన్" అను మహాకవిపద్ధతి కనుగుణముగా నీనాటకములం దితిహాసవృత్తము లగు రామభారతకథలే గాక స్వప్నవాసవదత్తాప్రతిజ్ఞాయౌగంధరాయణములం దుదయనకథయుఁ గ్రోడీకరింపఁబడినది. ఆధునికనాటకమందలి పిచ్చివానిపాత్ర యౌగంధరాయణపాత్ర ననుసరించియే వ్రాయఁబడినది. మహావీరచరిత్రమునకు నుత్తరరామ

చరిత్రమునకుఁ గలసంబంధమే, ప్రతిజ్ఞాయౌగంధరాయణస్వప్నవాసవదత్తలకునుగలదనుట విమర్శకసంవేద్యము; రసములును వీర-కరుణ విప్రలంభగర్భిత శృంగారము లుభయమునకును సమానమే. పై యుదాహరణముల ననుసరించి యీనాటకము లుత్తరరూపకకర్తలకెట్లు మార్గదర్శకము లయ్యెనో పండితు లూహింపఁ గలరు.

ఈనాటకములందలి యితివృత్తములు ప్రఖ్యాతోత్పాద్యమిశ్రభేదములు గల్గి రామభారతభాగవత కథాపీఠముల ననుసరించి స్వోపజ్ఞమగు శైలివిశేషముచే నల్లఁబడినవి.

బాలచరితమున శ్రీకృష్ణచేష్టితములును, మధ్యమవ్యాయోగ, పాంచరాత్ర, దూతవాక్య, దూతఘటోత్కచ, కర్ణభారోరుభంగములఁ బాండవకథయు, ప్రతిమాభిషేకముల రామోదంతమును, ప్రతిజ్ఞా స్వప్నముల నుదయనేతివృత్తమును, అవిమారకచారుదత్తముల నుత్పాద్యవస్తువులును కూర్పఁబడి కవియొక్క సర్వంకష ప్రతిభాశాలిత్వమును, సర్వరసప్రపంచచంచుత్వమును వేనోళ్ళఁ జాటుచున్నవి. కాళిదాస భవభూతులందును ఇట్టిచతురశ్రనిర్మాణమార్మికతకలదా? అనియును శంకింప వలసినట్లున్నవి గాదా యీరూపకములు? ఇవి త్రయోదశ సంఖ్యాత్మకములయ్యును రసపూర్ణములే.

ప్రకృతనాటకమునందలి పాత్రౌచిత్యరసపోషణాదికావ్యగుణము మ విస్తరించి వర్ణింపవలయుననిన నుపోద్ఘాతము విస్తరించుటయేగాక శకలోకమున కేర్పడుస్వైరభావముల నరికట్టు ప్రయత్నమువంటి గునేమో యని యట్టియుద్యమమునుండి విరమించుచున్నాను.

గ్రంథకర్తలగు మధ్వశ్రీ పూర్ణప్రజ్ఞులు సార్థకనామధేయులు, రాంధ్ర విద్వల్లోకమున కతిపరిచితులు నగుట వారిని పాఠకులకుఁ బరిచితులనుగా నొనర్ప యత్నించుట కేవల మనుభవపునరుక్తి యగును. అయినను నూతనవిద్యార్థులకుఁ గొంత యెఱింగించుము యుక్తమే. వీరు బాల్యమునందె శబ్దశాస్త్రనిష్ణాతులై యష్టావధాన, శతావధానముల నొనరించి కావ్యనాటకనిర్మాణమున నుభయ

ందును బంచాశదధిక గ్రంథముల రచించిరి. శ్రీరామకళ్యాణ
ిమ ప్రయత్న మసినచో వీరి ప్రతిభావిశేషము చాలవఱకును
ు యగును. పరిణతదశ నందిన కాదంబరీకవిత యనర్ఘళము
ముద్రిత గ్రంథములగు ద్విపదమేఘసూత కైకేయీ సౌశీల్యాదు
ల కదివఱకే సుపరిచితములు. కావ్యాలోక శతలక్షణ్యాద్యనేక
ు లింకను ముద్రణాలయమును జొఱకున్నవి. భాసునిసౌల
యమునకు మెఱుఁగు వెట్టినట్లున్న దీయాంధ్రీకరణము.
గాకన్యాయముగా ఈ క్రింది శ్లోకమున కాంధ్రీకరణమును
పుఁడు.

వాదగ్నిర్జాయతే మథ్యమానాత్ భూమిస్తోయం ఖన్యమానాదదాతి
సోత్సాహానాం నాస్త్యసాధ్యం నరాణాం మార్గారబ్ధాః సర్వయత్నాః ఫలంతి.

అం-1-శ్లో-18

యుచోఁ గట్టెసుండియు రాలు నిప్పులెత్తువ్వుచో నీరొసంగును ధరణి యేని
దసాధ్య ముత్సాహుల కేది కూడఁదటి నొనర్ప ఫలించు యత్నంబు లెల్ల.

శ్రీయాచార్యులవారు నాకుఁ జిరపరిచితు లగుటయే గాక
ు గౌరవపాత్రులు నగుటచే వీరి నామస్మరణము నాహర్ష
ఎన వ్యంగముగా నొనరించియుంటిని.

"స్వాదుకాంబరీరసాస్వాదమునను బూర్ణమగు ప్రజ్ఞ వాయుని
లను, శాబ్దికులఁ గావ్యవేత్తల సరసకవుల లాక్షణికులను దలఁతు
ముగ". (_7 ఆంధ్రహర్షచరిత్రము)

ప్రస్తుతము పీఠికామిషమున మరల వీరియుత్కర్షమును బరిమిత
బచరింపఁ గల భాగ్యము నా కొదవించినందులకు కృతికర్తల
ుఁ గృతజ్ఞుఁడను. శ్రియఃపతి వీరి కాయురారోగ్యసంపదల నొసం
ిక యని యభిలషించుచు నింతటితో నాపీఠిక ముగించు
ను.

ూరు, కొమాండూరు కృష్ణమాచార్యులు,

_47. Retd.) Lecturer, A. C. College, Guntur.

ఈనాటికయందువచ్చు పాత్రములు

పురుషులు

యౌగంధరాయణుఁడు – వత్సరాజుగారి ప్రధానమంత్రి

సాలకుఁడు }
నిర్ముండకుఁడు } యౌగంధరాయణుని చారపురుషులు

హంసకుఁడు – వత్సరాజునకు నిత్యసన్నిహితుఁడగు పరిచారకుఁడు

బ్రాహ్మణుఁడు – యౌగంధరాయణుని మిత్త్రుఁడు

కాంచుకీయుఁడు } మహాసేనమహారాజుగారి యంతఃపుర పరిచారికుఁడగు బాదరాయణుఁడు

రాజు – } మహాసేన మహారాజు. వాసవదత్త తండ్రియగు ప్రద్యోతుఁడు

విదూషకుఁడు – వత్సరాజుగారి ప్రియవయస్యుఁడు వసంతకుఁడు

ఉన్మత్తకుఁడు – పిచ్చివేసముతోనున్న యౌగంధరాయణుఁడు

శ్రమణకుఁడు – బౌద్ధసన్యాసివేషముతోనున్న వత్సరాజమంత్రి

రుమణ్వంతుఁడు – వత్సరాజ సచివుఁడు – శ్రమణక వేషధారి

భటుఁడు – మహాసేన భృత్యుఁడు

గాత్రసేవకుఁడు – వాసవదత్తావాహనమగు భద్రవతికిఁ బరిచారకుఁడు

సాధారణభటులు (ఇరువురు) – మహాసేనుని భటులు.

భరతరోహకుఁడు – మహాసేనుని ముఖ్యమంత్రి

శాలంకాయనుఁడు – మహాసేనుని సచివుఁడు

స్త్రీలు

విజయ – వత్సరాజగృహమున ద్వారపాలిక (ప్రతీహారి)

దేవి – మహాసేనుని పట్టపురాణియగు అంగారవతి.

శ్రీ హయగ్రీవాయ నమః

ప్రతిజ్ఞా యౌగంధరాయణము

ప్రథమాంకము

(నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించును)

సూత్రధారుఁడు—

గీ. నేను మెల్లర కిడు మహాసేనుఁ డధిక
బలుఁడు వాసవదత్తోరుభద్రుఁ డెవ్వఁడు
వత్సరాజాభిధానుఁ డవార్యశక్తి
రాజితుం డగుయౌగంధరాయణుండు॥

(నడచి తెరవైపు చూచి) ఆర్యారాలా! ఇటువచ్చెదవా!

(ప్రవేశించి)

నటి:—ఆర్యా! ఏమి సెలవు?

సూత్ర:—నటీ! ఏదే నొక్కదానిం గూర్చి గాన మొనర్పుము. నీ గానమ్ముచే రంగస్థలంబు ప్రసన్న మగుడు మేమును నాటక ప్రయోగంబున కుపక్రమింతుము. నటీ! ఆలోచించుచుంటి వేమి? పాడెదవా?

నటి:—ఆర్యా? బంధుకులంబున నేదో యస్వస్థత వాటిల్లినట్లు నేఁడు కలఁగంటిని. కానఁ గుశల మెఱింగి వచ్చుటకు నెవరినైనఁ బంపఁ గోరెద.

సూత్ర—అట్లే యొనర్చెదను.

గీ. పురుషు నొక్కనిఁ బంపుదుఁ బూవుఁబోఁడి!
అఖిల మెఱిఁగినవాని హితాభిలాషి

- తెరలో -

సాలకా ! సిద్ధముగా నుంటివా ?

సూత్ర:—

అఖిల మెఱింగినవాని హితాభిలాషి
సదిగో యౌగంధరాయణుఁ డేఁప్రనట్లు.

- ఇరువురు నిష్క్రమింతురు -

ఇది స్థాపన.

- పిమ్మట సాలకునితో యౌగంధరాయణుఁడు ప్రవేశించును -

యౌగంధరాయణుఁడు:—సాలకా ! సిద్ధముగా నుంటివా ?

సాలకుఁడు:—ఆర్యా ! సిద్ధముగా నుంటిని.

యౌగం:—చాల దూరము పోవలయుఁ జుమా.

సాల:—మహత్తరం బగుస్నేహంబుతోఁ గదా యేలినవారికడ సేవ చేయుచున్నాను.

యౌగం:—ఔను. అట్టిస్నేహంబుగల బలశాలియే గదా పోఁగలఁడు.— ఏలయన

గీ. ఇష్ట వలయు దుష్కరపుఁబెద్దు నెపుడు స్నేహ
భరితులందునో సత్కార నిరతులందో
వారిసామర్థ్యమును దైవవశముచేతఁ
జెడినఁ జెడు లేక యనుకూలపడినఁ బడును. 3

& order used / not subject (P)

అట్లేని నర్మదానదీతీరసమీపవర్తి యగు వేణువనంబు నంటి మూఁడరణ్యంబులు గలవు. వానిలో నాగవనంబునకు రేపు మహారాజుగారు వెడలుదురు. ఈలోపలనే నీవు శ్రీవారిని సందర్శింప వలయుఁజుమా.

సాల:—ఆర్యా! మహారాజుగారికి మనవి చేయఁదగు విషయంబులతోడి లేఖయే గదా నన్నుఁ బోనీయకున్నది.

యౌగం:—విజయా !

(ప్రవేశించి)

విజయ:—ఆర్యా! ఏమి సెలవు.

యౌగం:—లేఖను రక్షాసూత్రమును ద్వరితముగాఁ గొనిరమ్ము.

విజయ:—చిత్తము (నిష్క్రమించును.)

యౌగం:—సాలకా! నీవీమార్గము నెన్నఁడైనం జూచియుంటివా?

సాల—లేదు. వినియుంటిని.

యౌగం:—ఇదియు మేధావిలక్షణంబె. ఓయీ! ప్రద్యోతుఁడు వనగజప్రచ్ఛాదితశరీరం బగునీలగజంబు నొకదానిఁ గల్పించి మన ప్రభువుగారిని వంచింపఁ దలంచుచున్నాఁడని నేఁడు విన వచ్చినది. మహారాజుగారిబుద్ధి యీపాటికే మోసమునఁ బడియుండ దనితలంతును. ఆహా! ప్రద్యోతునకు మా వత్సరాజువలన నెంత భయము! దీనివలన నాతని యక్షౌహిణులకు వత్సరాజుసైన్యముతోఁ బోరఁ జాలమి తెల్లమగును. ఏల యన.

చ. బల మధికమ్మె కాని నరపాలుతెవర్థము గాదు, వీరులుం
గల రధికమ్ము గాదు నరకాంతునిపై ననురక్తు, లందుచే
ఛలమున వత్సరాజుఁ గొన సాహసి యయ్యెను వీడి యుద్ధవా
రలు; బల మెంత యున్న ననురాగము లేనిమొదవ్ గళిత మా.

(ప్రవేశించి)

విజయ:—ఇదిగో లేఖ. రక్షాసూత్రము సర్వాంతఃపురజన హస్తంబులనుండి తొందరింపఁబడుచుండె నని రాజమాతగారు సెలవిచ్చిరి.

యౌగం:—విజయా! సర్వాంతఃపురవధూకరస్పృష్టంబు గాని వేరొండు గాని రక్షాసూత్రంబు వేగిర మొసంగు మని రాజమాతగారికి మనవి చేయుము.

విజయ:—ఆర్యా! చిత్తము. (నిష్క్రమించును)

(ప్రవేశించి)

నిర్ముండకుఁడు:—ఆర్యా! సుఖ మగుఁ గాక.

యౌగం:—ఏమీ నిర్ముండకుఁడా?

నిర్ముం:—ఆర్యా! మహారాజుగారిసన్నిహిత పరిచారకుం డగు హంస కుఁడు వచ్చియున్నాఁడు.

యౌగం:—ఏమీ! హంసకుఁడొక్కఁడే వచ్చె ననియా? సాలకా! ఒకముహూర్తంబు విశ్రమింపుము. అవసర మగునేనిఁ ద్వరిత మ్ముగా నైనఁ బోవచ్చును లేదేని విశ్రాంతినైన నందవచ్చును.

సాల:—ఆర్యా! చిత్తము. (నిష్క్రమించును)

యౌగం:—నిర్ముండకా! హంసకుని దోడి తెమ్ము.

నిర్ముం:—ఆర్యా! చిత్తము. (నిష్క్రమించును)

యౌగం:—ప్రభువుగారితో నవినాకృతుం డగుహంసకుఁ డిప్పుడే కాకియై వచ్చెనని వినుటచే నాచిత్త మెంతయుఁ దత్తఱ పడుచున్నది. ఏల యన.

గీ. కబురులం దెల్పు బందుగుల్ కాచి యుండ
వరిగి పనదేశ మిబ్బు నేరునరున కట్ల
ప్రియమొ విందునో యకట! యప్రియమొ విందు
నో కదా యని శంకింప సాఁగె మనసు.

(పిదప హంసకుఁడు నిర్ముండకుఁడును బ్రవేశింతురు)

నిర్ముం:—ఆర్యా! ఇటు – ఇటు.

హంస:—ఆర్యయౌగంధరాయణు లెచ్చట నున్నారెచ్చట నున్నారు?

నిర్ముం:—వీరే యార్యయౌగంధరాయణులు. సమీపింపుఁడు.

(నిష్క్రమించును)

హంస:—(సమీపించి) ఆర్యునకు సుఖ మగుఁగాక.

యౌగం:—హంసకా! మహారాజుగారు నాగవనంబునకుఁ బోలేదు కదా.

హంస:— ఆర్యా! మహారాజుగారు నిన్ననే నాగవనంబునకుఁ బోయినారు.

యౌగం:— అయ్యో! నిష్ఫలంబుగదా యిక సాలక ప్రేషణము. వంచితుల మైతిమి. ఇఁక నేమైనఁ దిరిగి యాశకలదా? లేక యిప్పుడే ప్రాణములఁ బాయ వచ్చునా?

హంస:— రాజుగా రింతవఱకు జీవించియే యున్నారు.

యౌగం:— రాజుగా రింతవఱకు జీవించియే యున్నారనుటచే నేలిన వారి కొకపాటియాపద గల్గినట్లు చెప్పినట్లయ్యె. మహారాజుగారు పట్టువడిరా? ఏమి.

హంస:— ఆర్యులు చక్కఁగ నూహించితిరి. అట్లే పట్టువడిరి.

యౌగం:— ఎట్లు. మహారాజుగారు పట్టువడిరా? ఆహా! ఎంత దుష్కరకృత్యం బొనర్చిరి. నేటికిఁ బ్రద్యోతుని భాగ్యము ఫలించినది. నేటినుండియు వత్సరాజామాత్యుల కసమర్థతయు నపకీర్తియుఁ బ్రకటితంబు లగు. రాఁబోవు ననర్థంబులకు ముందె ప్రతీకారముఁ జింతించునా రుమణ్వంతుఁ డప్పు డెచ్చటికేగెను? ఆయాశ్వికసైన్య మప్పు డెందుండెను? ఏల యన

ఉ. స్వామియెడన్ సరాగ మతిసౌహృదనీతము సత్కులంబు వ్యా
యామపటిష్ఠపూరుషమయంబు గుణార్జవయుక్త మాశ్విక
స్తోమము లంచ మీ నరులఁ జొచ్చెనొ? దుర్గమభూమి యొంట న
ల్లోమముల విచ్చెనో? రిపుసమూహ మెదుర్కొనలేమి నొచ్చెనో? ఉ

హంస:— మహారాజుగారు సమగ్రయోధబలపరివారు లేని ఈయనర్థము మూడకయే పోయెడిది.

యౌగం:— ఏమీ! మహారాజుగారు సమగ్రయోధపరీతులు కారా?

హంస:— ఆర్యా! చిత్తగింపుఁడు.

యౌగం:— మార్గశ్రాంతిచే నీవును బడలియున్నావు. కూర్చుండుము.

హంస:—ఆర్యా! చిత్తము. (ప్రణమించి)

ఆర్యా! చిత్తగింపుఁడు. మన మహారాజుగారు హాయసుఖదాయక మీకాల మని కించిదవశిష్ట యామ రేయియందే యనుక రేవుదారిగ నర్మదానదిని దాఁటి వేణువనంబున నిజకళత్రంబునుంచి యాతపత్రమాత్ర పరిచ్ఛదుండై గజమృగయార్హంబగు బలంబుతో మృగంబుల హర్షారావంబులు పిక్కటిల్లు వీథినుండి నాగవనంబునకుఁ బ్రయాణమైరి.

యౌగం:—తరువాత తరువాత.

హంస:—తరువాత సూర్యుఁ డంపవేటుమారంబున నుండఁ గొన్ని యోజనంబులు నడచి పోవ మదగంధీర పర్వతమునకు క్రోశ మీవలఁ దటాకపంక్తిస్థితమై యర్ధనిర్మిత మనశ్శిలా లేపంబుం బలె భీమదర్శనం బగుగజయూథంబు మాదృష్టిపథంబునం బడియె.

యౌగం:— తరువాత తరువాత.

హంస:—తరువాత మనసేనలు తదేకదృష్టితోఁ జూచుచుండ నాగజయూథంబు భయం బుప్పతిల్ల నొక్కెడ గుమిగూడె — అప్పుడీయనర్థంబునకు మూలకంద మగునొకభటుండు మహారాజుగారిచెంతకు వచ్చెను.

యౌగం:—ఆఁపుము — ఆఁపుము. ఇచ్చటికిఁ గ్రోశమాత్రదూరంబున మల్లికాలతాచ్ఛాదిత శరీరంబుతో నఖదంతశూన్యంబుగ ఏకనీలంబగు నొకయేనుఁగు నా కగుపించెనని చెప్పలేదా?

హంస:—ఏమీ! ఆర్యున కంతయు నవగతమే. ఇంత జాగ్రదవస్థయందున్నను ఇట్టియనర్థ ముప్పతిల్లినది గదా.

యౌగం:—ఓయీ! జాగరూకుని వంచెను విధియే బలవత్తరమని యెఱుంగుము. తరువాత తరువాత.

హంస:—తరువాతఁ బభువుగారు నూఱు బంగారునాణెంబు లా నృశంసునకుఁ బహుదనం బిచ్చి యందఱువిన నిట్లనిరి. హస్తి శిక్షయందు నీలకువలయతను వను గజసార్వభౌమ మొండు గల దని తొల్లి చదివియుంటిని. కావున మీరెల్ల రీగజయూథంబున నప్రమత్తులరై మెలంగుడు. నేను వీణామాత్ర ద్వితీయుఁడనై యాగజేంద్రము బట్టి తెచ్చెదను అని.

యౌగం:—అప్పుడు రుమణ్వంతుఁడు స్వామి నుపేక్షించెనా?

హంస:—లేదు. లేదు. ఏలినవారిని బతిమాలుకొని రుమణ్వదమాత్యుఁ డిట్లు మనవి చేసెను.

మహారాజా! ఐరావణాది దిగ్గజ గ్రహణంబును దేవరవారి పట్టు నుపపన్నంబు. కాని రక్షణ కళక్కంబు లఖ్యటంజేసి దేశాంతరంబులు సన్నిహితాంతరంబులై యుండుచు. అందును నిర్లజ్జులు దుష్కులీను లగునార్యులు నివసింతురు. కావున గజయూథయోగ్యపదాతివర్గంబుతోనే గాక సమగ్రసైన్యంబుతో మన మందఱ మట కేగుట మే కాని దేవరవా రొంటరిగ నేగుట సమంజసము కాదు అని.

యౌగం:—రుమణ్వంతుఁడు మహాజనసమక్షమునందే మహారాజుగారితో నిట్లు మనవి చేసెనా? అట్లేని యాతనిప్రభుభక్తి నిరుపమ మనియే తలంతును. తరువాత — తరువాత,

హంస:—తరువాత మహారాజుగారు తన్నట్లు వారించెడు రుమణ్వంతుని దనపాణింబులపై నొట్టిడుకొని నివారించి నీలవలాహక మనునేనుంగు డిగి సుందరపాటలనామకహయరత్న మధిరోహించి యంబరమణి నభోమధ్యంబు చేరక మున్న యిరువది మంది భటులు వెంట రాఁ బ్రయాణ మైరి.

యౌగం:—విజయంబునకా ? — ఛీ, గజగ్రహణకుతూహలంబునఁ బ్రద్యోతునివంచనోద్యమంబు దలంపఁ డాయె. తరువాత — తరువాత.

హంస:—తరువాత ద్విగుణమాత్రంబుగ మార్గంబు గమించితిమొక్కచో సాలవృక్షచ్ఛాయయందు వృక్షసావర్ణ్యంబున దేహనీలిమంబు ప్రత్యేకము కనుఁగొనరాక తళతళ మెఱయుచు నశరీరనిష్కంపంబులం బోలెఁ బొలుచు చతుర్దంతములతో నాదివ్యవారణ ప్రతికృతి ధనుశ్శత ప్రమాణ దూరంబున మా కగుపించె.

యౌగం:—హంసకా! అది దివ్యవారణ ప్రతికృతి గాదు మాసంతాపాకృతి యని నుడువుము. తరువాత — తరువాత.

హంస:—తరువాత మహారాజుగారు గుఱ్ఱంబు డిగి దేవతాప్రణామం బొనర్చి వీణఁ గైకొనిరి. అంత నాదివ్యవారణప్రతికృతికి వెనుక గజనిశ్చయంబునం బోలె నొకకంఠీరవంబు గానిపించె.

యౌగం:—సింహమా? తరువాత — తరువాత.

హంస:—తరువాత సింహాన్వేషణార్థ మే మం దరిగితిమి. అప్పుడు మహామాత్రప్రధానాయుధీయులతో నిండియున్నయాకృత్రిమ వారణంబు మెల్ల మెల్లగా మహీవల్లభు నెదుర్కొనియె.

యౌగం:—తరువాత — తరువాత.

హంస:—తరువాత మనప్రభువుగారు తనకుఁ దోడుగా వచ్చిన సత్కులప్రసూతు లగుయోధవరుల నామగోత్రపురస్సరముగాఁ బేర్కొని యొదార్చి యిది యంతయుఁ బ్రద్యోతుని కపటప్రయోగము. మీ రెల్లరు నన్ను నెంబడింపుఁడు. నే నిప్పుడేయీప్రద్యోతుని విషమం బగుఛలప్రయోగంబు నస్మత్పరాక్రమంబుచే సమం బొనర్తు నని నుడివి వెంటనే పర బలంబుఁ బ్రవేశించిరి.

యౌగం:— పరబలంబును బ్రవేశించెనా? ఏమి చేయును?

గీ. వైరివంచనచే సిగ్గు వడియె, మాని,
సత్వసము పేతుఁ డెంతయు శౌర్యశాలి
ఒకఁడు శత్రులసన్నిధి నుండెఁ; నింక
నెదిరిబలమును జొచ్చుట తప్ప నేమి సేయు?

తరువాత — తరువాత

హంస — ఆత్మాభిప్రాయానువర్తి యగుసుందరపాటలం బను నా హయరత్నంబుపైఁ గ్రీడించువాఁడుం బోలెఁ బసమనంబున నున్నంతకన్న మిన్నగఁ బరబలంబు నుఱుమాడుచు వైరి బలంబు బహుళం బగుటం జేసి యత్యంతము కాయక్లేశ మందుచు విషణ్ణనష్టసకలపరివారుండై యేకాకి నగునాచే — కాదు కాదు — తనచేతనే తాను రక్షించుకొనఁ బడుచుఁ బగ లంతయు నెడ తెగక యాల మొనరించుటం జేసి డస్సి వైరిప్రహారంబులచే హయంబు గూల సూర్యాస్తమయసమయంబున మనరాజుగారు మూర్ఛిల్లిరి.

యాగం:—ఏమి ! మనరాజుగారు మూర్ఛిల్లిరా ? తరువాత — తరువాత

హంస:—తరువాత సమీపారణ్యప్రదేశములనుండి యేజాతియో [illegible] కో[illegible]ల శక్తిఁ గొలంది పెకలించుకొని వచ్చి శరీరబంధనమున సామాన్యమానవునట్లు మహారాజుగారు పరిభవింపఁబడిరి.

యాగం:—ఏమీ ! మహారాజుగారు పరిభవింపఁబడిరా ?

సీ. మాంసలాత్యంతోన్నతాంసద్వయం బొప్పి
వ్యాయామ సుదృఢ పర్వములు గల్గి
నాగేంద్రహస్తంబు నగెడునాకృతి గల్గి
తగుదీర్ఘ వర్తులత్వములఁ దనరి
చాపసంస్ఫాలనశస్త హస్తము లొప్పి
వడి వడి శరము లెక్కిడుటఁ దెలిసి
సతతంబు విప్రపూజనశీల మొప్పారి
విహితులఁ గను గారవించు టెఱిఁగి

గీ. శత్రులయందున నాలింగనములచేతఁ
బొలుచు మావత్సభూపతిభూరిభుజయు
గళికిఁ దగిలించిరే మహాకఠినముష్టులు
శంకణంబుల నిడుఁకోట సంకెలలను.

యౌగం:—ఈ పాపాత్ముఁడు ప్రాణంబులఁ బాసెనా ? ఆహా !

గీ. పరన్నృపులచేత నాక్రమింపఁ బడ కుండ
ధర్మసాంకర్య మెంతమాత్రంబు లేక
పాలితం బయి పుడమి తన్మేలువదలి
పాలుఁ బాలింపుచుండు నాపదలయందు. ౧౦

హంస:—తరువాత నేలినవారిచేఁ దోలుపోల్తనే బల్లెపుఁబోటున మూర్ఛిల్లిన శాలంకాయనుం డనుమహాసేనామాత్యుఁ డప్పుడే తెలిసి 'వల దీసాహసకార్యంబు వలదీసాహసకార్యం' బని యఱచుచుఁ దత్ప్రదేశంబునకు విచ్చేసె.

యౌగం:—తరువాత – తరువాత.

హంస:—అట్లు విచ్చేసిన పదపడి అయ్యమాత్యుండు మనతేనికిఁ దత్కాలదుర్లభం బగుప్రణామంబు గావించి బంధంబులనుండి విడిపించెను.

యౌగం:—మన ప్రభువుగారిని బంధనిర్ముక్తుఁ గావించెనా ? మేలు ! శాలంకాయనా ! మేలు ! దురవస్థ శత్రు నేనియు మిత్ర కార్యంబునకుఁ బురికొల్పును గదా. హంసకా ! ఇప్పుడు నాహృదయంబు వ్యసనంబునుండి యించుక యూఱడిల్లినదివలెనున్నది. తరువాత నా సజ్జనుం డేమి చేసెను ?

హంస:—అంత నాప్రద్యోత సచివుండు సాదరంబుగఁ గొన్ని సాంత్వవచనంబుల నూఱడించి దెబ్బలు గాఢముగాఁ దగిలియుండుటచే వాహనంబుపైఁ గూర్చుండఁజాలరని స్కంధశయనంబుపై మనరాజుగారి నుజ్జయినికిం గొనిపోయెను.

యౌగం:—మనతేని నుజ్జయినికిఁ గొనిపోయెనా ! ఇదియే నుండి నే శంకించునసర్థము.

గీ. అపుడె నాతలపోయునసర్థ మిదియ
కోరి ప్రద్యోతుఁ డొండనకోర్కి యడిచు

ధీరచిత్తుండు కాన నీదృశము లైన
కష్టముల నెట్లొ జీవింపఁ గలిగె నేఁడు. ౧౧

ఇటుపై

శా. ఏలీలం గను మా ప్రభుండు మును లెక్కే చేయఁ డాజిని, నిం
కేలీలన్ వినుఁ శత్రువాక్కులు సువాక్కై యొప్ప విన్వానులన్
పోరే కల్గమి స్వార్థ పౌరుష నెటుల్ పూనున్ మదిన్, స్వప్నుఁ డౌఁ
గా రుద్ధుం డొకవేళఁ జెందుతను సత్కారంబొ ధిక్కారమో. ౧౨

(ప్రవేశించి)

ప్రతీహారి:—ఆర్యా! రక్షాసూత్ర మిదిగో

యౌగం:—

గీ. ఆవసరం బేగ భాగ్యహైన్యమున నాయె
వితగమును పార్థితంబు లీ ప్రతిసరములు
క్షణము ముగిసిన పై హాయి రాజమునకుఁ
జేయునీరాజనోత్సవ చిహ్నము లటు. ౧౩

ప్రతీ:—ఆర్యా! ఇదిగో రక్షాసూత్రము

యౌగం:—విజయా! ఉంచుము.

ప్రతీ:—రాజమాత కేమని విన్నవింపను?

యౌగం:—ఈలా గని.

ప్రతీ:—ఈలా గనఁగా.

యౌగం:—ఇట్లు,

ప్రతీ:—ఆర్యా! సెలవిండు సెలవిండు.

యౌగం:—(ఆత్మగతము) ఈ వృత్తాంతము దాఁచ శక్యముగాదు. రాజమాత కీవార్తఁ దెలియఁ జేసెదను. (ప్రకాశము) విజయా! మనస్సు గట్టిచేసికొనుము. (చెవిలో నేమో చెప్పును).

ప్రతీ:—అయ్యో! అయ్యో!

యౌగం:—నీవు విజయవు కదా. ధైర్యము వహింపుము.

ప్రతీ:—ఇదిగో పోయెదను. మందభాగ్యురాలను గదా!

యౌగం:—రాజమాతతో రాజుగారు బంధితులైరని యొకేమాఱు విన్నవింపకు సుమా. స్నేహదుర్బలంబగు మాతృహృదయంబు నెట్లేని రక్షింపవలయు.

ప్రతీ:—అట్లేని ఈ వృత్తాంత మెట్లు విన్నవింప మందురు.

యౌగం:—వినుము.

మ. తొలుదొల్తం బలుసందియంబులకు నుద్బోధంబుగా నెవ్వియో
పలుకం గా వలె యుద్ధదోషముల నాపై నామె సందిగ్ధయై
తలపోయం దనపట్టి కయ్యశుభ మాత్మన్ దుఃఖ ముప్పొంగఁ గాఁ
గలరూపంబు తెలుంగ నేర్పుమెయి వక్కాణింప నా నత్తఱిన్. ౧౪

ప్రతీ:—గ్రహించితిని. (నిష్క్రమించును)

యౌగం:—హంసకా! నీ వపుడు స్వామితోఁ గూడ నేల పోవైతివి?

హంస:—దేవా! నే నప్పుడు మహారాజుగారిని వెంబడించి నాయాత్మను గృతార్థ మొనర్చుకొన నుద్యుక్తుఁడ నైతిని గాని శాలంకాయనుం డీవృత్తాంతమును గౌశాంబీనగరంబునఁ దెలుప నన్నుఁ బంచెను.

యౌగం:—శాలంకాయనుం డిట్లేల చేయును? లాభము లేదను నిరాశతో రాజుగారు పంప మానిన యీవృత్తాంతమును స్వామిప్రీతికై యిటఁ బంపఁ దలంచెనా? లేక అనురక్తుం డగు భటుండు రాజుకడ నుండుట యపాయ మని నిన్నుఁ బరిహరించుటకుఁ గా నిట్లు పన్నియుండునా?

హంస:—అవును. నన్ను బరిహరించుటకే యట్లు పన్నియుండును.

యౌగం:—లేక - ఆశాలంకాయనుండు గర్వంబుచేఁ దనబుద్ధిసామర్థ్యమును గౌశాంబీజనులకుఁ జాట నెంచెనా? అదియుఁ గాదేని తనయుద్యమంబు ఫలించెనని యుల్లానందించు చున్నాఁడా? కానిమ్ము. హంసకా! నన్నుగూర్చి మహారాజుగా రేమియుఁ జెప్పియుండ లేదా?

హంస:—ఆర్యా! చెప్పియుండ కేమి? శాలంకాయనుం డట్లు కౌశాంబి కేఁగి యీ వృత్తాంత మెఱింగింపు మని నన్నుఁ బంచిన పదపడి నేను ప్రయాణము గాఁబోవుచు నేలినవారికిఁ బ్రదక్షిణంబు గావింప నంతర్బాష్పకలితలోచనంబులతో నాతో నేదియో యెక్కువగాఁ జెప్పనుంకించియు స్తంభితకంఠు లగుటచే మాట రాక కాఁబోలు మహారాజుగారు హంసకా! పొమ్ము. యౌగంధ (సగమనియాఁపును.)

యౌగం:—హంసకా! నన్నుఁ బేరితో బిలుచుచుంటి నని సంశయింపకుము. నిశ్శంకముగాఁ జెప్పుము. ఇయ్యది స్వామివాక్యము గదా.

హంస:—యౌగంధరాయణుఁ జూడుమనిరి.

యౌగం:—ఉండుము. ఏ మనిరి? తక్కినమంత్రి మండలము నెల్ల నటుంచి యౌగంధరాయణునే చూడు మనిరా?

హంస:—దేవా! చిత్తము.

యౌగం:—ఇట్టియిక్కట్టు కలుగక మున్నే తగుప్రతీకారము గావింపఁ జాలని యీయదూరదర్శిని – నిరర్థకముగా నింత కాలమునుండి రాజాన్న మారగించు నీనిరర్థకజీవనుని – నిరుపయోగంబు గా నిన్నినాళ్ళనుండి రాచమన్ననల నందుచున్న యీవ్యర్థుని – నన్నుఁ జూడవలయు నని రాజుగారు తలంచిరా?

హంస:—చిత్తము.

యౌగం:—అట్లని మాఱురూపంబుతోడి నన్ను స్వామి చూడఁ గలఁడు.

చ. అరినగరంబునందో చెఱయందో యరణ్యమునందో లేక దు
ర్భరతర వేదనం దనువుఁ బాసినచోఁ బరలోకమందునో
కరము జయంబుఁ గొంటి నని గర్వితు నానృపు మోసగించుచో
స్థిరనిజరాజ్యవైభవముఁ జేకొని శ్లాఘ్యతఁ గార్యమందునో ౧౫

(తెరలో)

హా! ప్రాణేశ్వరా! హా! ప్రాణేశ్వరా!

యౌగం:—

క. శోకమున కిదిగో స్త్రీలు ప్ర
తీకార మొనర్తు రిట్లు దీనికి కా దీ
శోకం బగుం బో మంత్రుల
ప్రాకట సామర్థ్య హైన్య వర్ణనముల్. ౧౬.

(ప్రవేశించి)

ప్రతీహారి:—ఆర్యా! రాజమాతగారు

యౌగం:—ఏమి? [illegible]?

ప్రతీ:—[illegible]

[illegible]:—ఎట్లు?

ప్రతీ:—సుహృజ్జనపరిగృహీతుం డగు నా వత్సరాజువృత్తాంత మిట్లాయెం గదా ఇప్పుడు వైరనిర్యాతనంబుకన్నం గర్తవ్య మొండేమి యుండును. సుహృజ్జనంబుతో సంప్రతించి నిర్ధారింపం దగును. ఎవ్వండు మహాసంకటంబులనైతము కటకటంబడండో, ఎవ్వండు విషమగతుం డయ్యు వెనుదీయండో, ఎవ్వడు వంచితుం డయ్యు నిర్విణ్ణుండు గాండో, ఎవండు ప్రతిఘాతంబులనైతము ప్రాణంబులం బాయండో యట్టిబుద్ధిమంతుని గదా యడుగుచుంటిని. తొలుదొల్త మత్కుమారునకు వయస్యుండవును బదపడి యమాత్యుండవునగు పుత్రకా! మత్పుత్రకుం గొనిరమ్ము అని.

యౌగం:—ఆహా! ఈపూజ్యురాలు రాజకులోచితంబుగా గంభీరముగం బల్కినది. ఈయమ సంభావనను బహూకరింతును. విజయా! నీరముం గొని రమ్ము.

ప్రతీ:—అయ్యా! చిత్తము. (నిష్క్రమించి మరలం బ్రవేశించి) ఇదిగో నీరము.

యౌగం:—తెమ్ము. (ఆచమించి) విజయా! పూజ్యురాలగు రాజమాత యేమి చెప్పెను ?

ప్రతీ:—పుత్రకా ! మత్పుత్రకుఁ గొనిరమ్ము – అని

యౌగం:—హంసకా ! ప్రభువుగా రే మనిరి ?

హంస:—యౌగంధరాయణుఁ జూడుము – అని.

యౌగం:—విజయా !

గీ. రాహుసంగ్రస్తుఁడౌ ద్విజరాజుఁ బోలె
వైరిసంగ్రస్తుఁ డైనయావత్సరాజు
విడిచి పెట్టింప లే నేనిఁ బిలువ వలదు
నన్ను యౌగంధరాయణుఁ డన్నపేర. ౧౪

(ప్రవేశించి)

నిర్మండకుఁడు:—ఆర్యా! ఒకయద్భుతకృత్యము జరిగినది. మహారాజుగారి దుర్దైవశాంతినిమిత్తము జరుగుసంతర్పణమున భోజన మొనర్చు బ్రాహ్మణజనంబుఁ జూచి యున్మత్తవేషధారి యగునొకద్విజుండు పెద్దగానవ్వి – 'తినుండు తినుండు మీ యిష్టము వచ్చినట్లు తినుండు. దీన నీ రాజకులంబున కభ్యుదయమే లెం' డని యంతలోనే యంతర్హితుం డాయెను.

యౌగం:—నిజముగా ?

(తరువాత బ్రాహ్మణుఁడు ప్రవేశించును)

బ్రాహ్మణుఁడు:— ఇవిగో యున్మత్తవేషధారి యగునాబ్రాహ్మణుఁ డుపయోగించుకొని పనితీరుపై వదలిపెట్టి పోయినదుస్తులు. ఈదుస్తుల ధరించి భగవానుం డగుద్వైపాయనుండు వచ్చి యున్నాఁడు.

యౌగం:—ఎట్లు! ద్వైపాయనుండు వచ్చియున్నాఁడా ?

బ్రాహ్మ:—ఔను.

యౌగం:—అల్లని ఆమహామహుని జూచితివా.

బ్రాహ్మ:—చూచితిని.

యౌగం:—ఏమిది రూపాంతరమువలెఁ గన్పట్టుచున్నది. ఆహా! నాకిప్పుడు స్వామిసన్నిధి కలిగినట్లే యున్నది. ఈయుపకరణంబుల ధరించి రిపునగరంబున నిర్భయంబుగా సంచరింపు మని యుపదేశింపనే కాఁబోలు భగవానుండగు బాదరాయణుఁ డీవస్తుల నాకుఁ బ్రసాదించినాఁడు.

గీ. మనుపదేశంబు కొలఁది యున్నత్తవేష
మూని యేతెంచె నిప్పు డీమానవుఁడు
రాజు విడిపింపఁ గలఁ డరిరాజ్యమందుఁ
గాన రాకుండ నడిపింపఁ గలఁడు నన్ను. ౧౫

(ప్రవేశించి)

ప్రతీహారి:—ఆర్యా! రాజమాతగారు "పుత్రకు కౌశల్యమును చూడఁ గోరెద" నని పలుకుచున్నారు.

యౌగం:—ఇదిగో వచ్చుచున్నాను ఆర్యా! శాంతిగృహమున నాకై వేచియుండుము.

బ్రాహ్మ:—చిత్తము. (నిష్క్రమించును)

యౌగం:—హంసకా! నీవు విశ్రమింపుము.

హంస:—చిత్తము. (నిష్క్రమించును)

యౌగం:—విజయా! ముందు నడువుము.

ప్రతీ:—చిత్తము. (ముందునడుచును)

యౌగం:—ఆహా!

సీ. రాయుచోఁ గట్టినుండియు రాలు నిప్పు
త్రవ్వుచో నీ రొసంగును ధరణి యేని
కా దసాధ్య మత్యాహిత మేది కూడఁ
దక్షి నొనర్ప ఫలించు యత్నంబు లెల్ల.

(అందఱు నిష్క్రమింతురు)

ఇది ప్రథమాంకము

శ్రీ హయగ్రీవాయ నమః

ప్రతిజ్ఞాయౌగంధరాయణము

ద్వితీయాంకము

(తరువాతఁ గాంచుకీయుఁడు ప్రవేశించును)

కాంచుకీయుఁడు:—అభీరకా! అభీరకా! నీవు పోయి మహాసేన మహారాజుగారి మాటగాఁ బ్రతీహారరక్షకునితో నిట్లు చెప్పుము. వీరు కాశీరాజుగారి యుపాధ్యాయులు. జైవంతి నామధేయులు. దూతకృత్యంబుమీఁద నిట కేఁగుదెంచిరి. ఇమ్మహాత్మునకు సామాన్యదూతలకుం బలెఁ గాక విశేష సత్కార మొనర్చి మంచిబస చూపించుటయే గాక యీ యతిథి యాతిథేయసత్కారంబుల లెస్సగాఁ బడసితినని యనుకొనులాగొనర్పఁ బ్రయత్నించునది. — అని —

ఆహా! ఈలాగునఁ బ్రతిదినమును గోత్రానుకూలంబు లగురాజకులంబులనుండి దూత లేఁగుదెంచుచున్నారు. కాని మహాసేనమహారాజుగా రెవ్వరిని నిరాకరింపరు. ఎవ్వరిని స్వీకరింపరు. ఇది యేమిటో? ఏమి యున్నది. కన్యాదాన విషయంబున దైవమే సమర్థంబు. ఏలయన.

చ. ఎవనికి భార్య గాఁగలదొ యీ మనవాసవదత్త యట్టిభూ
ధవుకడనుండి దూత నృపుదండకు రాఁ డవు; లేనిచో మహీ
ధవుఁ డిటు దూతలన్ నృపకదంబము పంప వరప్రతీక్షుఁడ
య్యు వరగుణంబులన్ దెలిసియున్ వరు నేటికి నిశ్చయింపఁడో? ౨౦

ఓహో! ఇం దంతఃపురపరిచారవర్గ మందంద యొదిఁగి కొనుటం జేసి మహారాజుగా రీప్రదేశంబున కరుదెంచు చున్న ట్లున్నది. ఇదిగో. మహాసేనమహారాజుగారు ఈమహాను భావుఁడు.

గీ. నిబిడ దూర్వాంకుర స్నిగ్ధ నీలమణి వి
భాసిపీఠాంగదోన్నత బాహుశిఖరుఁ
డీకనకతాళవనినుండి యేగుదెంచు
శరవణమునుండి వెడలు విశాఖు నట్లు. ౨౧

(నిష్క్రమింతురు)

విష్కంభము.

(తరువాత రాజును బరివారమును బ్రవేశించును.)

రాజు:—

చ. మహిపతు లెల్ల భృత్యు లటు మార్గమునందున మత్తురంగమ
ప్రహితపరాగమున్ మకుటభాగము లంట ధరింతురి గాని యా
మహిమము నాకు మోద మణుమాత్రముఁ గూర్పదు నాగవిజ్ఞతా
మహితుఁడు వత్సరాజు గుణవన్నృపుఁడు నన్ బ్రణమిల్లకుండుటన్. ౨౨

బాదరాయణా !

(ప్రవేశించి)

కాంచుకీయుఁడు:—మహాసేనులవారికి విజయ మగుఁ గాక.

రాజు:—జైవంతికి బస నేర్పాటు చేసితివా ?

కాంచు:—బస నేర్పాటు చేసితిమి. తగినట్లు సత్కరించితిమి.

రాజు:—మంచిపని చేసితివి. నీవు రాజవంశ్యగుణాభిలాషివి. వచ్చిన పెద్దల మర్యాద చేయుటయే మంచిది. ఇట్లు దూతల నంపిన రాజులలో నెవ్వరు కన్యాప్రదానమున కర్హు లని యెవరి నడిగినను వార లొండొరులయభిప్రాయంబునకో నాయభిప్రాయంబునకో నిరీక్షించు చుందురే కాని తమయభిప్రాయంబుల నొక్కరును వెల్లడింపరు. (కాంచుకీయునివైపు చూచి) నీ వేమో చెప్పఁ దలఁచువానివలెఁ గాన్పించుచున్నావు.

కాంచు:—మ రేమియు లేదు. కన్యాప్రదానంబును గూర్చి యడుగ వచ్చు చున్నారు.

రాజు:—సంకోచింపకుము. సంకోచింపకుము. ఈకన్యాప్రదానవిధి సర్వసామాన్యమ కదా. నీవు చెప్పఁ దలఁచిన దేదియో నిశ్శంకముగాఁ జెప్పుము.

కాంచు:—మహాసేనమహారాజా! నాఁ చెప్పఁదలఁచినది మ రేమియు లేదు. ఇదియే. ఇట్లు ప్రత్యహంబును గోత్రానుకూలంబు లగురాజకులంబులనుండి దూత లేతెంచుచున్నను మహారాజుగారొక్కరిని నిరాకరింపరు. ఒక్కరిని స్వీకరింపరు. ఇది యేమిటి? అని.

రాజు:—బాదరాయణా! ఇది వాస్తవమే. వరగుణంబులయం దతిలోభంబునను వాసవదత్తయం దతివాత్సల్యమునను వరనిశ్చయ మొనర్పఁ జాల కున్నాను. నేను వరునియందు

మ. మొదలన్ సత్కుల మెంతు వాపయి దయన్ ముఖ్యంబుగా నెన్నెదన్
మృదు వయ్యున్ దయ సారవత్సుగుణ మామీఁదన్ సురూపంబు నా
పిదపన్ గాంతిని, వీని నెన్న గుణలుబ్ధిన్, స్త్రీజనార్థంబె; యా
పిదపన్ వీర్యము వెంతు లేక యది పృథ్వీన్ స్త్రీల నెట్లోమ నా. ౨౩

కాంచు:—దేవరవారియందుఁ దప్ప నిప్పుడీసద్గుణంబు లెల్ల నెక్కడ నెన్నిఁ బొక్కనియందుఁ గాన వచ్చునా?

రాజు:—అందులకే గదా యింతగా విచారించుట.

తలఁచుగాఁ దండ్రి చేయుయత్నంబుచేతఁ
గన్యకకు సద్గుణుం డైన కాంతుఁ డబ్బు;
తక్కువై భవములమాట దానిదాని
ప్రాక్కృతం బగుసుకృతంబుఁ బట్టియుండు. ౨౪

కన్యాప్రదానకాలంబునఁ దల్లులు దుఃఖశీల లగుదురు. కాన దేవిని గూడఁ బిలుచుకొని రమ్ము.

కాంచు:—మహాసేనుల సెలవు (నిష్క్రమించును)

రాజు:—అదేమో కాశీరాజు దూతను బంపినాఁడని వినఁగానే వత్సరాజును బట్టికొన నాచేఁ బంపఁబడిన శాలంకాయను మీఁదికి నాబుద్ధి పోవుచున్నది. ఏమయియుండును. ఇంత దనుక నా బ్రాహ్మణుఁ డావృత్తాంత మేమియుఁ బంపకున్నాఁడు.

గీ. ఏనుఁగులవేట యాతని కెపుడు నాట
ఆతని హృదయంబు సంతతం బద యుండు;
కాని తన్నంతుఁ కెల్లరుఁ గాద టంచు
మొండుగా యత్న మొనరించి యుండ వలయు. 21

(తరువాత సపరివారయై దేవి ప్రవేశించును

దేవి:—మహాసేనులకు జయ మగుఁ గాక.

రాజు:—దేవీ! కూర్చుండుము.

దేవి:—చిత్తము కూర్చుండును

రాజు:—వాసవదత్త యెక్కడ?

దేవి:—ఉత్తర యనువైతాళికయొద్ద మహతీవీణాభ్యాసంబునకై పోయి యున్నది.

రాజు:—ఏమీ! వాసవదత్తకు గాంధర్వమున నభిలాష జనించినదా?

దేవి:—ఏదే నొక్కపని యుండుట మంచి దని తనచెలియగు కాంచనమాల వీణ నేర్చుకొనుటఁ జూచి తాను గూడ వీణ నేర్చుకొనఁ దలఁచినది.

రాజు:—ఇది బాల్యంబున కుచితమే గదా.

దేవి:—దేవరవారితో నే నొకటి విన్నవింపఁ దలఁచుకొన్నాను.

రాజు:—ఏమని?

దేవి:—వీణ నేర్ప నొకయాచార్యుఁడు కావలయు నని.

రాజు:—సన్నిహితవివాహకాల యగువాసవదత్తకు వేఱెయాచార్యుఁ డేల? భర్తయే వీణ నేర్పును లెమ్ము.

దేవి:—ఆఁ ! అప్పుడే నాబిడ్డకుఁ బెండ్లియీడా ?

రాజు:—దేవీ ! పుత్రికను ప్రతిదినము ననురూపవరునకు నొసంగు మని మమ్ము బ్రోత్సహించుచు నిపుడిట్లు పరితపించెద వేల ?

దేవి:—కన్యాప్రదానము నాకభిమతమే గాని పుత్రీవియోగము మాత్రము నన్ను సంతాపపెట్టుచున్నది. అట్లేని యెవరి కొసంగితిరి.

రాజు:—ఇంకను నిశ్చయము లేదు.

దేవి:—అమ్మాయికి వివాహవయస్సు వచ్చినను నిశ్చయమే లేదా ?

రాజు:—

ఈయ లేదన్నచో సిగ్గు లేదు దెంచు
నిచ్చితి మటన్నచోఁ జింత హెచ్చు మదికి
ధర్మమునకుఁ గ్షేమమును మధ్యమున నుండి
కూఁతులం గన్నతల్లులు కుందుదురకటా. ౨౬

ఇప్పు డన్ని విధంబుల మనవాసవదత్త యుత్తమాములకుఁ బరిచర్య సేయఁ దగినయీడులో నున్నది. అదియుం గాక కాశీరాజోపాధ్యాయుం డగునార్యజైవంతి దూతగాఁ జను దెంచి తదీయచారిత్రంబుచే న న్నెంతయు లోభపెట్టుచున్నాఁడు. (తనలో) దేవి యేమియు బదులు చెప్పదు. కన్నీరు గార్చుచుఁ గలఁతఁ జెంది యున్నది. వరనిశ్చయ మేమి చేయఁగలదు. కానిమ్ము. ఈయమకు నాయభిప్రాయ మెఱిఁగింతును.

(ప్రకాశము)

అస్మదీయసంబంధాభిలాషులై రాజులు వచ్చినట్లు దూతల వలన వినుచున్నాము.

దేవి:—ఇది యంతయు నిప్పుడేటికి ? ఎవరి కొసంగినచో సంతాప మొందమో యట్టివారి కొసంగుడు.

రాజు:—ఆహా! ఎంతసులభముగాఁ బల్కితివి. తరువాత నేమైన మూఁడినచో నన్నుపాలంభించుటకా? వినుము.

గీ. వచ్చిరి మదీయసంబంధవాంఛఁ గాశి
రాజు మైథిలమగధసౌరాష్ట్రనృపులు
వంగపతి శూరసేనుఁడు వరగుణాఢ్యు
లిం దెవఁడు పాత్రుఁడో పుత్రి నీయఁ జెప్పుము. ౨౩

(ప్రవేశించి)

కాంచుకీయుఁడు:—<u>వత్సరాజు.</u>

రాజు:—వత్సరాజా?

కాంచు:—మహాసేనమహారాజా! అనుగ్రహింపుము. అనుగ్రహింపుము. ప్రియవచననివేదనత్వరచే సముదాచారంబు పాటింప మఱచితిని.

(నేలపైఁ బడును)

రాజు:—ఏమీ! ప్రియవచనమా?

దేవి:—(లేచి) ఆర్యపుత్రా! జయము. (అని పోఁబోవును)

రాజు:—(హర్షముతో) దేవీ! ప్రియవచనాకర్ణనమునకు నీవు పరిహార్యురాలవు గావు. కూర్చుండుము.

దేవి:—ఆర్యపుత్రుని సెలవు. (కూర్చుండును)

రాజు:—బాదరాయణా! లెమ్ము. లెమ్ము. సంకోచింపక చెప్పుము.

కాంచు:—(లేచి) పూజ్యు లగుమనశాలంకాయనామాత్యులు వత్సరాజును బట్టుకొనిరి.

రాజు:—(హర్షముతో) ఏ మంటివి?

కాంచు:—పూజ్యు లగుమనశాలంకాయనామాత్యులు వత్సరాజును బట్టుకొనిరి.

రాజు:—ఉదయనునా?

కాంచు:—అవును.

రాజు:—శతానీకుని పుత్రుని ?

కాంచు:—నిజముగా.

రాజు:—సహస్రానీకుని మనుమని ?

కాంచు:—అతనినే.

రాజు:—కౌశాంబీపురాధీశుని ?

కాంచు:—స్పష్టముగా నాతనినే.

రాజు:—గాంధర్వవిద్యాధనుని ?

కాంచు:—అతని నట్లే చెప్పుదురు.

రాజు:—వత్సరాజునే గదా ?

కాంచు:—చిత్తము. వత్సరాజునే.

రాజు:—అట్లైని యౌగంధరాయణుఁడు కాలధర్మ మొందెనా ?

కాంచు:—లేదు. కౌశాంబీనగరమున నున్నాఁడు.

రాజు:—అట్లైని వత్సరాజును బట్టుకొన లేము.

కాంచు:—మహారాజ! నామాట నమ్ముఁడు.

రాజు:—

ఉ. నమ్మఁగఁ జాల నే నుదయనగ్రహణంబును వేయుఁ జెప్పు హ
స్తమ్ముల మందరాచలము దర్పసమగ్రతఁ ద్రిప్పినట్లు; యు
ద్ధమ్ముల వైరులన్నృపునుదగ్రపరాక్రము ముగ్గడింతు క
ర్ణమ్ములఁ జొచ్చుఁ దత్సచివరత్నముమంత్రమహాప్రభావముల్. ౨౨

కాంచు:—మహారాజా ! అనుగ్రహింపుము. వృద్ధుండ నదియుంగాక బ్రాహ్మణుండ. ఏలినవారియెదుట నెన్నఁడును దబ్బఱ లాడి యుండ లేదు.

రాజు:—ఆఁ. అవును నీవిదివఱ కెన్నఁడును దబ్బఱలాడ లేదు. అట్లైని శాలంకాయనుం డేమియదూత నిట కంపెను ?

కాంచు:—దూత నెవ్వనిఁ బంప లేదు. జవాతిశయంబు గలఖరరథంబుపై ముందుభాగమున వత్సరాజుం గూర్చుండఁ బెట్టుకొని శాలంకాయనామాత్యుండు తానే వచ్చెను.

రాజు:—అలాగా? అహా! అట్లైని ఇంక మనసైనికు లెల్లరుఁ గత్తళంబుల విచ్చిసుఖంబుగా విశ్రమింప వచ్చును. నేఁడు మొదలుకొని సామంతరాజు లేతద్భయంబు లేమిం జేసి నాకడకుఁ బ్రిచ్చన్నముగా దూతల నంపుట మాని నిర్భయంబుగా నుండవచ్చును. వేయేల నేఁడు గదా నేను మహాసేనుండ నైతి.

దేవి:—ఏమీ అమాత్యుండు కొనివచ్చెనా?

రాజు:—కొనివచ్చెను.

దేవి:—ఇతనికొఱకే గదా మనవాసవదత్త నేరికి నొసఁగఁ దలంపకున్నాము. (Pos. [illegible] not give [illegible])

రాజు:—ఈతండు నాకు యుద్ధమున గెలుచుకొన్న శత్రువేయైనను గుణసంపదఁబట్టి పట్టి నీతనికే యీయఁ దలంచితిని.

బాదరాయణా! శాలంకాయనుం డెక్కడ?

కాంచు:—భద్రద్వారమున విడిసి యున్నాఁడు.

రాజు:—పొమ్ము. యువరాజోచితగౌరవంబుతో వత్సరాజప్రధానంబుగా నమాత్యుని బ్రవేశపెట్టుమని ముఖ్యామాత్యుఁడగు భరతరోహకునితోఁ జెప్పుము.

కాంచు:—ఏలినవారి సెలవు. (పోవును)

రాజు:—బాదరాయణా! ఇటు రమ్ము.

కాంచు:—ఏమి సెలవు?

రాజు:—వత్సరాజును జూడ వచ్చుపౌరుల నెవ్వరిని వారింప వలదు.

క. ఇతనిన్ మద్రిపు శౌర్య
శ్రుతపూర్వున్ బౌరజనము చూచుం గాతన్
క్రతు సంయుతంబు నంతః
స్థితరోషము నైనశౌదమసింగముఁ బోలెన్.

కాంచు:—చిత్తము. అట్లే. (నిష్క్రమించును)

దేవి:—ఈరాజకులంబున నెక్కు డభ్యుదయంబు లనుభూతంబు లయ్యెఁ గాని యార్యపుత్రున కింతటి ప్రీతిభాజనం బొండేదియుఁ గాదని తలంతును.

రాజు:—నేనును వత్సరాజగ్రహణసదృశం బగుప్రియవార్త నిదివఱకు విన్నట్లేనిఁ దలంపను.

దేవి:—వత్సరాజా ?

రాజు:—అవును.

దేవి:—పెక్కు రాజకులంబులు మనసంబంధముఁ గోరి వచ్చియున్నట్లు విని యున్నాను గాని యాతఁ డొకమాత్ర నేనియు నిదివఱకుఁ బంపి యుండ లేదు.

రాజు:—మహాసేనుండ నని యేనియు నన్నితఁడు లెక్క సేయఁడు. ఇఁక మనసంబంధమును గోరునా ?

దేవి:—లెక్క సేయఁడా ? అట్లేని బాలుఁడా ? లేక మూర్ఖుఁడా ?

రాజు:—మూర్ఖుఁడు కాఁడు — బాలుఁడే.

దేవి:—అతని నేది యింత గర్వింపఁ జేయుచున్నది ?

రాజు:—ఏదియా ? వినుము. సుప్రసిద్ధరాజర్షి విరాజితంబును వేదాక్షరసమ్మిళిత మహాభారత ప్రతిపాద్యము నగుభరతవంశ మీతని నింత గర్వింపఁజేయు చున్నది. వంశపరంపరాయాత మగు గాంధర్వవేద మీతని కింత కావరము గలిగించుచున్నది. వయోఽనురూపం బగురూప మీతని నింతగా విభ్రమింపఁ జేయు చున్నది. ఎట్లో యేర్పడినపౌరానురాగ మీతని నింత విస్రంభపాత్రుఁ గాఁ జేయుచున్నది.

దేవి:—అట్లేని అభిలషణీయంబులు గదా యీవరగుణంబులు. ఈతఁ డేగుణంబుచే దోషి యయ్యె ?

రాజు:—దేవీ ! ఏమీ ! ఆశ్చర్యము లేనిచోట నాశ్చర్యపడెదవు. చూడుము.

గడిపోదలో నిడినయగ్ని గతి నిరంతు
శంబుగా ఛాంత్రి నంతట సంచరించి
శాసనం బస్మదీయ ముజ్జ్వలిత మయ్యె
సమసిపోయెడు నితనిరాజ్యంబునందు. ౩౦

(ప్రవేశించి)

— ఏలినవారికి జయ మగుఁ గాక. దేవరవారి యానతిచొప్పున యువరాజసత్కారముతో శాలంకాయనామాత్యులు నగరంబు ప్రవేశించి యేలినవారితో నిట్లు మనవి చేయుచున్నారు. ...గో. భరతకులోపభుక్తంబును వత్సరాజసంక్రాంతంబు నగు ఘోషవతి యనుదర్శనీయం బగువీణారత్నంబు మహాసేను ద్దాని స్వీకరింప వలయును — అని. (వీణను జూపుచు) జయచిహ్నముగ దీనిఁ బరిగ్రహించితిని. (వీణను గ్రొక్కి) ఘోషవతి యియ్యదియే కాంబోలు. ఇది

గీ. శ్రవణసౌఖ్యద మధుర నిసర్గరక్త
నఖశిఖరఘృష్టతంత్రీమనాద యైన
వీణ బుషివాక్యగతమంత్రవిద్యకోలెఁ
గైవసముఁ జేసికొను బ్రాణి గరులమనసు. ౩౧

ఎందేనియు సమరసముపార్జితంబు లగురత్నంబు లిష్టానుభవంబుచే బ్రీతిజనకంబులగు. ఇవ్వీణియ నాకొమరుల క్రోస్టందు మన్న —

గీ. అర్థశాస్త్రగురుకాభిజ్ఞుఁ డంతె నాదు
బాలకుఁడు జ్యేష్ఠుఁ డైనగోపాలకుండు;
బాలకుఁడు ద్వితీయుం డనుపాలకుండు
హరిగాంధర్వమాపి, వ్యాయామతోషి. ౩౨

— ఎవ్వరి కొసంగిన నిదిసార్థకం బగు? దేవీ! వాసవదత్త నా నభ్యసించు చున్నది గదా!

అభ్యసించు చున్నది.

అట్లని ఈవీణను మనవాసవదత్తకిమ్ము.

దేవి:—ఇప్పుడే వాసవదత్త వీణయమాట యెత్తిన నున్మత్తురాలగుచున్నది. ఈవీణ యొసంగితిమేని మఱింత యున్మత్తురాలగును.

రాజు:—ఆఁడుకోన నిమ్ము – ఆఁడుకోన నిమ్ము – అత్తగారింట నిట్టివి సులభంబులు గావు గదా. బాదరాయణా! వాసవదత్త యెక్కడ ?

కాంచు:—అమాత్యునియొద్దఁ గూర్చుండి యున్నది.

రాజు:—వత్సరా జెక్కడ నున్నాఁడు ?

కాంచు:—కాళ్ళకు సంకెలలు తగిలించుటచేతను కాయంబునఁ బలుగాయంబులచేతను డోలికమీఁద మధ్యమగృహంబునఁ బ్రవేశపెట్టఁ బడియున్నాఁడు.

రాజు:—ఛీ! ఎంతకష్టము. కాయంబునఁ బలుగాయంబులా ? ఇయ్యది యస్థానప్రయుక్తపరాక్రమదోషము. అన్యముగాదు. మహోద్ఘాతుకుఁడు గదా యిట్టిపట్ల నుపేక్షించువాఁడు. బాదరాయణా! నీవు పోయి భరతరోహకునితో వత్సరాజునకు వ్రణచికిత్సఁ గావింపు మని చెప్పుము.

కాంచు:—ఏలినవారి సెలవు.

రాజు:—ఇదిగో యిటు రమ్ము.

కాంచు:—ఇదిగో వచ్చితిని.

రాజు:—ఆతని కెందుఁ గోర్కెయో యెఱింగి సబహుమానముగా దానిని దీర్చునది. ఆకారమును బట్టియే యాతని ప్రీతివిషయంబుల నారయ వలయు. అతిక్రాంతసమరప్రస్తావనల నాతని ముందు తే రాదు. క్షుతాదులపట్ల వృద్ధసముదాచారంబుగా మంగళాశీర్వాదము గావింపవలయును. కాలానుగుణము లగు కైవారంబులచే మర్యాద చూపు చుండ వలయును.

కాంచు:—చిత్తము నిష్క్రమించి మరలఁ బ్రవేశించి మహాసేన మహారాజా! జయము. వత్సరాజునకు దారియందే వ్రణ

చికిత్స గావింపఁబడెను. రెండవసారి చికిత్సకు నింకను వేళ కాలేదు. ఇప్పుడు సూర్యుఁడు నడిమింటనే యున్నాఁడు.

:—ఆవీరవరుని యిప్పు డెచ్చట నున్నాఁడు ?

ను:—మయూరయష్టిసౌధముముఖభాగమున నున్నాఁడు.

:—అయ్యో ! కష్టము. ఈప్రదేశము వాసయోగ్యము కాదు. ఎండ తగులకుండుటకై మణిభూమికయందుఁ బ్రవేశపెట్టుమని చెప్పుము.

ను:—చిత్తము [నిష్క్రమించి తిరిగి ప్రవేశించి] ఏలినవారి సెలవు ప్రకారమంతయు నొనర్చితిని.

శ్రీభరత రోహకామాత్యులు దేవరవారిని సందర్శింపఁ గోరుచున్నారు.

—ఓహో ! అలాగా ? వత్సరాజు నిట్లు సత్కరించుట యాతని కెంతమాత్రము నిష్టములేదు. వత్సరాజ పరిగ్రహణ మేతదీయ నీతిపరిశ్రమ ఫలితమే కాన నీతని మన్నింపవలయును. నేనే యాతని ఒప్పింతును.

—సంబంధము నిశ్చయించితిరా యేమి ?

—ఇంతవఱకు నిశ్చయింపలేదు.

—అప్పుడే తొందరలేదు. ఇంకనుఁ మనవాసవదత్త బాలికయే గదా.

—నీయిష్టప్రకారమే కానిమ్ము. నీ వంతిపురమున కరుగుము.

—చిత్తము. [సపరివారయై నిష్క్రమించును]

—(ఆలోచించి)

చ. ఉదయనుతోడి వైర మితఁ డింకతుఁడౌ నని యయ్యోఁ దొల్లి యా
పదపడి పట్టితే నితనిపట్టున మాధ్యమవృత్తి నుంటిఁ బో
కదనమునం దితండుఁ బలుగాయములం దినె, నుండె డునితిన్
బ్రదుకునో ? లేదో ? యంచు విసవచ్చుటఁ జిత్తము తత్తఱించెడిన్.

[ఇరువురు నిష్క్రమింతురు]

ఇది ద్వితీయాంకము

శ్రీ హయగ్రీవాయ నమః

ప్రతిజ్ఞాయౌగంధరాయణము

తృతీయాంకము

(పిదప వెఱ్ఱివాని వేషముతో విదూషకుఁడు ప్రవేశించును)

విదూషకుఁడు:— (పరికించి) ఏమీ యీమాయ. ఈ దేవకులవీథికయందు నామోదకమల్లక ముంచుకొని దక్షిణామాషకంబుల లెక్కపెట్టి మూట గట్టుకొని మరల వచ్చి చూతును గదా నామోదకమల్లక మిందుఁ గాన రాకున్నది. (ఆలోచించి) ఆఁ — ఏమిది ఈ యవలగ్నుండు కాఁజేసె నందుమా? ఈతఁ డొక్కమోదకంబుతోనే తృప్తిఁ జెంది నావెంట నైనను రాఁడు. కుక్క లేమైన వచ్చి నోటఁ గఱచుకొని పోయె నందుమా? ప్రాకార మెంతయు నున్నతంబు గాన వాని కిట మసలుట కేనియు నవకాశము లేదు. లేనిచోఁ బథికు లేమైనఁ జాపలంబునఁ గొని పోయి రనుకొన్న నదియును బొసఁగదు. వారశితభక్తులు గాన యీమోదకము నభిలషింపరు. కానిచో నొకవేళ నేనే నోటఁ బెట్టికొంటి నేమో? ఇది యెట్లు తెలియును. కానిమ్ము ఆఁ — తెలిసినది. ఒక్కపనిచేసి చూచెదను. ఇప్పుడొకమాఱు త్రేఁచి దానిగంధముచే నీమోదకంబును నేనే తింటినేమో తెలిసికొందును గాక. హీ హీ — పూరింపఁబడిన వరాహావస్త్రివలె నుత్తగాలినే విడుచుచున్నాను. అట్లైన దీని నెవరు తీసికొని యుందురు. లేక యీ శివుఁడే నా లోహితకాత్యాయనికడ నున్నది నాదేయని తలంచి తానే యొకవేళఁ దీసికొని యుండునా? (నిరూపించి) కాదు — కాదు — ఈ బ్రహ్మచారి గాఢోన్మత్తవేషధారిగా నున్నాఁడు. మోదకంబుపై నాసచే దుండగ మేమైనఁ జేసి యుండునేమో. కానిమ్ము మఱల వెదకెదను. ఓహో! ఎంత పొరపాటు. ఒడిలోనే యుంచుకొని యూరెల్ల వెదకుచున్నాను. ఇదిగో నామోదకమల్లక మిక్క

రుని కాళ్ల ముంగలనే యున్నది. వేగిర మేఁగి చేకొందును. స్వామీ! నామోదకమల్లకమిమ్ము. మోదకమల్లకమిమ్ము. స్వామీ! నీవుగూడ దొంగపనిఁ జేయుదువా? అయ్యో! ఎంతమోసపోతిని. ఇయ్యది గోడమీఁదిచిత్రలేఖనము గదా. సంతాపాంధకారములో నామోదకమల్లకము గానరాకున్నది. కానిమ్ము — కానిమ్ము — చేతులతోఁ దడవి చూచెదను. తడవిచూచి బలే! శిల్పకా! మేలు మేలు. స్వామీ! ఈ యుక్తవర్ణత. ఆశ్చర్య మాశ్చర్యము. చేతులతోఁ దుడిచిన కొలఁది మఱింత యెక్కువగా మెఱయుచున్నది. కానిమ్ము. నీళ్ళతోఁ దుడిచి చూచెదను. ఇచ్చట నీరమెందుదొరకునో? ఇదిగో శుద్ధజలాన్వితంబగు తటాకంబు. ఇచ్చటికే వెళ్లెదను. శివా! నీవు గూడ నావలెనే యీ మోదకమల్లకంబున నిరాశుఁడ వగుము.

(తెరలో

మోదకంబులారా! మోదకంబులారా! హీ హీ హీ —

విదూ:—ఈ పిచ్చివాఁడు నామోదకమల్లకంబు చేకొని నవ్వుచు చలుగుతోఁగూడిన మలినంబగు వర్షాకాలరథ్యోదకంబువలె నిటె వచ్చుచున్నాఁడు. నిలు నిలు ఉన్మత్తకా! నిలు నిలు. కఱ్ఱచే నొక్కటున నీపుఱ్ఱెఁ బగులఁ గొట్టెదను.

పిదప నున్మత్తుఁడు ప్రవేశించును.

ఉన్మ:—మోదకములారా! మోదకములారా! హీ హీ హీ

విదూ:—ఉన్మత్తుఁడా! నామోదకమల్లకంబు నా కొసంగుము.

ఉన్మ:—ఏమి మోదకంబులు. ఎక్కడి మోదకంబులు. ఎవరి మోదకంబులు! ఈమోదకంబుల వదలిపెట్టవలయునా? లేక దాఁచవలయునా? లేనిచోఁ దినవలయునా?

విదూ:—తినను దినరు. వదలిపెట్టను వదలిపెట్టరు.

ఉన్మ:— ఇదిగో నానాలుక తినవలయునని లొట్టలు వేయుచున్నది.

విదూ:— ఉన్మత్తకా! నామోదకమల్లకంబుఁ గొనిరమ్మా. ఇతరుల వస్తువుల నాసించి పట్టుపడకుము.

—ఎవరురా ననుఁ బట్టుకొనువారు? నాప్రాణము పోయినను నేను వీని వదలుదునా? ఈ మోదకంబులే నన్ను రక్షించును.

ఎవరురా ననుఁ బట్టునీపాటివారు
ఎవరురా ననుఁ బట్టునింతసాహసులు
కోపాన ననుఁ బట్టుకొందురు గాక
కాపాడ నీమోదకంబులు లేవె?
వివిధరూపములతో విలసిల్లు నివియె
అవసరంబుల నాకు ననుకూలపడును.
కాలవశంబుచేఁ గడు వాడియున్నఁ
జాలుఁబో నా ప్రాణసంరక్షకివియె.
ఎవరబ్బసొమ్మని యిమ్మందు వీని
అవుర సొమ్మిచ్చి నే నంగడిఁ గొంటి.

విదూ:— ఓ ఉన్మత్తకా! నామోదకమల్లకము నా కొసంగుము. దీని ప్రత్యయమున నే నుపాధ్యాయకులమునకుఁ బోవలయును.

ఉన్మ:— నేనును దీనిప్రత్యయమున నూటామడలదూరము వెళ్ళవలయును.

విదూ:— నీవు నూటామడలదూర మేఁగుట కైరావతమవా యేమి?

ఉన్మ:— అవును. నే నైరావతమనే. కాని నాపై దేవరా జెక్కఁడు. ఎక్కినచో నాయనను గూడఁ గొనిపోదును. కాని — ఇంద్రుఁడు పాదపాశికులచే బంధింపఁ బడినాఁడఁట. ఇదిగో యిప్పుడే ధారానిగళంబు లగునీమెఱపుఁ గొరడాలచే జావమోది బెడిదంపునుఱిగాడ్పులచే నీబంధంబుల ఛిన్నభిన్నం బొనర్చెదను.

విదూ:—ఉన్మత్తకా! నీవు నామోదకమల్లకము నాకీయవా? ఈయనిచో నేడ్తును.

ఉన్మ:—ఏడువు మేడువుము. మొత్తుకొనుము.

విదూ:—చంపుచున్నారో చంపుచున్నారు.

ఉన్మ:—నేనును ఏడ్తును - ఇంద్రుని బంధించిరో యింద్రుని బంధించిరి.

విదూ:—చంపుచున్నారో చంపుచున్నారు.

తెరలో

భయపడకుము - భయపడకుము - బ్రాహ్మణోపాసకా భయపడకుము.

విదూ:—(సంతోషముతో) చంద్రుఁడురాఁగానే సర్వనక్షత్రములును వచ్చినవి. బ్రాహ్మణ్యము విషాదకరము. ఈహామాత్రికుఁడౌ శ్రమణకుఁడభయమీయవలసె. (తరువాత శ్రమణకుఁడు ప్రవేశించును.)

శ్రమ:—భయపడకుము భయపడకుము - బ్రాహ్మణోపాసకా! భయపడకుము. ఇక్కడ నెవరెవరున్నారు? ఏల దుఃఖించెదరు?

విదూ:—ఏమీ! ఈశ్రమణకుఁడు ద్వారపాలకవృత్తి ననుభవించుచున్నాఁడే. అయ్యో! శ్రమణకా! ఈ యున్మత్తకుఁడు నామోదకమల్లకంబుఁ గొని యీయకున్నాఁడు.

శ్రమ:—ఏదీ మోదకము చూచెదను.

ఉన్మ:—శ్రమణకా! ఇదిగో చూడుము చూడుము

శ్రమ:—థూ - థూ

విదూ:—అయ్యో! ఛీ - ఈయున్మత్తకునిచేతిలో ఈహామాత్రికుండగు శ్రమణకుండు థూత్కార మొనర్చినాఁడు. నిర్భాగ్యుండ నగునే నిదివఱకేమి చూచితినో యుంతే.

శ్రమ:—ఓయి యున్మత్తోపాసకా ! కస్తూలికా.ఫేన పా
బహుపిష్టసమృద్ధంబులును గోమలంబులు నగు
నిచ్చివేయు మిచ్చివేయుము. వృథాగాఁ దిని ఉర
గాకుము.

విదూ:—ఎంతకష్టము. మోదకంబు లనుకొని క
యాశించితిని.

శ్రమ:—ఓ ఉన్మత్తోపాసకా ! ఇచ్చివేయు మిచ్చివేయ
నిన్ను శపింతును.

ఉన్మ:—శ్రమణకా ! అనుగ్రహింపు మనుగ్రహింపు
ముఁడా ! నన్ను శపింపకు శపింపకు. తీసికొనుము

శ్రమ:—బ్రాహ్మణోపాసకా ! నాశక్తిని జూచితివా ?

విదూ:—ఈయున్మత్తకుఁ డీహామాత్రకుం డగుశ్రమణ
నను వెఱచి భయభయంబుగఁ జాఁచఁబడిన
మోదకమల్లక ముంచుకొని నిలువఁబడియున్నాఁ
కుఁడా ! నామోదకమల్లక మిమ్ము.

శ్రమ:—ఈమోదకంబులచే స్వస్తివాచన మొనర్తురు
గూడ నిటు రండు. ఇటు రండు.

విదూ:—హీ – హీ నామోదకంబులచేతనే నేను
యునా ? నేను నొకగృహస్థునికడనుండి ప్ర
వీనిని గొంటిని. కావలయునన్న నవి మీకు
లగు లెండు. పాత్ర లగుతమ కొసంగుటచే
బులే యగును. ఈయున్మత్తకుఁ డగ్నిగృహంబ
నేఁగుచున్నాఁడు. ఇప్పుడు మధ్యాహ్నసూర్యుడైన
మందే యీప్రదేశంబు నిర్జనం బగును. నేను
మోదకంబుల దాఁకిలో నొకయింటఁ బెట్టి వెళ్ళ
శాటితో నవసరము: మఱొకనికి మూల్యముతో

(అందఱు నగ్ని గృహము బ్రవేశింతురు)

యౌగం:—వసంతకా! ఈయుద్యానగృహంబున నెవరును లేరు గద.

విదూ:—లేరు. ఇయ్యది నిర్జనముగనే యున్నది.

యౌగం:—అట్లయిన మీ రిరువురు నన్నుఁ గౌఁగిలించుకొనుఁడు.

ఇరువురు:—అట్లే. (కౌఁగిలించుకొందురు)

యౌగం:—కాని మీ రిరువురుఁ దుల్యపరిశ్రములరు. కూర్చుండుము కూర్చుండుము.

ఇరువురు:—చిత్తము. (అందఱుఁ గూర్చుండెదరు)

యౌగం:—వసంతకా! నీవు స్వామిని జూచితివా?

విదూ:—ఆఁ! చూచితిని.

యౌగం:—అయ్యో! ఎంతకష్టము. రాత్రి నెట్లో యనర్థము లేకుండ వెళ్ళఁ బుచ్చితిమి. ఇంకఁ బగ లెట్లు వెళ్లునా యని చూచుచున్నాము.

గీ. పగలు గడచిన రేయికై దిగులు, రేయి
హాయిగాఁ దెల్లవాఱిన పగలు మఱలఁ
బగ లెటో యని, భావ్యశుభములఁ దలఁచు
మాకు సుఖ మెప్డు పన గతస్మరణమందె. 3౪

రుమణ్వంతుఁడు:—తాము తథ్యము సెల విచ్చితిరి. దేవగళ్ళలోఁ గాలకృతభేదంబు లేకున్నను సంకటసమయంబుల రాత్రియే యనర్థపరంపరాప్రదాత్రి. ఏల యన

గీ. ఎందు వ్యవహారములయందు సంచరుండ
లేక లోకానురాగంబు లేశ మేని
ప్రొద్దునను దృష్టదోషులై పొలుచునట్టి
శాత్రవజనంబులకుఁ గాళరాత్రి రాత్రి. 3౫

యౌగం:—వసంతకా! రాజుగారితోఁ జెప్పితివి గదా!

విదూ:—ఆఁ - చెప్పితిని, ఈవిషయమే మాటలాడుచు స్వామివారు చాలసేపుదనుక వెడల నీయరైరి. నేఁడు చతుర్దశియగుటచే స్వామివారు స్నాన మొనర్చువఱకు నిరీక్షించుచు నే నందే యుంటిని.

యౌగం:—స్వామి స్నాన మొనర్చెనా!

విదూ:—ఆఁ – స్నానమొనర్చెను

యౌగం:—దేవపూజఁ గావించెనా ?

విదూ:—నమస్కారమాత్రంబుచేతనే సర్వదేవతల నారాధించెను.

యౌగం:—ఇట్టి సంకటసమయంబునను మహారాజు దేవతారాధనంబున నేమఱకయున్నాఁడు. ఇయ్యది శ్లాఘనీయమేగదా.

ఉ. స్నానము దేవపూజ శుభసత్క్రియ దీర్చినమీఁద నేమహీ
జానిగృహంబునం బటహజాలము మ్రోఁగుచునుండునెప్పుడా
సూనికి నిప్పు డయ్యొ! దురదృష్టముచేఁ దిథిదేవపూజలన్
మానుగ మ్రోఁగుచున్నవి నమశ్శ్రితంబులు కాలి సంకెలల్. ౩౭

రుమ:—ఇప్పటితమప్రయత్నము త్వరలోనే రాజుగారి కుచితతిథిసత్కారంబును జేకూర్పఁగలదు.

యౌగం:—విదూషకునివైపు చూచి మఱలఁ జనుము. తిరిగి రాజుగారిని సందర్శించి యిట్లు మనవి చేయుము. ఏ ప్రయాణంబుకొఱకు మన మిన్నాళ్ళు మంతన మొనర్చుచుంటిమో దానికిఁ బ్రయోగకాలము ఱేపే. నలగిరికిఁ గట్టుచోటుల నీరాడుతావుల మేఁతపట్టులఁ బరుండుచోటుల నోషధీకైతవంబున మత్తుపదార్థము లమర్పఁ బడినవి. తత్తత్కాలప్రయుక్తమంత్రౌషధులచే నది గర్తవ్యమూఢముగా సైత మొనర్పఁ బడియె. అదియుంగాక అనుకూలపవనానుసారముగా విడిచి మత్తు గలిగించుటకై ధూపంబు లాయత్తపఱచఁబడియె. రోషోద్రేకంబు గలుగుఁ గాకయని ప్రతిగజమదంబు సైతము సేకరింపఁబడియె. వారణంబుల కగ్ని భయకారణం బని గజశాలకుఁ జేరువ నల్పసాధనయుతం బగు నొకగృహంబు దగులఁ బెట్టుటకు నిశ్చయింపఁ బడియె. ఆగజరాజంబు చిత్తంబు విభ్రాంతిఁ జెందుటకై దేవాగారంబుల నగారా మున్నగు వాద్యంబులు వాయింపఁ బ్రయత్నంబు చేయఁ బడియె. సర్వసాధనసముపేతం బగునాధ్వనిచే మహాసేనమహారాజు తప్పక ఱేపు మన ప్రభువువారిని శరణుఁ జొచ్చెదరు. అప్పుడు

దేవరవారు వైరియొక్కండలమీఁదనే చెఱసాలనుండి బయలు వెడలి వీణచే వశపఱచుకొందు నని తలఁచి, బాటు దురవస్థ ననుభవించుచున్న యస్వామికార్యంబు హస్తగతం బౌనప్పు డొని సలాలోచించి వక్త్యంబుఁ గావించుకొని తమామూనుడై

సీ. పట్టవచ్చినపాపమును చిత్తంబులోఁ
గాక కటకటఁ దాఁటనల్లు
కేవలము ద్వాః గీలోక్య నశాగిరి
ఘోరకేగముఁ బోవఁ ద్రిప్పి
దాఁటి వింధ్యాటవిఁ దొడఁగని పేయుకిం
గముబొబ్బ పూఁటి గాక మునువె
చెఱయందుఁ గానకనీయుడు స్వకీయ
నగరమునకు నొక్కనాఁటియుంటె

గీ. మత్తేభఁగున్న వమాగ్బల మొదలి జేసి
చేత ముఱేండు లొంత ఁడించుడెవొ
అట్టెదియిషవే యిప్పు డదుల నడచి
చెలను విడి రాజు కొకాండ జేవ వలదు — అని 38

రుమ:—వసంతకా ! ఆలోచించెద వేమి ?

విమా:—మఱేమియు లేదు. తా మొదలిడిన యీమహాకార్యమున్న మంతయు భగ్నము కానున్నదే యని యాలోచించుచుంటిని.

ఇమవుసు:—ఏమీ— మాకుఁ దెలియదే !

విమా:—నాకు మొదలఁ దెలిసినది. ఇంకా మీకుఁ దెలియ కున్నది.

యౌగం:—ఎందువలన నీకార్యము భగ్న మగును?

విమా:—వత్సరాజుగారి స్వార్థపరాయణతవలన.

యౌగం:—అది యెట్టిది ?

విమా:—వినుఁడు

ఇమవుసు:—అవహితులముగా నున్నాము

విమా:—కడచిన కృష్ణపక్షమునాఁడు రాజుగారు యుగనాఁడవర్తి ధాత్రిద్వితీయమై తన్యావదర్శనంబు నిద్రోప మని యనావృతం

బలనందల మధిరోహించి యవష్టంభంబుచే నీవు విముక్త ధారాయంత్రోత్క్షిప్తోదకంబుల దుర్గమం బని రాజమార్గంబుఁ బరిహరించి మనరాజుగారున్న చెఱసాల ముందుగాఁ బూజకై యక్షిణీదేవాలయంబునకుఁ బ్రయాణ మైనది.

యౌగం:— తరువాత – తరువాత

విదూ:— తరువాత మనరాజుగా రాతఁడు అభ్యంతరబంధనపరిచారకుం డగుశివకుం డనురాజసేవకు నెల్లో యొప్పించి చెఱసాలముంగిట నిలుచుండియుండెను.

యౌగం:— తరువాత – తరువాత

విదూ:— అంతట భుజములు మార్చుకొనుటకై యచ్చటనే కొంత తడవు బోయలు పల్లకి నాఁపిరి. అప్పుడా రాకుమారి బాగుగా మనరాజుగారికంటఁ బడినది.

యౌగం:— తరువాత – తరువాత

విదూ:— ఇంకఁ దరువాత లేదు – గిరువాత లేదు. ఇప్పుడు మన రాజుగారు కారాగారంబునే ప్రమదాగారంబుగా భావించుచు రాగలీలలఁ దేలుచున్నారు.

యౌగం:— స్వామి వాసవదత్తయెడ ననురక్తుఁడు కాఁడుగదా.

విదూ:— సందేహ మేల? కష్టము లెప్పుడుఁ గట్టలు కట్టుకొనిగదా వచ్చును. తాము తలఁచినట్లే రాజుగారు రాకుమారిపై ననురక్తులై యున్నారు.

యౌగం:— మిత్రుఁడా! రుమణ్వంతుఁడా! హృదయమును దృఢము చేసికొనుము. ఈవేసములతోనే మనము వృద్ధులము గావలయుఁ

విదూ:— పైపెచ్చు రాజుగారు నాతో నిట్లు సెల విచ్చిరి. 'నీవు చని యౌగంధరాయణునితో నిట్లు చెప్పుము. మీరెత్తిన యెత్తు నా కెంతమాత్రము నచ్చదు. నాప్రయాణ మిష్టమే కాని—నాకుం దొలుదొల్ల నవమానము గావించినప్రద్యోతునకుఁ బత్ర-

న్యాపహరణంబుచేఁ బ్రత్యవమాన మొనర్ప నాలోచించు చుంటిని. ఇది యతనియెత్తువ కెదురెత్తుగాఁ బన్నిన దగుటం జేసి నన్నుఁ గామపరవశుఁ డని తలంపరాదు. అని

యాగం:—ఔరా! శత్రుజనాపహాస్యంబుగదా యీవచనంబు. ఏమీబుద్ధి కెంత లజ్జాహైన్యము. అయ్యో! ఇది సుహృజ్జన సంతాపకారణ మయ్యె. దేశకాలంబులఁ బరికింపకుండఁగనే ప్రభువుగారు కామవిలాసంబులఁ గోరుచున్నారు. ఏల యన

మ. కరినిస్త్యస్తకటావృతావని నృపుల్ గావించెనే సన్మనుల్ ?
చరణోదంచితశృంఖలారవము పెంచం జాలెనే కాముమున్ ?
చెఱలో నుండెనో లేదొ యారయఁగ పక్షిశ్రేణి 'రాజా' యనన్
గర మాలించుచుఁ గాఁ డెవండు గుఱి శృంగారప్రసంగాళికిన్? [illegible]

విదూ:—అయ్యా! మనకుఁ గలస్వామిభక్తిని గనఁబఱచితిమి. చేసినవంతెవఱకుఁ బ్రయత్నించితిమి. ఇంత చేసినను మహా రాజు మనమాట వినకున్నాఁడు. కనుక స్వామిని విడనాడి మనవారి మనము పట్ట రాదా ?

యాగం:—నీవు వసంతకుఁడవు గదా ! వసంతకా ! అట్లనకు మ ట్లనకుము.

గీ. చింతచేతను నున్మథచింతచేతఁ
దప్పుడగురాజు నక్కటా ! విడుచె విడువ ?
నిని మహీపాలకుఁడు సుహృజ్జనముమాట
యుక్తకాల మెఱుంగక యున్నవాఁడు.

విదూ:—అట్లైని ఈరూపములతోనే మునలివార మగుదము.

యాగం:—అంతటియదృష్టమే పట్టినచో నది శ్లాఘ్యమే గదా

విదూ:—లోక మెఱింగినచో శ్లాఘ్యమే — అనియే లేదు.

యాగం: మనకు లోకంబుతోఁ బని యేమి ? స్వామికొఱకుఁ గదా యీయుద్యమంబు.

విదూ:—ఎవరికొఱ కీయుద్యమం బుపక్రమింపఁ బడెనో యాతఁడే ఎఱుంగ కున్నాఁడు.

యౌగం:—దాని వేళ వచ్చిన నెఱుంగఁ గలఁడు.

విదూ:—ఎప్పటి కింక దాని వేళ ?

యౌగం:—ఎప్పటికి మనయుద్యమంబు నెఱవేఱునో యప్పటికి

విదూ:—మీ ప్రయత్నము ఫలింపవలయు నని మీ కింత పట్టుదల యున్నచోఁ జెఱసాలనుండి రాజుగారిని అంతఃపురమునుండి రాజకుమారిని ఇరువుర నొక్కమాఱే యేల లేవఁ దీయరాదు ?

రుమ:—ఈవిషయమునఁ దాము చక్కఁగా నాలోచింప వలయును.

యౌగం:—ఇరువురఁ దీసికొని పోవుటకా ? కానిమ్ము. ఇదియే నా రెండవప్రతిజ్ఞ.

గీ. దేవి నల్లసుభద్రఁ గాండీవి పోలెఁ
బద్మవల్లిఁ గుంజరప్రభువు పోలె
పూవుఁబోడిని తోడ్కొని పోవునట్లు
చేయలేకున్న యౌగంధరాయణుఁడనె ? ౮౦

మఱియు –

గీ. ఘోషవతిని నలాగిరికుంజరంబు
వత్స వాసవదత్త మావత్సరాజు
వెలి కౌశాంబికిం జేర్చనేని విలువఁ
జనదు యౌగంధరాయణుం డనుచు నన్ను. ౮౧

(చెవియొగ్గి) ఏమీ శబ్దమువలె నున్నది. ఆశబ్ద మేమియో తెలిసికొనిరమ్ము.

విదూ:—చిత్తము. (వెళ్ళివచ్చి) సూర్యభగవానుండు పశ్చిమాభిముఖుం డగుటచే నెండభయము తగ్గి జనము విచ్చలవిడిగా సంచరించుచున్నది. ఇఁక నేమి చేయుదము?

రుమ:—అట్లైన ఈయగ్నిగృహంబునకుఁ జతుర్ద్వారంబులు గలవు గాన మనసంఘము నలుముఖంబుల విడిపోవుఁ గాక.

యౌగం:—కాదు – కాదు – మనసంఘము కలసియే యుండుఁ గాక – మనశత్రుసంఘాతమే విడిపోవుఁ గాక. మీపనుల మీరు చూచుకొనుఁడు.

ఇరువురు:—అట్లే నిష్క్రమింతురు.

ఉన్మ:—

— ద్విపద —

'బంగారు మాచంద్రుఁ బట్టఁ జూచెదవె
దొంగ రాహువ ! నీకు దొరక నిచ్చెదనె ?
పొంగకు మింగితే బో వీని నంచు
అంగిలిఁ జీల్చి యియ్యాడె విడిపింతు.
గగ్గోలు నేయుచు గరువంపుఁ దేజి
పగ్గాలు త్రెంచుక పాతెడు నదిగో
ఇద్దానిపై నెక్కి యిప్పుడే నేను
పెద్దయెత్తుగఁ గోట బిచ్చ సాఁగింతు
చిట్టినాయనలార ! ఛీ ! కొట్టకండి
కొట్టినచో మిమ్ముఁ గొట్టెద మఱల
ఆడు మందురొకో ! న న్నాడు మందురొ
చూడండి నాయాట చూడండి నేఁడె.

హీ – హీ – రాహువు చంద్రుని మింగుచున్నాఁడు. విడువు చంద్రుని విడువు. విడువవేని నీనోరు బద్దలుచేసి విడిపింతును. ఇదిగో ఇదిగో పొగరుఁబోతుగుఱ్ఱము పగ్గాలు త్రెంచుకొని యిటే పరుగెత్తుకొని వచ్చుచున్నది... ఇదిగో ఇదిగో శాల్గువీథులబాజారులో నున్నది. దీని నెక్కి భిక్షమెత్తికొందును. వీరే వీరే పిల్లదొరలు. పిల్లదొరలారా ! నన్నుఁ గొట్టుచున్నారా ? నన్నుఁ గొట్టకండి కొట్టకండి. ఏమనుచున్నారు ? కొంచె మాడు మనియా ? చూడండి చూడండి దొరలు. పిల్లదొరలారా ! నన్ను మఱలఁ గఱ్ఱలతోఁ గొట్టుచున్నారా ? కొట్టకండి కొట్టకండి. కొట్టినచో నేను గూడ మఱలఁ గొట్టెదను. (నిష్క్రమించును.)

ఇది తృతీయాంకము

శ్రీ హయగ్రీవాయ నమః

ప్రతిజ్ఞా యౌగంధరాయణము

చతుర్థాంకము

(తరువాత భటుఁడు ప్రవేశించును)

భటుఁడు:—ఎంతకాల మాయెను. వెదకి వెదకి వేసారి పోవుచున్నాను. రాకుమారి జలక్రీడ సలుపుతలంపున భద్రవతిని గొనిరమ్మని యానతిచ్చినది. భద్రవతీపరిచారకుఁ డగునా గాత్రసేవకుఁ డింతవఱకుఁ గాన్పింపకున్నాఁడు. భావా! పుష్పదంతా! నీకు గాత్రసేవకుఁ డేమేని గాన్పించెనా? ఏమనుచున్నావు? ఈగాత్రసేవకుఁడు కండిలశౌండికియింటఁ జేరి కల్లు త్రాగుచున్నాఁ డనియా? అట్లేని నీవు నీపనిఁ జూచుకొమ్ము. ఇదియే కండిలశౌండికి యిల్లు. వీనిని బిలిచి చూచెదను. గాత్రసేవకా! గాత్రసేవకా!

(తెరలో)

Hindi-Telugu

గాత్రసేవకుఁడు:—ఎవఁడోసీడు. రాదారిలో వుండి గాత్రసేవకా! గాత్రసేవకా! యని ఒకే మోాయన పిలుత్తాడు.

భటుఁడు:—వీఁడే గాత్రసేవకుఁడు. కల్లు త్రాగి త్రాగి మత్తిల్లి మత్తిల్లి జపాకుసుమంబులఁ బోలు నెఱ్ఱనికన్నులతోనిటే వచ్చుచున్నాఁడు. వీని కెదురుగా నుండరాదు.

(పిమ్మట యథోక్తాకారంబుతో గాత్రసేవకుఁడు ప్రవేశించును.)

గాత్ర:—ఎవఁడోసీడు. రాదారిలో వుండి గాత్రసేవకా! గాత్రసేవకా! అని ఒకే మోాయన పిలుత్తాడు, కల్లుదుకాణంనుండి ఇప్పుడే వత్తుంటే మామ కోపంతో చూచిండు. ఐతేమ్, ముంతెడు అమృతంలాంటి కమ్మనికల్లు వేయించి దానిమీాద మసాలాతోడిమాంసంముక్క నోటఁ దగిలించా. కల్లోయిత్తే కోడలు ప్రేమిత్తది గాని యత్త కఱ్ఱుచ్చుకోకుండాలె.

— గేయము —

దన్నాలు రా వోళ్ళ దన్నాలు రా
దన్నాలు రా వోళ్ళ దన్నాలు రా
కల్లూ శాతనె కైపు గల్గాల రా
కల్లె వోళ్ళను బూయఁ గల్గాల రా
కల్లుశాతనె వోళ్ళు కడగాల రా
కల్లుశాతనె సావు గల్గాల రా
కల్లూతో బతికుంటె కైలాస మే రా
కల్లూతో సచ్చితె కైవల్యమే రా
అట్టెయిన యిట్టెయిన ఆనందమే రా
ఎట్టెయిన కల్లున్న ఏమి దుఃఖం రా
బోగా లన్నే లేమి బోగాలు రా
తాగాల రా కల్లు తాగాల రా,

పనికిమాలోన్నోళ్ళు కొందఱు వైకం కోల్లగా వుండిగూడా — రోజూ కొడుకుల పెళ్ళాలగోళ్ళు, వోళ్ళు పడేపాట్లు యింటూ కంటూ గూడ ఖర్చవుతుందని కామోల్లు కల్లుకోనేరు కట్టించరు. తెలివితక్కువోళ్ళు. పాపం వోళ్ళ కిక్కడి కట్టా లెమ లోకంలో గూడా వుండవోసి.

నటుఁడు:— సమీపించి ' గాత్రసేవకా ! ఎంతసేపటినుంచి నిన్ను వెదకుచున్నాను. రాకుమారి జలక్రీడ సేయుతలంపుతో నున్నది. భద్రవతీగజంబు గానరాదు. నీ విట్లు కల్లుద్రావి యొడలెఱుంగక తిరుగుచున్నావు.

గాత్రసేవకుఁడు:— ఔ ఆమె వోళ్ళెఱుగదు. ఆయన వోళ్ళెఱుగడు. నేనూ వోళ్ళెఱుగను. నీవూవోళ్ళెఱుగవు. అందఱూ వోళ్ళె ఱుగరు. ఏమంటావ్ ?

నటుఁడు: — అది యంతయు నటుండ నిమ్ము. కోటలో భద్రవతిని బవేశపెట్టకుండ నీ వెక్కడఁ దిరుగుచున్నావు ?

గాత్ర:— ఇదిగో ఇక్కడ దిరుగుచున్నాను. ఈడ తాగుచున్నాను. దీంతో తాగుచున్నా. కోపించొద్దూ. నే నిప్పు డేంశేయాలె.

భటుడు:—ఈయసంబద్ధ ప్రలాపంబులుగట్టి పెట్టు. త్వరగా భద్రవతిని బ్రవేశపెట్టు.

గాత్ర:— దా — దా — భద్రవతీ ! దా — అమ్మో ! భద్రవతి అంకుశాన్ని కుదెట్టి కల్లు నీళ్ళు తాగానే మఱెట్లా ?

భటుడు— స్వభావవినమ్ర యగుభద్రవతి కంకుశ మేటికి? త్వరగా వెళ్ళి భద్రవతిని బ్రవేశపెట్టుము.

గాత్ర:— దా — దా భద్రవతీ ! దా — అమ్మో ! ఇంకెట్లా ? భద్రవతిదండ కుదెట్టి కల్లు తాగానే.

భటుడు:—పుష్పమాలాలంకృత యగుభద్రవతి కాదండతో నేమి ? శీఘ్రముగా వెళ్లి భద్రవతిని బ్రవేశపెట్టుము.

గాత్ర:—దా — దా — భద్రవతీ ! దా — అమ్మో ! ఎట్లా ? భద్రవతి గంట కుదెట్టి కల్లుతాగానే.

భటుడు:—జలక్రీడాసమయంబున భద్రవతికి గంట యేమిటికి లెమ్ము. జాగుచేయక భద్రవతిని బ్రవేశపెట్టుము.

గాత్ర:—దా — దా — భద్రవతీ ! దా — భద్రవతి కొరడా కుదెట్టి కల్లు తాగానే యెట్లా?

భటుడు:—కొరడా యేటికి లే వేగిరమే భద్రవతిని బ్రవేశపెట్టుము.

గాత్ర:—దా — దా — భద్రవతీ దా — అమ్మో !

భటుడు:—అమ్మో ! ఏమిటి

గాత్ర:—అమ్మో ! నేను.

భటుడు:—ఏమిటి నీవు?

గాత్ర:—అమ్మో ! భద్ర

భటుడు:—భద్ర — ఏమిటి ?

గాత్ర:—అమ్మా! భద్రవతిని

భటుడు:—భద్రవతిని ఏమిటి?

గాత్ర:—భద్రవతిని గూడఁ గుదెట్టినాను.

భటుడు:—అల్లని నీవు కాదు దోషివి — ఆకండిలకొండికియే — రాజవాహనమును గొని నీకుఁ గల్లు పోయునా?

గాత్ర:—నేచెప్పాను గూడ మొదలంటా చెడకని —

భటుడు:—ఏమీ! శబ్దము?

గాత్ర:—ఆఁ — తెలిసింది. తెలిసింది. ఆకల్లుఅమ్మ దానిఇల్లు పడగొట్టుకొని భద్రవతి పాఱిపోతున్నది.

భటుడు:—ఏమనుచున్నావు? (ఆకాశమునఁ జెవియొగ్గి) వత్సరాజు వాసవదత్తను గొనిపోవుచున్నాఁడనియా?

గాత్ర:— సంతోషముతో వత్సరాజున కవిఘ్న మగుగాక.

భటుడు:—తాగుము. తాగుము.

ఇంకను మత్తిల్లి యిందే తిరుగుచుండుము —

గాత్ర:—ఆఁ! ఏమంటివి? ఎవఁడు రా మత్తుఁడు? ఎవ్వనికి రా మదంబు? మమ్ముల ఆర్యయౌగంధరాయణ మహామాత్యుల చేఁ దత్తదుచితస్థానంబుల నియోగింపఁబడిన చారపురుషులను గా నెఱుంగుము. నేనును మిత్రులకు సైగఁ జేయుదును. వీరే నామిత్రులు నిర్బంధములనుండి విడివడిన నల్లత్రాచులవలె నిటునటు పరుగిడుచున్నారు. ఓహో! మిత్రులారా! వినుఁడు వినుఁడు.

గీ. సలిలపూర్ణంబు సకుళంబు సంస్కృతంబు
సవళరావంబుఁ గొన్క డొందు నరకమతఁడు
స్వామియన్నంబుఁ దినుచు నాస్వామికొఱకు
సమయ కోరెడి నరకంబు నలుపఁ డెవఁడు.

ఎక్కడ నున్నాఁడు సెప్పుమా యిపు డార్యయౌగంధ రాయణుఁడు — అడుగో ఆర్యయౌగంధరాయణుఁడు — ఈమహానీయుండు —

మ. ఉరుతీక్ష్ణామలఖడ్గ మూని విడి యా యున్మత్తవేషంబు సం
బరములన్ దాల్చి పసిండికేడె మలరన్ వామాగ్రహస్తంబునన్
శిరమందుం దలపాగ తెల్లనిసిరుల్ సింగారముం గూర్ప గో
చరమౌఁ దక్కనిమించు చందురుఁడు పజ్జం బొల్చుమేఘంబునాన్. ౪౩

ఔరా! యుద్ధంబు మహత్తరంబుగా జరుగుచున్నది.

వ. మదగజరాజబృందమ్ముల మావటివారలతోనె గూల్చి, యా
పిదప హయంబులం దునిమి బిట్టుగ రౌతులతో, క్షణంబులోఁ
జెదరఁగఁ జేసి సేనఁ దుద సింధురదంతహతాత్మబాహుఁడై
కదనము వీడ కుండఁగనె ఖడ్గము జాఱియుఁ బోరు చుండెడిన్. ౪౪

అయ్యో! ఛీ! ఆర్యయౌగంధరాయణుఁడు పట్టువడెఁగదా. ఇప్పుడు నే నార్యయౌగంధరాయణుచేరువనే మెలంగుదును.

(నిష్క్రమించును)

భటుఁడు:— ఏమిది! ప్రాకారతోరణంబులు దప్ప సర్వము కౌశాంబీ నగరమువలెనే యున్నది. కానిమ్ము. ఈవృత్తాంత మంతయు నమాత్యున కెఱింగించెదను.

(ప్రవేశకము)

(తరువాత ఇరువురు సామాన్యభటులు ప్రవేశింతురు)

ఇరువురు:— అయ్యలారా! తొలఁగుఁడు — తొలఁగుఁడు.

ప్రథముఁడు:— అహో! గొంతెంత బ్రద్దలుచేసికొనుచున్నను పౌరులకోలాహల మెక్కువగానే యున్నది.

ద్వితీయుఁడు:— అయ్యో! నే నెంత బిగ్గఱగా నఱచుచున్నను రాజదారిక యగువాసవదత్తను గొనిపోయి రని వినుటవలనఁ బొడమిన విభ్రాంతిచే నా పలు కొక్కఁ డేనియు లెక్కసేయ కున్నాఁడు —

అయ్యలారా! ఏ మనుచున్నారు. తోలఁగుఁ డని వారించుట యెందుల కనియా? ఆర్యయౌగంధరాయణుఁడు పట్టువడియెను—ఏ మనుచున్నారు? ఎట్లు పట్టువడియె ననియా—వినుఁడు. ఖడ్గద్వితీయుండై యార్యయౌగంధరాయణుండు ముహూర్తకాలం బక్షౌహిణుల యుగ్రవేగంబు నాఁపి యతిభీకరంబుగ నాలంబు గావించుచు విజయసుందరం బనునొక్క దంతావళంబుపైఁ గరవాలంబు విసరుడు నయ్యది దానిదంతంబునకుఁ దగిలి భగ్నం బాయెను. ఖడ్గదోషంబుచేఁ బట్టువడియెఁ గాని పురుషదోషంబుచేఁ గాదు.

ప్రథముఁడు:—ఓహో! జాగరూకులరై యుండుఁ డిది ప్రాకారతోరణంబులు లేని కౌశాంబియే సుమా.

ఇరువురు:—అయ్యా! దిగుఁడు — దిగుఁడు —

(అప్పుడు బద్ధబాహుఁడై ఫలకశయనీయంబుపైఁ గొనిరాఁబడుచు యౌగంధరాయణుండు ప్రవేశించును)

యౌగం:—ఇదిగో — దిగుచున్నాను.

ఉ. వైరులచేతినుండి యటు వత్సనృపున్ విడిపించి బల్మిమైఁ
బోరి స్వఖడ్గదోషమునఁ బోరున వైరులచేతఁ జిక్కి యీ
తీరున నేనియిక్కటులఁ దీరిచి చేరుచు నుంటి గెల్పుచే
కూరె నటన్న వేడుక దిగుల్ సన రాజకులంబు హాయిగన్. ౪౫

ఔరా! సౌఖ్యము గదా నిష్కళత్రులకుఁ గాంతారప్రవేశంబు. రమణీయంబు గదా యవాప్తకాములకు దైవవినిపాతంబు. అపశ్చాత్తాపకరంబు గదా సంచితధర్ములకుఁ గాలధర్మంబు. నే నన్ననో —

చ. భయమును వైరమున్ బరిభవంబు సమంబుగ వీడి కార్యమున్
నయవినయంబులన్ శరగణంబులఁ దీరిచి శత్రురాజ్యల
క్ష్మియుఁ దొలఁగంగఁ జేసి నిజమిత్రులయయ్యపకీర్తిఁ డాఁగ్రి
జయమును వత్సభూపతిని శాశ్వతకీర్తిని గాంచఁ గల్గితిన్.

ఇరువురు:—తొలఁగుఁడు — తొలఁగుఁడు — అయ్యలారా! తొలఁగుఁడు.

యౌగం:—నన్నుఁ జూడ నభిలషించుజనంబును దొలఁగింపఁజనదు.

చ. అరయుఁడు గండు మంత్రిపదమం దభిలాష మనంబులోపలన్
పగలెడురాజపూరుషు లవారిగ నేనినిమిత్త మిట్లు దు
ర్భరదురవస్థ లన్నిటికిఁ బా లగునన్ బరికించుచో మదిన్
దిగమగునో తదీప్సితము ధీగత లేమి వెసన్ దొలంగునో? ౪౭

ఇరువురు:—తొలఁగుఁడు — తొలఁగుఁడు — మీ రిదివఱ కెన్నఁ డీయౌగంధరాయణుఁజూడరా ఏమి?

యౌగం:—పూర్వము చూచిరి గాని యీరూపుతోఁ గాదు.

గీ. పిచ్చివేసంబుతో నటు రచ్చలందుఁ
బరుగిడెడునాకు నీరూపు భావ్య మగునె?
ఇట్టిరూపంబు గొనినందు కిపుడు చూపఁ
బడఁచునున్నవి గనుఁడు నాపనులు ప్రజలు. ౪౮

(ప్రవేశించి)

భటుఁడు:—ఆర్యా! తమ కొక ప్రియవార్తను దెలుపుచున్నాను. వత్సరాజును గూడఁ బట్టికొనిరఁట.

యౌగం:—ఇదియెన్నఁటికిని జరుగఁబోదు.

ఉ. బంధముఁ బాసి యెప్డు యరిపట్టణమందుననుండి వింధ్యసం
బంధివనప్రదేశముల భద్రవతీత్వరఁ బట్ట వచ్చు దు
స్సంధులు దవ్వుగాఁ ద్రుటి వెసన్ బహుయోజనముల్ గమించు నా
బంధురకీర్తి వత్సజనపాలుఁడు వైరులచేతఁ జిక్కునే? ౪౯

భద్రా! అట్లని ఎట్లు పట్టుకొని రని వింటివి?

భటుఁడు:—నళాగిరిని వెంటఁ బరుగెత్తించి పట్టుకొని రఁట.

యౌగం:—నళాగిరి కంతసామర్థ్య మున్నమాట వాస్తవమే గాని అది స్వస్థచిత్తముతో లేదు. అదియును గాక సరిగా శిక్షఁ బొందినదియుం గాదు.

గీ. ఏనుఁగుల కగు వడి మావటీని శిక్ష
అటవియెడ శిక్షయే లేని యాగజంబు
వత్సనరపతి నడిపెడుభద్రవతిని
మించి నడుపంగ నల్లవిరించివశమె ? ౫౦

భటుఁడు:—ఆర్యా ! ఈప్రదేశం బాయుధీయసురక్షితం బగుటం జేసి తా మీ యాయుధాగారంబుననే యుండ వలయునని మంత్రి గారు సెలవిచ్చుచున్నారు.

యౌగం:—ఔరా ! ఎంతపరిహాస్య మీవచనము.

గీ. వత్సరా జనువహ్ని నీ వైచి చెలఁగ
జాగరూకత వలసినసమయమందు
మంత్రులు పరుండినారు మైమఱచి యిఁకపుడు
రత్న మేగినఁ బెట్టె కీరక్ష యేల ? ౫౧

'నడిచి'

భటుఁడు:—ఇదియే ఆయుధాగారము ఆర్యులు ప్రవేశింతురుగాక.

(ప్రవేశించి)

భటుఁడు:—మంత్రిగారు తమకుఁ గట్లు దొలఁగింప సెల విచ్చిరి.

యౌగం:—అట్లేని తొలఁగింపుము. నిజము. భరతరోహకుండు నన్నుఁ జూడఁ దలఁచుచున్నాఁడు. నేనును భరతరోహకుని జూడఁ గోరుచున్నాను.

సీ. రోషియౌ నాగర్వదూషితోక్తులఁ జేసి
కడుఖేద మాత్మలోఁ గాంచువాని
నేఁ దూఁచినటు నేయునీతిప్రయుక్తికి
నెదు రెత్తి దోఁచకే మొసఁగువాని
నీతిశాస్త్రంబుల నిర్ధారితంబులౌ
మాత్తులపై దృష్టి చాలనివాని
నన్ను వంచించినంతకు మించి నాబుద్ధి
బలముచే వంచింపఁబడినవాని

గీ. తనదుయత్నమ్ము మాఱు యత్నమ్ముచేత
జాగరూకత భంగంబు సలుపఁజూచు
విజయిఁ గాంచఁ బ్రతిక్రియావిరతి సిగ్గుఁ
బొంది తలవాంచుమల్లుని బోలె నిపుడు.

(తరువాత భరతరోహకుఁడు ప్రవేశించును)

భరతరోహకుఁడు:—ఎచ్చట యౌగంధరాయణుఁ డెచ్చట యౌగంధరాయణుండు ?

ఉ. మోసముచే నొనర్చుకొని మున్నె స్వకార్యము దుర్నిరీక్షుఁడై
గాసిలఁజేసికై యిపుడు కాలముగాక యణంగి మంత్రిమున్
జేసి ఫలింప నిట్లు పదశీలితమై తలయెత్తుపాము నా
భాసిలు నీ మహామహుని భవ్యుని నేమని నొవ్వనాడుదున్. ౫౩

భటుఁడు:—యౌగంధరాయణమంత్రిగారు రేలినవారికొఱ కెదురు చూచుచు నాయుధాగారముననే యున్నారు.

భరతరోహకుఁడు:—సరే కానిమ్ము.

ఆ. వె. కపటనీలహస్తి గావించి వంచింపఁ
బడితె నితఁడు మంత్రిపదవియందు
తద్విరోధ మిపుడు తలపెట్టె నేమొ యన
నెదురు సూచుచుండె నిట్లు నాకు. ౫౪

భటుఁడు:—ఆర్యా ! ఈతఁడే యార్యయౌగంధరాయణుఁడు.

భరతరోహకుఁడు:— (సమీపించి) ఓహో ! యౌగంధరాయణా

యౌగం:—ఓ.

భటుఁడు:—ఏమీ యీస్వరగాంభీర్యంబు. ఈ మహామహుని యేకాక్షరాత్మకం బగుమాటచేతనే యీప్రదేశమెల్ల నిండి పోయినది.

భరత:—కూర్చుండి వత్సరాజామాత్య ! యౌగంధరాయణుఁడను నశరీరంబు లగునక్షరంబులనే యిదివఱకు వినుచున్నాము. నేఁడు మాభాగ్యంబుచే నిన్నుఁ జూడఁ గల్గితిమి.

యౌగం:— ఏమీ! మాభాగ్యంబుచేతనే చూడఁ గల్గితిమనియా?

ఆ. వె. కనుము రక్తసిక్తగాత్రు నీగతి వైర
సద్వ్రతైకనిష్ఠ సలుపు నన్ను
జనకుఁ బరిభవించుచెనఁటిని నుఱుమూడి
తనిసి శాంతి నున్నద్రౌణిఁ బోలె. ౫౫

భరత:— గజవ్యాజంబునఁ బ్రభువు గొనిపోవుటయు శౌర్య మనియే గర్వించుచున్నావా?

యౌగం:— ఏమీ! గజవ్యాజంబునఁ బ్రభువుఁ గొనిపోవుట యనియా? అట్లేని ఇది మాత్రము మీకు న్యాయమా?

మ. వరనాగం బని సాలవృక్షముదరిన్ వత్సేశు వంచించుటల్
చెఱఁ జే దిండుగ రిత్తసేలఁ బతికిన్ కజ్జం బొనర్పించుటల్
కరివశ్యత్వము నేఁడు గోల్పడునటుల్ గా వీణఁ గైకొంటలున్
మఱి న్యాయంబులు? త్వత్కృతం బనుకరింపన్ మావి యన్యాయముల్?

భరత:— యౌగంధరాయణా! మహాసేనాత్మజ యగువాసవదత్త నగ్ని సాక్షిగా శిష్యురాలిఁ జేసికొని మీవత్సరాజు అదత్తాపహారంబు గావించె. ఈచోరవర్తన మాతనికి న్యాయ్యమా?

యౌగం:— అట్లనకు మట్లనకుము. పాపము శమించుఁగాక పాపము శమించుఁగాక! శిష్యురాలిగఁ గొనుటయే జేనికి వివాహంబని యెఱుంగుము. లేనిచో —

గీ. భారతమహాన్వవాయసంభవుఁడు వత్స
దేశముల కూర్జితుం డొసధీశుఁ డెట్లు
దేవిగాఁ జేకొనక యుపదేశ మొసఁగు
హితుయులు గలదానిఁ బూపలేవయసుదాని. ౫౬

భరత:— అది యటుండ నిమ్ము. వత్సరాజు మామహాసేన మహారాజుల వలన బంధమోచనసత్కారంబు వడసెఁగదా! దానినైతము పరిగణింపక తత్సుతఁ గొనిపోవుట సమంజసమా?

యౌగం:— ఇటు లాగకు మిటు లాగకుము.

క. విను నళాగిరి గజశాస్త్రవిదులమాట
దాన నొనరించు మా కొనియాన గాన
రాజు మారాజు విడిచె స్వరక్షకొఱకు
నెయ్యురకుఁ బ్రాణమానముల్ నిలుపుకొఱకు. ౫౦

భరత:— అట్లు నళాగిరిగ్రహణార్థమే మీ ఱేఁడు విడిపింపఁబడినచో మహాసేనులచే మఱల నేల బంధింపఁ బడఁడు ?

యౌగం:— ఏల బంధింపఁబడఁడా ? తన్నుఁ దనయా పుత్రులను రక్షించినమహాసేయుని కృతఘ్నుఁడై బంధించినచో లోకంబు మాఱు ననుభయంబుచేత.

భరత:— రాజ్యతంత్రజ్ఞుఁడ వయ్యు నిట్లు పలికెద వేల ? యుద్ధావజితులవిషయమై శాస్త్ర మేమి దండంబు విధించుచున్నది ?

యౌగం:— మరణదండమును.

భరత:— వత్సరాజు మరణదండార్హుఁడేని మాచే న ట్లేల సత్కృతుండయ్యె ?

యౌగం:— కనుక నేగదా మహాసేనులశరీర మంట లేదు.

భరత:— ఇదియు శక్య మనియే తలంచెనేమి మీరాజు ?

యౌగం:— సంశయ మేమి ?

గీ. హస్తగతుఁ డైనమీ కొని నణఁచకుండఁ
బోఁచె ధర్మాత్ముఁ డైనమాభూవరుండు
ఎరవరముపైకి నెక్కి కేకరణి ధరణి
వైజయంతిని గొనుటకు వలను పడును ? ౫౧

భరత:— కానిమ్ము కానిమ్ము. మహాసేనులకుఁ బ్రతికూలంబు గావించి మఱలఁ గౌశాంబి కేగుదు ననియే తలంచితివా ?

యౌగం:— ఏమీ ? ఎంత పరిహాస్య మీమాట!

సీ. ఏఁగుదెంచితి మీయెట్టయెదిరి కేను
తప్పుగా నులమా సవరింప లెక్కయేమి ?

పిల్లగించితి మొదలంటఁ బెద్దమ్రానె
చిన్నకొమ్మలఁ దునుముటే చిక్కు యింక. ౨౦

(ప్రవేశించి)

కాంచుకీయుఁడు:—(చెవిలో) ఈలాగీలాగు.

భరత:—బిగ్గఱగాఁజెప్పుము.

గీ. కారణంబులు పెక్కులు గలిగి యున్నఁ
గావు మా కెన్నఁటికి నపకారి వీవు
నీదుసుగుణంబులందున లేదు గినుక
ఇదిగో భృంగార మొసఁగెతి మిద్ది గొనుమ. ౨౧

యౌగం:—అయ్యో ! ఛీ ! ఛీ ! వలదు వలదు.

గీ. ఆలి వింతకు నేఁ గాల్చినట్టి యిండ్లు
శాంతపడ విప్పటికి మంత్రిజనులమదులు
ఇంతలో నాకు దోషికి నింత పూజ !
దండ్యునకు వధ గాదె సత్కార మన్న. ౨౨

(తెరలో హాహాకారము వినఁబడును.)

భరత:—ఓయీ !

గీ. అయ్యో ! ఆకస్మికముగ సౌధాగ్రసీమ
నేఁగుదెంచెడియీధ్వని యేరి దొక్కొ
డేగ లెక్కలతాఁకున డీలు వడిన
యట్టికురరీనినాదంబు ననుకరించె. ౨౩

ఈశబ్ద మెవరిదో తెలిసికొనిరమ్ము —

కాంచుకీయుఁడు:—చిత్తము.

(పోయి తెలిసికొనివచ్చి)

పూజ్యురా లగునంగారవతీదేవి వాసవదత్తాపహరణంబు వలని శోకాతిరేకంబున సంతప్తస్వాంతయై ప్రాసాదంబునుండి పడియేనిఁ బ్రాణంబులు బాయఁ దలంచినపుడు మహారాజు

లుంగా రీతీరుగాఁ బలికిరి. దేవీ! ఏటి కీసంతోషసమయం బున సంతాప మందెదవు? భవదీయతనుజాతకు క్షత్రియోచితం బగుగాంధర్వవివాహ మితఃపూర్వంబె నిర్వర్తంబయ్యె. కావున మన మిప్పుడు ఫలకస్థితు లగువాసవదత్తావత్సభూపతులకు వివాహ మాచరింతుముగాక అని. అందువలన అచ్చట

గీ. కంటఁ దడితోడ మోములఁ గౌతుకంబు
గాన రాకుండఁ బనుల నాకస్మికముగ
మంగళద్రవ్యములు సెలగంగ నిపుడు
చేయుచున్నారు కౌతుకశీలు స్త్రీలు. ౯3

యౌగం:—అట్లని మాతేనితో మహాసేనమహారాజులు వియ్యమందఁ దలఁచుచున్నారు గాన భృంగార మిటు గొనిరమ్ము.

కాంచుకీయుఁడు:—ఇదిగో. చేకొనుఁడు (దగ్గఱకుఁగొనిపోవును.)

భరత:—యౌగంధరాయణా! మహాసేనుఁడు మీ కింతకంటె మఱల నేమి ప్రియంబు గావింపవలయును?

యౌగం:—మహాసేనుండు నాయందుఁ బ్రసన్నుఁ డేని నా కింతకంటెఁ గావలసినది యే మున్నది?

భరతవాక్యము:

గీ. గోవులకు వ్యసనము లేక పోవుఁ గాత
శాంతిఁ జెందుత మఱి పరచక్రమెల్ల
ఈచతుర్వార్ధి సహిత మహీతలంబు
నెపుడు మారాజసింహుఁడే ఏలుఁ గాత.

అందఱు నిష్క్రమింతురు.

ఇది చతుర్థాంకము.

కవిశేఖర శతావధాని పల్లె పూర్ణప్రజ్ఞాచార్యాంధ్రీకృతం

బగుప్రతిజ్ఞాయౌగంధరాయణంబు

సమాప్తము.

ద్వితీయాంకము

మహాసేనుడగు ప్రద్యోతుడు దేవితోకూడ తన కన్యయగు వాసవదత్త వివాహమునుగూర్చి ప్రస్తావించుకొనుచుండును. వత్సరాజు పట్టుబడినవార్త వచ్చినది. మహాసేనుని హర్షమునకు మేరలేదు. కారణము యౌగంధరాయణుడు బ్రదికియుండగా తాను వత్సరాజును పట్టింపగలుగుటయే. పైగా జయచిహ్నముగా వత్సరాజు వీణ ఘోషవతిమహాసేనునికి లభించినది. అది వాసవదత్తకు నిర్దేశింపబడినది.

వత్సరాజునకు వ్రణచికిత్స, కారాగారమున సౌఖ్యప్రాప్తి మహాసేనుడాదేశించును. వత్సరాజు వీరగుణములు శత్రుసేనియు ఆకర్షింపజాలునవి.

తృతీయాంకము

వెఱ్ఱిబిచ్చగాడొకడు మహాసేనుని పురమువీధులలో దిరుగుచున్నాడు. వానివెంట హేళనచేయుటకై కొందఱు గూడినారు. తన తినుబండారముల నెవరో యెత్తుకొనిపోయినట్లు, తన్నుకూడ యెత్తికొనిపో జూచుచున్నట్లు పిచ్చివాని పాటలు వినిపించును. శ్రమణకుడొకడు పైకి తగవులాడుకొనుచున్నట్లున్న విదూషకునకును ఉన్మత్తునికిని తోడయినాడు.

సమయముజూచి ముగ్గురును ఒక నిర్జనప్రదేశమున జేరుదురు. యౌగంధరాయణుడు రుమణ్వంతుడను మంత్రికిని, వసంతకుడను పరిచారకునికిని తన పన్నాగములు సూచించును. నలాగిరి మహాసేనుని భద్రగజము. దానికి మత్తుగల్పించిరి. అది విచ్చలవిడిగా నూరిపై బడును. విధిలేక మహాసేనుడు వీణనిచ్చి వత్సరాజును దానిని వశపఱచుకొనుటకై విడిపించును. ఊరంతయు వత్సరాజుసైనికులు మాఱువేసములతో తిరుగుచుండిరి. మహాసేనుని పరిచారకవర్గమునకూడ దూరిరి.

కాని తానెఱిగినసంగతి వసంతకుడు చెప్పుచున్నాడు. కారా

ప్రతిజ్ఞా యౌగంధరాయణము

గ్రంథపరిచయము

భాసుడు సంస్కృతభాషలో పదుమూడు నాటకములు రచించియున్నాడు. ఇతరకవులు దీర్ఘనాటకములు రచించిరి కాని భాసుడు సంగ్రహముగా రంగస్థల ప్రయోగార్హముగా తన నాటకములు రచించినాడు. ఆఱు భారతకథకు సంబంధించినవి. రెండు రామాయణమును నాధారము చేసికొన్నవి. ఒకటి శ్రీకృష్ణ చరితము. రెండు కల్పితవస్తువులు. రెండు ఉదయనుని కథను చిత్రించునవి.

ఉదయనికథ ఆనాడు జనులు చెప్పుకొను చుండువారు. బృహత్కథ యనుగ్రంథమున ఉదయనుని వృత్తాంతము వచ్చును. వత్సరాజనగా ఉదయనుడే. వాసవదత్తతండ్రియగు మహాసేనునిచే వంచనపద్ధతిని బంధింపబడి, మంత్రియగు యౌగంధరాయణునిచే విడిపింపబడుటయు, బందీయైయున్న సమయముననే వాసవదత్తను జూచుట, ఆమెకు సంగీతము నేర్పుట, ఆమెను రాక్షస వివాహమున తీసికొనిపోవుట ప్రతిజ్ఞాయౌగంధరాయణమందలి కథ. ఇక్కథకు ఉత్తరకథ స్వప్నవాసవదత్త. రామాయణమునకును, ఉత్తర రామాయణమునకు గలసంబంధమీ రెండింటికినిగలదు. పద్మావతియను మరొక నాయికను వత్సరాజు పెండ్లాడుట అందలి యితివృత్తము. అందు వాసవదత్త స్వార్థత్యాగము ద్వితీయా నాయికాగ్రహణమున కాధారమయినది.

ప్రస్తుత నాటకమున ఫలము వాసవదత్తా వత్సరాజుల వివాహమయ్యును, వత్సరాజు రంగస్థలమున నగుపింపడు. వాసవదత్తయు కనుపింపదు. మఱి కనుపించునది మహామంత్రియగు

యౌగంధరాయణుని శేముషీ విశేషము, వినిపించునవి ఆతని ప్రతిజ్ఞలు—కావుననే యీ నాటకమునకు ప్రతిజ్ఞాయౌగంధరాయణమని పేరువచ్చినది.

కథాసారము

ప్రథమాంకము

వత్సరాజు వేటకై వెడలినాడు. దూరదర్శియగు యౌగంధరాయణుడు రాచనగరుననే యున్నాడు. రాజునకు శత్రువగు మహాసేనునివల్ల అనర్థము శంకించును. మహాసేనుని మోసమును పసిబట్టివేసినాడు. కాని రాజా మోసమునకు గుఱికాకుండ సేవకుని ద్వారా రాజును హెచ్చరించుచు లేఖయు, అంతఃపురమువారి శుభాశంసనములతోటి రక్షాసూత్రమును అంపించును.

కాని అవియందకమునుపే రాజు పట్టువడెనన్నవార్త వినవచ్చినది. మాయానీలగజమున సేననునింపి వత్సరాజు దగిసినప్పుడు వానిపై నురికించి, మహాసేనుడు మోసముచే రాజును బట్టెనట. కాని పోరుచు మహారాజు మూర్ఛిల్లెనట. స్కంధశయనముపై నుజ్జయినికి గొనిపోయిరట. బుద్ధిమంతుడగు యౌగంధరాయణుడు అంతఃపురమునకీ యుదంతమును 'చల్లగా' చేర్చును.

ఒకప్రక్కన యౌగంధరాయణునకు చింతతో ప్రతీకారచింతయు నధికమగుచున్నది. రాజమాత యౌగంధరాయణునే నమ్ముకొన్నది. యౌగంధరాయణుడు రాజును విడిపింపలేనిచో మారుపేరున పిలువుడని ప్రతిజ్ఞపట్టును.

రాజునకు పట్టిన దుర్విధిని శాంతింపజేయు సంతర్పణమున భగవానుడు బాదరాయణుడు ఉన్మత్తవేషధారియై వచ్చెను. తన దుస్తులను విడిచిపోయెను. అది సంకేతముగా యౌగంధరాయణుడున్మత్తవేషముధరించి, రాజును విడిపించుటకై శత్రుపట్టణమున సంచరింపవలయును.

ద్వితీయాంకము

మహాసేనుడగు ప్రద్యోతుడు దేవితోకూడ తన కన్య యగు వాసవదత్త వివాహమునుగూర్చి ప్రస్తావించుకొనుచుండును. వత్సరాజు పట్టుబడినవార్త వచ్చినది. మహాసేనుని హర్షమునకు మేరలేదు. కారణము యౌగంధరాయణుడు బ్రదికియుండగా తాను వత్సరాజును పట్టింపగలుగుటయే. పైగా జయచిహ్నముగా వత్సరాజు వీణ ఘోషవతిమహాసేనునికి లభించినది. అది వాసవదత్తకు నిర్దేశింపబడినది.

వత్సరాజునకు వ్రణచికిత్స, కారాగారమున సౌఖ్యప్రాప్తి మహాసేనుడాదేశించును. వత్సరాజు వీరగుణములు శత్రుసేనినియు ఆకర్షింపజాలునవి.

తృతీయాంకము

వెఱ్ఱిబిచ్చగాడొకడు మహాసేనుని పురమువీధులలో దిరుగుచున్నాడు. వానివెంట హేళనచేయుటకై కొందఱు గూడినారు. తన తినుబండారముల నెవరో యెత్తుకొనిపోయినట్లు, తన్నుకూడ యెత్తికొనిపో జూచుచున్నట్లు పిచ్చివాని పాటలు వినిపించును. శ్రమణకుడొకడు పైకి తగవులాడుకొనుచున్నట్లున్న విదూషకునకును ఉన్మత్తునికిని తోడయినాడు.

సమయముజూచి ముగ్గురును ఒక నిర్జనప్రదేశమున జేరుదురు. యౌగంధరాయణుడు రుమణ్వంతుడను మంత్రికిని, వసంతకుడను పరిచారకునికిని తన పన్నాగములు సూచించును. నలాగిరి మహాసేనుని భద్రగజము. దానికి మత్తుగల్పించిరి. అది విచ్చలవిడిగా నూరిపై బడును. విధిలేక మహాసేనుడు వీణనిచ్చి వత్సరాజును దానిని వశపఱచుకొనుటకై విడిపించును. ఊరంతయు వత్సరాజుసైనికులు మాఱువేసములతో తిరుగుచుండిరి. మహాసేనుని పరిచారకవర్గమునకూడ దూరిరి.

కాని తానెఱిగినసంగతి వసంతకుడుచెప్పుచున్నాడు. కారా

గారవు యెదుటివీధిలోగుండా వాసవదత్త దేవ్యాలయమునకు పోవు చున్నది. బోయీలు బుజములు మార్చుకొనుటకై పల్లకినాపిరి. కన్నియగావున పల్లకీకి తెరలులేవు. ముంగిటనున్న వత్సరాజు వాసవదత్తను చూచిన్నాడు.

యౌగంధరాయణు డాలోచనలోపడినాడు. రెండవ ప్రతిజ్ఞ చేయుచున్నాడు. అర్జునుడు సుభద్రనువలె రాజు వాసవదత్త నప హరించుకొనిపోవునట్లు చేయవలెను. అదియును మరుచటిదినమే నట.

త్వరితగతిని ప్రయత్నములుజరుగవలె. మారువేసమున నున్న వారు విడిపోయిరి. మరల పిచ్చివాడు సాభిప్రాయముగా పాటలు పాడును.

చతుర్థాంకము

రాకుమారి జలక్రీడకై పోవలయునట. భద్రవతియను నేనుగు రావలయును. అదియు గనుపింపదు. దాని పరిచారకుడు త్రావినాడు. త్రావుటయేకాక ఏనుగును తాకట్టుపెట్టినాడు డబ్బు లేక కల్లంగడిదానివద్ద.

మహాసేనుని భటులకు మతిపోవుచున్నది. యుద్ధము జరుగు చున్నది. యౌగంధరాయణుడును ఆయుధముపట్టినాడు. ఎక్కడ జూచినను వాని మనుష్యులే. కాని యౌగంధరాయణుని కత్తి జారిపోయినది. మహావీరుడగు మంత్రి పట్టుబడినాడు. కాని యాతని బుద్ధివంచింప శక్యముగానిది. నళాగిరినెక్కి వత్సరాజు వాసవదత్తతో పారిపోయినాడన్న నిశ్చయ మాతనికి గలదు. భటులు నళాగిరిని వెన్నంటి వత్సరాజును పట్టుకొనిరన్న వార్త నాతడు నమ్మడు.

యౌగంధరాయణు నాయుధాగారమున బంధించినారు. శత్రు మంత్రియగు భరతరోహకుడు వచ్చును. అన్యాయమున వాసవదత్తను అపహరించిరని అధిక్షేపించును. కృతఘ్న లక్షణ

మనును. అన్నిటికిని సమాధానములు చెప్పి యౌగంధరాయణుడాయా చేష్టితములను సమర్థించును.

యౌగంధరాయణుడు మరణదండనకును సిద్ధమే కాని ఇంతలో వాసవదత్తా వత్సభూపతుల చిత్రఫలములకు మహాసేనుడు వివాహమాచరింపఁజేయును. దేవి నొప్పించును. యౌగంధరాయణుని సత్కరించిరి.

నాంది

నాటకప్రయోగము నిర్విఘ్నముగా సాగుటకై చేయు దేవతాస్తుతి. పదములసంఖ్యకు కొన్నికొన్ని నియమములను సంస్కృత నాటకలాక్షణికులు ఏర్పరచిరి. ఇందు కేవలము దైవస్తుతియేగాక కథకూడ సూచింపబడవలయును. (Forecast)

సూత్రధారుడు

నాట్యానుష్ఠానమునకు సూత్రమని పేరు. అట్టి సూత్రమును ధరించువాడు సూత్రధారుడందురు. ఇతడే నాందీస్తోత్రమును పఠించును. ఇతడు రంగవిధులను బాగుగా తెలిసినవాడై ఉండవలయును. ప్రస్తుతకాలపు "డైరెక్టరు" వంటివాడన్నమాట. యుగంధరుడు = శివుడు; యౌగంధరాయణుడు = కుమారస్వామి

దేవతల సేనానియగుటచే మహాసేనుడు వాసవునికి (ఇంద్రునికి) స్వర్గరాజునకు తారకాసురభయముబాపి శుభమును చేకూర్చినవాడు. చిన్నవాడగు యువరాజ వత్సరాజని పేరుగలండు. శక్తిధరుడగుటచే కుమారస్వామి స్తోత్రము మీా పద్యమున కావింపబడినది. నాటకీయపాత్రలు మహాసేనుడు, వత్సరాజు యౌగంధరాయణుడు– వీరి పేర్లను ముఖ్యముగా అవార్యశక్తిరాజితుండను యౌగంధరాయణుని విశేషణమును నాటకకథను సూచించును.

నటి

సూత్రధారుని ప్రియురాలు.

సూత్రధారుడు నటితోనో, మరి ఇతర బంధువుతోనో నాటకమునుగూర్చియు, తత్కవినిగురించియు, (సభ్యుల ఆనంద మునకై ఏదేని ఋతువునుగూర్చి గానముచేయుటయు) ప్రస్తావన యని పేరు. దీనికి ఆముఖము, స్థాపన యని పేళ్లుగూడగలవు.

ఈ స్థాపనయను దాని చివర పాత్రప్రవేశముకూడ చమత్కారముగా సూచించు నాచారము కలదు. 'అదిగో' యని కథకుసంబంధించిన పాత్రను నిర్దేశించుటకు ప్రయోగాతిశయమని పేరు. ప్రవృత్తకము, కథోద్ఘాతము

[ఇందలి అంకెలు పుటలను తెల్పును. పద్యసంఖ్యలు ప్రత్యేకముగా సూచింపబడును.]

ప్రథమాంకము

పుట 1. నాటకప్రయోగము:- ఈ పదము సామాన్యార్థమున వాడినది. మూలమున 'ప్రకరణము' అను పదము కలదు. అదియును సామాన్యార్థమున వాడినదే.

పుట 2. (పద్యం 3) చెయ్దు (చెయిది) = కార్యము; సత్కారనిరతులు—మూలమునందు 'యోవా విజ్ఞాతా సత్కృతానాం గుణానాం' అని యున్నది. అనగా సత్కార్యముల ఫలితము తెలుంగువాడు అని యర్థము.

లేఖయేగదా నన్నుఁబోసియకున్నది — తమరెత్తుమన్న లేఖ యింకను ఇవ్వలేదుగాని యీపాటికే నేను ప్రయాణమగుటకు సిద్ధముగానే ఉన్నాను.

పుట 3. రహస్సూత్రము:- దురదృష్టవశమున బడకుండ పెద్దలును, హితాభిలాషులనుపంపునట్టి త్రాడు. అదికూడ రాజునకై ఉద్దేశించినదే.

వనగజప్రచ్ఛాదితశరీరంబగు నీలగజంబు—అనేక వనగజలమధ్య సాయుధ సైనికులతో నిండిన కల్పిత గజమునుంచి, పట్టుకై వచ్చువానిని భ్రమపెట్టి, సమీపమునకు రానిచ్చిపట్టుటకై పన్నిన ఉపాయము,

(4 ప.) చలమున = మోసముచే; పీడీ యుద్ధవార్తలు = యుద్ధముసేయు తలంపుమాని అని కవిహృదయము; బలమెంత యున్న ననురాగము లేనియెడల్ గళత్రమా = ఎంత సేనయున్నను రాజభక్తిలేనిచో కళత్రము (భార్య) వలె బలహీనమై నది యగును.

సర్వాంతఃపురజనంబుల హస్తంబులనుండి తొందరింప బడు చున్నది—అంతఃపురమునందలి అందరు దేవులును తమ తమ హస్తములనుండి తీసి తొందరగా రాజు శుభమునకై రక్షాసూత్రములను పంపుచున్నారని అభిప్రాయము; సర్వాంతఃపుర వధూకరస్పృష్టంబుగాని వేరొండుగాని = అందరి సూత్రములయిననుసరే ఒక్కటియైననుసరే, ఏదో తొందరగా కావలయునని భావము.

పుట 4. హంసకుడొక్కడే వచ్చెననియా (నీవు పలుకుచున్నావు) అని వాక్యమును పూరించుకొనవలయును; లేదేని విశ్రాంతినైనను పొందవచ్చును = కొంచెము సేపు విశ్రమించి పోవచ్చును.

(5 ప.) ఇతర ప్రదేశములకేగి చాలా కాలమున కింటికి తిరిగివచ్చువాని మనస్సు ఏరీతిగా మంచియే విందునో, చెడ్డయే విందునో యని శంకించునో అట్లే నామనస్సును.

అవినాకృతుడు = విడిపోయినవాడు; ఎచ్చటనున్నా రెచ్చట నున్నారు—అని ద్విరుక్తి. ఆత్రతను దెల్పును.

పుట 5. ప్రేషణము = పంపుట; ఒకపాటి ఆపదగల్గినట్లు— జీవించి యున్నారనియే చెప్పెనుగాని క్షేమముగా నున్నాడని చెప్ప కున్నందున బుద్ధిమంతుడగు మంత్రి ఇట్లూహించుచున్నాడు.

(6 ప.) స్వామిభక్తి, స్నేహము, కులీనత దేహపరిశ్రమచే బలము, సద్గుణములు, సత్ప్రవర్తన—ఇట్టి గుణములుగల అశ్వికుల్ లంచము గ్రహించి శత్రుసేనలో కలిసిపోయిరా? దట్టమగు అడవిలో తెన్నుగానక చెల్లాచెదరైరా? శత్రుసేనల నెదుర్కొనలే నష్టపడిరా? ఏమి కారణమోగాని రాజును రక్షింప లేకపో-

పుట 6. హాయసుఖదాయకము = గుఱ్ఱముపై స్వారిచేయుటకు అనువగునది; కించిదవశిష్ట = కొద్దిమిగులుకల; నిజకళత్రము = తనభార్య; ఆతపత్రమాత్ర పరిచ్ఛదుండు = గొడుగొక్కటియే తలదాచుకొనుట కున్నవాడై; గజమృగయార్హంబు = ఏనుగులను వేటాడుటకు తగిన; అమ్ము వేటుదూరము = బాణము వదలిన ఎంతదూరముపోవునో అంతదూరము; తటాకపంక + ఉత్థితము = చెఱువులోని బురదనుండి లేవనెత్తబడినది; అర్ధనిర్మిత మనశ్శిలా లేపంబు = సగముచెక్కిన రాతి విగ్రహమువలె గొగ్గులశరీరము కలదని భావము; భీమదర్శనము = చూచుటకు భయంకరమైనది; యూథము = సమూహము; ఒక్క + ఎడ = ఒక్కచోట; ఈఅనర్థంబునకు మూలకందముగు నొకభటుండు—ఆ భటుని ప్రేరణము వల్లనే రాజు పట్టువడుట యను ఆపద కల్గినది గనుక; మల్లికా లతాచ్ఛాదితము = మల్లెతీవలతో కప్పబడినది; నఖదంత శూన్యంబుగ = గోళ్ళు దంతములు లేనిది; ఏకనీలము = పూర్తిగా నల్లనిరంగు కల; జాగ్రదవస్థ = మేలుకొనియున్న స్థితి.

పుట 7. నృశంసుడు = క్రూరుడు; పసదనము = కానుక; హస్తిశిక్ష = ఏనుగులకు సంబంధించిన శాస్త్రము; నీలకువలయతనువు = నల్లకలువ రంగుగల శరీరము కలది; గజసార్వభౌమము = శ్రేష్ఠమగు ఏనుగు; అప్రమత్తులరు = మెలకువతో నున్నవారు; వీణామాత్ర ద్వితీయుడను = ఒక్క వీణయే సహాయముగా గలవాడనై; ఉపేక్షించు = ఏమియుచేయక ఉండుట; ఐరావణము = ఇంద్రుని గజమగు ఐరావతము; దిగ్గజ గ్రహణంబును దేవరవారిపట్ల నుపపన్నంబ = దిక్కులను మోయుచున్న ఏనుగులనుకూడ ప్రభువులగు తమరు పట్టుకొనుటకు సమర్థులగు అనిభావము; రక్షణకశక్యంబు... యుండును = ఇతర దేశములయందు కాపుదలపెట్టుట మనకు సాధ్యము కాదు కనుక, ఆపదలుకూడ అట్టిచోట్ల వెంటనే సంభ చును; నిర్లజ్జులు = నోసగించుట సిగ్గుచేటుగా తలచనివారని ము; దుష్కులీనులు = హీనకులములందు పుట్టినవారు; సమ

గ్రసైన్యము = సంపూర్ణమగు సేన; గజయూధయోగ్య పదాతి వర్గము = ఏనుగులగుంపును (పట్టుకొనుటకు వలసినంతమంది కాల్బంటుల సమూహము; మహాజన సమక్షము = అందరియెదుట; అందరిఎదుటను చెప్పుటకును చాటుగా చెప్పుటకును భేదముకలదు. చాటుచేసి చెప్పినచో అందు మోసపుతలంపు లుండవచ్చును. నిర్దుష్టము = దోషరహితము; నీలవలాహకము = (నల్లని మేఘము వంటి ఆకారము కలదని యభిప్రాయము ; అంబరమణి = ఆకాశ మున మణివలె వెలుగు సూర్యుడు; వంచనోద్యమము = మోస గింపుc బ్రయత్నము.

8 పుట. ద్విగుణమాత్రంబుగ— (మూలమునందు "ద్విగుణ మివఅధ్వానం" అని కలదు) మార్గము ప్రయాణమునకు అను కూలముగా నుండకపోవుటచే దూరము రెట్టింపువలె నున్నది అని భావము. వృక్షసావర్ణ్యంబున = నల్లని సాలవృక్షమురంగు— ఏనుగురంగును ఒకదానితో కలిసిపోయి, ఏది చెట్టో, ఏది ఏనుగో పేర్పరించుటకు వీలులేకుండెను. అశరీర నిక్షిప్తము = ఆకాశమే అక్కడపెట్టినట్లున్న; దివ్యవారణ ప్రతికృతి = దేవతల ఏనుగగు ఐరావతము ప్రతిబింబమువలెనున్న; మాసంతాపాకృతి—రాజు పట్టువడుట మాకు దుఃఖహేతువు. రాజు పట్టువడుటకు కారణమా నీలగజము. కావున నీలగజమే దుఃఖకారణము. మాదుఃఖమే ఆకారముదాల్చి ఆగజమైనట్లున్నది—గజముయొక్క రూపమును మరియొకటిగా దుఃఖముగానున్న మంత్రి భావించుచున్నాడు; గజ నిశ్చయంబునంబోలె నొక కంఠీరవంబు = ఏనుగును గుఱిచూచి ఉరుకబోవునది వలెనున్న ఒక సింహము; అన్వేషణము = వెద కుట; మహామాత్రప్రధానాయుధీయులు = మహామాత్రుడే సేనాని గల ఆయుధములనుధరించిన బటులు; (ప్రధానమంత్రి); సత్కుల ప్రసూతులు—రాజభటులను మంచికులమందుపుట్టినవారినే ఎన్ను కొనవలయునని రాజనీతి; నామగోత్రపురస్సరముగా—పేరు, వం శము ముందు తెలిపి; విషమము = సమముకానిది , హానికారకము;

ఛలప్రయోగము = మోసపుఎత్తు; సమంబొనర్తు = ప్రతీకారము చేసి అందలి ఆపదను తొలగింతును.

(8 ప.) శత్రువుపన్నినవలలో పడితినిగదాయని రాజుసిగ్గుచెందెను. ఎంత బలముగలవాడయినను, అభిమానముగలవాడయినను ఒంటరిగా శత్రుసమీపముననున్నవాడగుటచే శత్రుసేనల లోనికిచొచ్చుకొని పోయెను.

పుట 9. ఆత్మాభిప్రాయానువర్తి—వాహనములగుగుఱ్ఱములకు, ఏనుగులకు, తమ అధిపతి ఉద్దేశమును గ్రహించి, దాని కనుకూలముగాచరించు నేర్పుఉండును; తనమనంబుననున్నంతకన్నమిన్నగ = అనుకొన్నదానికన్న అధికముగా; పరబలము = శత్రుసేన; బహుళము = అధికము; కాయక్లేశము = శరీరకష్టము; విషణ్ణ నష్ట సకలపరివారుండు = నిరాశచేసికొని పారిపోయిన అనుచరలు కలవాడై; కాదు కాదు—ఆత్మస్తుతికి మనసొప్పక హంసకుడిట్లు పలుకుచున్నాడు; ఆలము = యుద్ధము; కర్కశవల్లరులు = త్రెంపుకోరానంత గట్టితీవలు.

(9 ప.) మాంసల = కండలుగల, అత్యంత + ఉన్నత = మిక్కిలి ఎగువయిన; అంసద్వయము = రెండు బుజము మూపులు; వ్యాయామ సుదృఢపర్వములు = కసరతుచేయుటచేత మిక్కిలి దిటవైన సంధులు; నాగేంద్రహస్తంబు నగెడునాకృతి = శ్రేష్ఠమగు ఏనుగు తొండమును పరిహసించునట్టి ఆకారము; దీర్ఘవర్తులత్వములు—బాహువుల నిడివి, గుండ్రదనము—మహానుభావులగు పరాక్రమవంతుల లక్షణములు; చాపసంస్ఫాలన శస్త్రహస్తములు = వింటినిని ఎక్కుపెట్టుటచే పొగడ్తకెక్కిన చేతులు; ఆలింగనములచేత—స్నేహితులను ఆలింగనముచేసికొనుసట్టివని మూలము.

పుట 10. శరీరమే పరిభూతంబయ్యెగాని తేజంబుగాదు—మూర్ఛలోనుండుటచే శత్రువులు చేయు బంధనపరాభవము రాజు కు తెలియదు. అందువలన అతనిబుద్ధికి పరాభవ మొనరించు

చున్నట్లు తెలియునే తెలియదు; బన్నమొనరించె = చంపెను; ఉసురులంబాయంజేయుట = ప్రాణములను పోగొట్టుట; చక్కాడు = సంహరించు; దుర్గతిపాత్రుడు = దురవస్థ పాల్పడినవాడు; వేతాళకతీరున ప్రభువుగారి విక్రమమునే అభివర్ణించుచు = తమ తమ బంధుగులు పడినపాట్లు కసిక్రొలది తెలుపునపుడు రాజు ఇంత మందిని ఈవిధముగా సంహరించెనుగదా యని వినువారల కర్థమగునని భావము. అకార్యంబు = చేయరానిపని; ఒడిగట్టుట = సిద్ధపడుట; దక్షిణాభిముఖు నొనర్చి = దక్షిణపు దిక్కునకు ముఖమును త్రిప్పి (యమునిదిక్కునకు త్రిప్పినచో చచ్చిపోవువాడని సూచించుచు); కదనవ్యాపారము = యుద్ధక్రియ; నిరుపచారముగా = గౌరవము లేకుండా; ఉసి = ప్రేరణము, ఉత్సాహము; అంతలో నేను తెప్పరిల్లుదును—యౌగంధరాయణు డీమాటలు వినలేకపోవు చున్నాడన్నమాట; రక్తప్రవాహ పంకిలము = నెత్తుటి కాలువలచే బురదబురదయైన.

పుట 11. ప్రతిహత + ఆరంభుడై = భంగము కావింపబడిన ప్రయత్నము కలవాడు; మిత్తి = మృత్యువు.

(10 ప.) శత్రువులపాలు కాకుండ, ధర్మము చెడకుండ పాలింపబడు భూమి, ఆపదలయందు తిరిగి రాజును రక్షించును. ఇచ్చట చంపబోవు క్రూరుడు భూమిపై కాలుజారిపడి తనంతటం జచ్చెను.

తొలుదొల్త నే— రాజు మూర్ఛిల్లకముందు అమాత్యు సాలంకాయనుని పడగొట్టెను; తత్కాలదుర్లభము—బంధనములోనున్న రాజునకు నమస్కారముచేయు శత్రువుండుట అస్వాభావికము గనుక; దురవస్థ శత్రునేనియు మిత్రకార్యంబునకుం బురికొల్పునుగదా!—సాటిరాజు, క్రూరముగా అడవితీవలచే బంధింపబడియుండుట, దుర్మార్గులచే వధింపబడనుండుట ఇట్టి అకార్యములు శత్రువునకును జాలి పుట్టించినవి; వ్యసనము — దుఃఖము;

స్కంధశయనము—భుజములపై మోచికొనిపోవుటకు వీలయిన యానము (Stretcher వంటిది)

పుట 12. 12ప.) సువాక్యే మెప్పు విస్వనులక్—మూలమునందు 'సిద్ధవాక్యః' అని కలదు—తనమాట కెదురులేనివాడని తాత్పర్యము; నమ్రుడౌగా......ధిక్కారమో = బంధింప బడినవాడు గౌరవము నందినను, తిరస్కారింపబడినను లొంగియే యుండును గదా! (మూలమున 'ప్రణిపతతి నిరుద్ధః సత్కృతో ధర్షితోవా' అని కలదు.)

(13 ప.) వితగ = వృథాగా; ప్రతిసరములు = రక్షాసూత్రములు—యుద్ధమునకు పోవుటకు ముందుగా గుఱ్ఱములకు హారతులిచ్చి విజయమంగళములు గావించు ఆచారము కలదు. యుద్ధము ముగిసిన వెనుక ఎవ్వరును కావింపరు.

పుట 13. నీవు విజయవు కదా!—ఎన్నియో పనులందు ఎంతో ధైర్యము, తెలివి చూపినదానవు. ఇప్పుడు అధైర్య పడుచుంటివని హెచ్చరించుట; మందభాగ్యురాలను—రాజపూతకు రాజు బంధితుడను దుఃఖవార్తను చెప్పవలసి వచ్చుటచేత; స్నేహదుర్బలంబగు ......రక్షింపవలయు—పుత్రవాత్సల్యముగల రాజమాతగుండె పగిలి పోకుండ, చాకచక్యముగా ఆమెను కాపాడవలయును.

(14 ప.) మునుమున్న యుద్ధము అనర్థములతో కూడినదని చెప్పవలయును. అప్పుడామె యుద్ధమునకుపోయిన తనకుమారుని కేమేని అశుభము వాటిల్లెనేమో అని శంకించును. తరువాత నేర్పుతో చల్లగా రాజు పట్టుబడినవిధము నెఱింగింపవలయును.

పుట 14. అంతర్బాష్ప + ఆకలితలోచనంబులతో = కనుగ్రుడ్డులయందు నీరు కూడుకొనగా; ఊంకించు = ప్రయత్నించు; స్తంభితకంఠుడు = మాట కంఠమునందే అణగిపోయినవాడు; పేరితో పిల్చుచుంటివని—రాజు తనమాటలలో 'యౌగంధరాయణుని చూడుము' అని చెప్పెను. ఆమాటలనే సేవకుడు చెప్పుచు,

మర్యాదా సూచకమగు 'ఆర్య' మొదలగుపదములు లేకుండ 'యౌగంధరాయణ' పద ముచ్చరించుటకు వెనుకాడుచున్నాడు; అదూరదర్శి—దీర్ఘదృష్టి లేనివాడు.

పుట 15. (15 ప.) మోసగించుచో = మోసగించినతరువాత ('వంచయిత్వా' అని మూలము); స్థిర నిజరాజ్య వైభవము... పార్శ్వమందునో = శత్రుభయము లేకుండ తన రాజ్యమును తాను సంపాదించుకొనగా; గౌరవముతో మంత్రిపదవియందు నేనుందునని భావము.

(16 ప.) అంతఃపుర స్త్రీలీవిధముగా తమదుఃఖమును ప్రకటించుచున్నారు. ఇది మంత్రులు తమ శక్తిరహితులని చెప్పుచున్నట్లు భావింపదగినది. ఇందు 'వర' యను పదము సరియైనది కాదు.

వైర నిర్యాతనము = పగ తీర్చుకొనుట; నిర్విణ్ణుడు = ఖిన్నుడు, ఖేదము పొందువాడు.

పుట 16. పుత్రకా—ఈ పదమువలన రాజమాతకు యౌగంధరాయణునియెడల వాత్సల్యము తెలియనగును. సంభావనను బహూకరింతును = నాయందుగల సదుద్దేశమునకు తగినట్లు ఆచరింతును; నీరముగొనిరమ్ము—ప్రతిజ్ఞ ఉదకమును స్పృశించి చేయును.

(17 ప.) ద్విజరాజు = నక్షత్రములకు ప్రభువు–చంద్రుడు; పెద్దగా = బిగ్గరగా.

పుట 17. పనితీరనైపై = కావలెనని; భగవానుడగు బాదరాయణుడు ... దీనివలన యౌగంధరాయణుని మునిభక్తియు దైవభక్తియు వెల్లడియగుచున్నవి—సర్వకాల జీవులగు మునులలో బాదరాయణు డొకడు.

పుట 18. తతీన్ = (సరియగు)సమయమునకు.

ద్వితీయాంకము

పుట 19. ప్రతీహారరక్షకుడు = ద్వారపాలకుడు; ప్రతీహారి; అతిథేయుడు = ఆతిథ్య మివ్వదగినవాడు; గోత్ర + అనుకూలములు = వంశమునకు సరిపోయినవి; దైవమేసమర్థంబు = మానవ ప్రయత్న మెంతయున్నను అదృష్టమే బలీయము.

(20 ప.) రాండు + అవున్ = రాలేదు కాబోలును; కదంబము = సమూహము; వరప్రతీక్షుడయ్యున్ = పెండ్లికుమారుని వెదకుచున్న వాడయినప్పటికిని.

పుట 20. అందంద = అక్కడక్కడనే; రాజులు తిరుగునప్పుడు సేవకులు దూరదూరముగానుందురు.

(21 ప.) దట్టముగానున్న గడ్డిపోచలవలె నున్ననైన నీలాలతో ప్రకాశించుచున్న పసుపుపచ్చని దండ కడియములుగల ఎత్తైన బుజాల మూపులుగలరాజు, (రెల్లు పొదనుండి బయటికి వచ్చు కుమారస్వామివలె) బంగారు తాడిచెట్ల తోపునుండి వెడలి వచ్చుచున్నాడు.

మహాసేనుడనగా కుమారస్వామియను నర్థము నాందీపద్యమున సూచింపబడినది.

(22 ప.) ఇతర రాజులందఱును సేవకులవలె నా గుఱ్ఱము వల్ల రేగినధూళిని శిరసా వహింతురు కాని ఆ గొప్పతనము నాకు సంతోషమును కల్గించదు. ఏలన హస్తిశిక్షా విశారదుడును గొప్పగుణములు కలవాడునగు వత్సరాజు నాకు నమస్కారమే చేయడు.

పుట 21. నిరీక్షించు = ఎదురుచూచు; ప్రత్యహము = ప్రతిదినము; అతిలోభము = పెద్దఆశ.

(23 ప.) మున్ముందుగా వరుడు మంచికులమందు పుట్టినవాడుగా నుండవలయును. తరువాత దయాగుణ ముండవలెను. దయ మెత్తనిగుణ మైనప్పటికిని గొప్పగుణములలో నొక్కటి. ఆ పైని చక్కని రూపకాంతి వాంఛనీయము. ఇట్టి గుణములు

కావలయునను ఆస స్త్రీలకొర కేసుమా. తర్వాతవలసినది బలము. బలహీనుడు భూమినెట్లు పాలింపగలడు. స్త్రీల కెట్లు సుఖము చేకూర్పగలడు?

(24 ప.) ప్రాక్కృతంబగు సుకృతంబు = పూర్వ జన్మ మునందు చేసినపుణ్యము.

పుట 22. దుఃఖశీలలు — దుఃఖించు స్వభావము కలవారు; వైతాళిక - స్తోత్రము, మేలుకొలుపు మాటలు మొదలగునవి పఠించునది; మహతి = ఒకానొకవిధమగు వీణె; గాంధర్వము - సంతోషము.

పుట 23. భర్తయే వీణను నేర్పునులెమ్ము—రాబోవు విష యము తలవనితలంపుగా నోటివెంట వచ్చినది Unconscious Dramatic Irony) ; అనురూపవరుడు = తగినభర్త; ఉపరోధించు = ఒత్తిడిచేయు; తదీయ చారిత్రముచే = వాని శీలాదులను వర్ణించుట చేత; అస్మదీయసంబంధ + అభిలాషులు = మా పుత్రికను వివాహ మాడి నాతో వియ్యమందుటకు కోరిక గలవాడు.

పుట 24. ఉపాలంభించు = నిందించు; వర = శ్రేష్ఠమయిన (పెండ్లికొడుకునకు తగినట్టి యనికూడ); గుణ + ఆఢ్యులు = గుణ ములచే గొప్పవారు; వత్సరాజు-రాజదేవినుద్దేశించి వేసినప్రశ్నకదే సనుయమున వత్సరాజు పట్టుబడెనన్నవార్తను చెప్పవచ్చిన కాంచు కీయుని వాక్యములోని మాట. కాబోవు సంబంధమును జమత్కార ముగను సూచించుచున్నది—ఇట్టి నాటక చమత్కృతికి 'పతాకా స్థానకమని' పేరు. సముదాచారము (సం + ఉత్ + ఆచారము —రాజులను సంబోధింపకుండ ఏవిషయమును చెప్పరాదు. త్వర = తొందర; ప్రియవచనమా? = రాజు తాను వేశినప్రశ్నకు 'వత్స రాజు' కూతునకుతగిన వరుఁడని కాంచుకీయుడు చెప్పెననిభావించి ఈ విధముగా ప్రశ్నించుచున్నాడు; ఆకర్ణనము = వినుట; పరి హార్యరాలు = దూరముగా నుంపఁదగిన దానవు; సెలవు = ఆజ్ఞ (పరి)కారము)

పుట 25. శతానీకుని పుత్రుఁడని, సహస్రానీకుని మనుమని—కౌశాంబీపురాధీశుని, గాంధర్వవిద్యా (సంగీత) ధనునియని గ్రుచ్చి గ్రుచ్చి యడుగుటచే తనదేవికి వరునిగుణములు వ్యంగ్యముగా కవి చెప్పినట్లయినది. వాచ్యార్థము. పట్టుబడినది వత్సరాజని నిర్ధారణ చేసికొనుటయే. అట్లేని యౌగంధరాయణుడు కాలధర్మమొందెనా?—యౌగంధరాయణుడు బ్రదికియుండగా నింతటిపని జరిగినదా? యని తాత్పర్యము. అట్లేని వత్సరాజును బట్టుకొనలేదు. యౌగంధరాయణుడు బ్రదికియుండగా వత్సరాజు శత్రువులచేత జిక్కుట యసంభవము కనుక నిందేదియో మోసముండి యుండవలెననిగాని, వార్త యబద్ధమనిగాని రాజు భావించుచున్నాడు.

యౌగంధరాయణుని బుద్ధిశక్తి శత్రువులకు సయితము నింతటి ఆశ్చర్యమును గొల్పినది.

(28 ప.) హస్తమ్మున.....మందరపర్వతమును (కవ్వపుగొండ) మోయుటకు విష్ణువు కూర్మావతార మెత్త వలసివచ్చెనే అట్టికొండను చేతితో ఎంతటి బలవంతుడైనను త్రిప్పగలడా అని అసంభావ్యమగు నుదయగ్రహణమునకు దృష్టాంతము (అలంకారము) చెప్పుచున్నాడు రాజు. దర్పసమగ్రత = బలపరిపూర్ణతచే; ఉదగ్రపరాక్రమము = సాహసముతోఁగూడిన శౌర్యము; ఉగ్గడించు = పొగడు; తత్ + సచివరత్నముమంత్రము = అతనిమంత్రిశ్రేష్ఠుని యాలోచనాశక్తి; దబ్బఱ = అబద్ధము; ఆఁ, అవును—కొంతసేపటికిగాని రాజాశ్చర్యమునుండి తెప్పరిల్ల లేదు.

పుట 26. జవ + అతిశయము = ఎక్కువవేగము; ఖరరథము = గాడిదల (కంచర) చే లాగబడురథము; కత్తళము = కవచము; లేమిన్ + చేసి = లేకపోవుటవలన; ప్రచ్ఛన్నముగా = మాఱువేసములతో; మహాసేనుండనై తిని—ఇన్నాళ్లును పేరునకే మహాసేనుడనుగాని, ఆ పేరిప్పుడు, యౌగంధరాయణుడు మంత్రిగాగల వత్సరాజు పట్టుబడినప్పుడు, సార్థకమైనదని భావము. ఇతని కొఱకే గదా—(మూలము 'ఏతన్నిమిత్తం కన్యా అపినదిత్తా సెహో వాసవ

దత్తాం". ఇట్టివాఁడుండగా మఱియెవ్వరికిని మన వాసవదత్త నిర్వ వద్దు అని దేవి యభిప్రాయము. ఆంగ్లమున ననువదించిన Prof. Deodhar "Then! for his sake, we shall not give away Vasavadatta to any one"; భద్రద్వారము = మంగళద్వారము; వత్సరాజ ప్రధానంబుగా = వత్సరాజును ముందిడుకొని.

(29 ప.) ఉపమానము: శౌర్యశ్రుతపూర్వక = పరాక్రమముచే మున్నే వినఁబడినవాఁడు; క్రతుసంయుతము = యజ్ఞము కొఱకుద్దేశించినది; అంతఃస్థితరోషము = మనసులోనున్న క్రోధము కల; సింహములను యజ్ఞమున బలియిచ్చు నాచారముపూర్వము కలదో?

పుట 27. అభ్యుదయములు = మహత్త్వకారణములు; ప్రీతిభాజనము = సంతోషమునకు పాత్రమైనది; వేదాక్షరసమ్మిత... ప్రతిపాద్యము—భారతము పంచమవేద మగుటచేతగాని, భరత వంశమునందలి పురూరవుడు ఋగ్వేదసూత్రమున చేర్కొనబడుట చేతగాని; వయః + అనురూపము = వయస్సునకుఁ తగిన; విస్రంభ పాత్రునిగా = మదముచే విడువీగు వానినిగా; ఇందలి యిట్టివిందలో వంశము, రూపము విద్యాసంపద చెప్పినట్లు, దేవి కవియన్నియు గుణములుగా దోచుచున్నవి. ఆశ్చర్యము లేనిచోట మూలము 'అస్థానే విస్మితంసి' యని) తగని విషయమున మెచ్చుకొనుచున్నావని తాత్పర్యము.

పుట 28. 30 ప. నిరంకుశముగా = అడ్డులేకుండా; గడ్డిపొద కంటుకొన్న యగ్నితో బోల్చుటచే మహాసేనుని ప్రతాపము అల్పులయెడలనేయనియు వెంటనేచల్లారిపోవుననియు తాత్పర్యము. భరతకుల + ఉపభుక్తము = భరత వంశమువారు క్రమముగా నుపయోగించినది; దర్శనీయము = అందమయినది; ఆ ఘోషవతి —మహాసేనుడు ఘోషవతిని గూర్చి మున్ను వినియుండుట మాత్రమే.

(31 ప.) నిసర్గరక్త...సునాద = సహజముగా నెఱ్ఱనివైన గోటికొనలచే మీటబడిన తంత్రులవల్లకలిగిన చక్కని ధ్వనికలది.

మంత్రవిద్య = వేద మంత్రములు; కైవసము = లోఁబడుట; కరులమనసు — సంగీతముచే మదపుటేనుగలు కట్టుబడుట ప్రసిద్ధము.

ఇష్టానుభవంబుచే—శత్రువులనుండి రాబట్టినధనము అధిక సుఖమునుగూర్చును; హరి గాంధర్వద్వేషి = మనోహరమగు సంగీతమన్న ఇష్టము లేనివాఁడు; వ్యాయామతోషి = దేహపరిశ్రమ యన్న సంతోషించువాఁడు; సార్థకము = ప్రయోజనము కలది.

పుట 29. ఉన్మత్తురాలు—వీణవాయించుట యన్న నంతప్రీతి యని గ్రహింపవలెను; అస్థాన...దోషము—సామాన్య దోషి శిక్ష కర్హుఁడుకాని యిట్టి మహారాజునకిట్టి శిక్షవిధింప దగదనుట; మహాఘాతుకుఁడు—అట్టి గొప్ప వత్సరాజునకుగల్గిన నిట్టి దీనస్థితిని జూచి యూరకుండువాఁడు ఘోరహత్య చేసినవానితో సమానము. ఆకారమునుబట్టియే—మహాపురుషులు, ముఖ్యముగా దీనస్థితియందున్నప్పుడు, తమకిది కావలెనని, శత్రువులను వేడరుకదా! అతిక్రాంత...లు = గడిచిపోయిన యుద్ధవార్తలను; క్షుత + ఆదులు = తుమ్ము మొదలయినవి వచ్చినపుడు (ఎవరేని తుమ్మినపుడు 'చిరంజీవ' యనుట యిప్పటికిని మనయాచారము ; కైవారము = సేవ

పుట 30. వీరమాని—నిజముగా వీరుఁడు కాకపోయినను వీరుఁడనని భావించు కొనువాఁడు (ఇట్లే పండితమాని మొ॥); మయూరయష్టిసౌధము—నెమళ్ళ నాట్యమునకై ఎత్తుగా నొక కఱ్ఱ పాతుదురు. అట్లే సన్నముగాను, ఎత్తుగాను నున్న మేడయని యర్థము చేసికోవలయును; ఎండ తగలకుండ — మహాసేనుని యౌదార్యము ప్రశంసనీయము. ఆతని కెంతమాత్రము నిష్టము లేదు. మంత్రులకు కష్టము దోఁచకుండ రాజు ప్రవర్తింపవలయును.

(33 ప.) వత్సరాజునెడల మహారాజు మనోభావములు. యుద్ధమున వైరభావము, విజయమున ఉదాసీనత్వమును (Neutrality) ఆతనికి గల్గిన శారీరక కష్టములకు పక్షపాతమును రాజుమనస్సు నీవిధముగా కాఁబోవు మంగళమునకై కవి సిద్ధపఱచుచున్నాఁడు.

తృతీయాంకము

పుట 31. విదూషకుఁడు వెఱ్ఱిబిచ్చగాని వేసము వేసికొని; ఆమోదకమల్లకము = మిఠాయి యుండలను దాచుకొనుపాత్రము (వత్సరాజు పట్టుబడెనను ధ్వని); దక్షిణామాషకంబులు = దక్షిణగా నిచ్చిన నాణెములు; అవలగ్నుఁడు = పిచ్చివాఁడు; నావెంటనైననురాడు—వచ్చుటలేదే యనియర్థము, చాపలము = చిలిపితనము; వరాహహస్తి = తోలుతిత్తి (కొలిమిలోనిది); రోహితకాత్యాయని = ఎఱ్ఱని కాంతిగల అసురసంహారక్రీడ చేయుటచే పార్వతి.

పుట 32. యుక్తవర్ణత = తగినరంగులనుపూయుట; రథ్యా + ఉదకము = వీధినీరు; పేటు = దెబ్బ.

పుట 33. ఇతరుల వస్తువులనాసించి పట్టువడకుము — ఈ మాటలను ఉన్మత్తునితో చెప్పుటవలన వత్సరాజును బట్టికొనిన మహాసేనుడు పిచ్చిపని చేసినాడని వ్యంగ్యము. ఉన్మత్తుడుకూడ యౌగంధరాయణుడు ఏర్పరచిన చారులలో నొకడగుటచే వ్యంగ్యమును దెలుపు పాట పాడుచున్నాడు.

ఈపాటి = ఇంతశక్తిగలవారు; వివిధరూపములతో — చారులు వత్సరాజు జాడల నరయుటకై మాఱువేసములు వేయుదురు; (ప్రత్యయమున = సహాయమున ఇవి యున్నవిగదా యను నమ్మకముతో)

పుట 34. ఐరావతముతో తన్ను పోల్చుకొనుటయు, ఇంద్రుడు కాళ్ళకు త్రాళ్లుగట్టి బంధించుకొని పోఁబడెననియు తెల్పుటచే, వత్సరాజు పట్టుబడిన విధమును, తాను వత్సరాజు ననుచరుఁడగుటయు మనకుఁ దెలియుచున్నవి.

ధారానిగళంబులగు—నీటిధారలనెడి గొలుసులుగలమెఱపులనెడి కొరడాలు—ఇంద్రునికి మేఘములు పరివారమని యభిప్రాయము.

బెడిదము = భయంకరమైనది; ఈహో మాత్రకుఁడు = కోరి నంతనే వచ్చినవాడు; శ్రమణకుడు = బౌద్ధభిక్షువు; ఏలదుఃఖించె దరు—ఇరువురుని చూచెను గనుక బహువచనము.

పుట 35. శ్రమణకుడు ధూ, ధూ యని ఉమ్మివేయుటలో యౌగంధరాయణుని యనుచరుడే యీ మాఱువేసమున మహా సేనుని నగరున ద్వారపాలకుడుగా ప్రవేశించి, రహస్యములు తెలిసి కొని, తన యనుచరులకు గూఢముగా దెల్పుట.

నేనెదివఱకు — ఈ శ్రమణకునిలో పూర్వమునకును ఇప్ప టికిని మార్పేమియు లేదు. తాను గుర్తించినాడన్నమాట.

కస్తూరికాఫేన పాండురము = ఉదయకాలపు మంచు, నుఱుగు వీనివలె తెల్లనైన; కల్లులడ్డువాలు—పులిపదార్థము వేసి పొంగించిన తియ్యనిరొట్టెలు; భయభయంబుగ = మిక్కిలి భయ ముతో; స్వస్తివాచనము—రాజునుగూర్చిన క్షేమవార్త వాకరి కొకరు దెల్పుకొనుట; ప్రతిగ్రహము = దానముపట్టుట; ఉపా యనము = కానుక.

పుట 36. శాటి = వస్త్రము; అగ్నిగృహము—యౌగంధరాయ ణాదులు హోమాదు లయిపోయిన తర్వాత ఎవరును లేని ఒక హోమశాలలో ప్రవేశింతురు. పిచ్చివాడు—యౌగంధరాయ ణుడు; విదూషకుడు—వసంతుడు, శ్రమణకుడు—రుమణ్వంతుడను మంత్రి; తల్యాపరిశ్రములరు — వత్సరాజును విడిపించుటకై ఒకే మాదిరిగా కష్టపడుచున్నవారు.

34 ప.) అడలు = భయము; భావి + అశుభములు = రాబోవుకష్టములు; గతస్మరణమందె = జరిగిపోయినవానిని తలంచు కొన్నప్పుడే సుఖము,

సంకట — కష్టసమయములలో రాత్రివేళ మఱింత భయం కరముగాను దీర్ఘమునుగాను నుండి ఎంత సేపటికిని గడవదు; పదాత్రి = ఇచ్చునది కలుగఁ జేయునది)

పుట 37. 35 ప.) అతి జాగరూకులై రహస్యములను బయట పెట్టక, ప్రజలయెడ ననురాగము లేక, దోషములుగల్గిన శత్రువులకు రాత్రి ప్రళయసమయమందలి రాత్రివంటిది. అనగా శత్రువులట్టివారైనచో, వారికి నాశము తప్పదనుట.

ఏమఱక = మఱువక.

36 ప. మహీజాని—మహి జాయగా గలవాడు రాజు (బహువ్రీహి; పటహజాలము = జేగంటలసమూహము; తిథిదేవపూజలన్ = పర్వదినములయందు ఆయాదేవతలనారాధించు; మానుగ = ఒప్పునట్లుగా (ఈ పద మిచ్చట సార్థకమాయని సందేహము; నమః + చలితంబులు = వంగినవుడు మ్రోగినవి. నిత్యదైవపూజచేయునపుడు మ్రోగు జేగంటలబహులు వత్సరాజున కిపుడు కాలి సంకెళ్ళ చప్పుడగుచున్నదని భావము.

వి) మంతనము = మంత్రణము (ప్ర) = ఆలోచన; నలాగిరి—మహాసేనుని మదపుటేనుగు; కట్టుచోటులు = కొట్టములు; మేతపట్టు = మేతమేయుచోటు; ఓషధీకైతవము = మందులనెడి మిషతో.

పుట 38. కర్తవ్యమూఢము = ఏమిచేయవలయునో తోచనిది; అనుకూలపవనానుసారముగా = గాలివాటముగా; ఆయత్తము = సిద్ధము; ప్రతిగజమదము—వేఱొకఏనుగుమదమును బసిపట్టినచో నీయేనుగునకు రోషము అధికమగును; వారణము = ఏనుగు; అల్పసాధనయుతము = కొద్దిపాటిపరికరములతో నేర్పాటుచేసినది. నగారా—పెద్దధ్వనిచేసి ఏనుగునకు మతిపోగొట్టుట; ఆధ్వనిచే—ఏనుగుమదించి ఊరిపై బడినదనువార్తవిని.

ప 37) తాత్పర్యము :

1) వెంబడింపలేక శత్రుసేనలు ఏనుగు వెనుకభాగమును కేవలము వెంబడించిన ట్లూహించుకోవలసినంతగా, నతివేగముగా వత్సరాజు నలాగిరిని తోలుకొనిపోవునని భావము.

(2) వింధ్యారణ్యమందలి సింహములు వత్సరాజుధాటికి గర్జనలు సేయ మొదలిడి, ఆ గర్జధ్వని ఇంకను పూర్తిగాకమునుపే వత్సరాజు వింధ్యాటవిని అంత త్వరగా దాటిపోవునని భావము.

(3) ఒక్కనాటిలోనే మహాసేనుని చెఱనుండి స్వనగరమును చేయుకొను నంతటి వేగముగా నలాగిరిని పరువెత్తించును.

ముత్తెఱగు = మూడు + తెఱగులు—త్రివిధముగా

వ్యాక. ద్విగువున కేకవచనంబు ప్రాయికంబుగా నగును.) ముత్తెఱగనియు రూపము, మూఁడుశబ్దమునకు, 'డు' వర్ణలోపము, దీర్ఘమునకు హ్రస్వమును, మీఁది హల్లునకు ద్విత్వమును వికల్పముగా నగును.

పుట 39. స్వార్థపరాయణత — రాజు స్వలాభపరుడై మన ప్రయత్నమునకు తోడ్పడడేమోయనిశంక. అవహితులము—శ్రద్ధ గలవారము; ధాత్రీ ద్వితీయయై - దాదితోడరాగా; కన్యాదర్శనంబు నిర్దోషంబు - పెండ్లికాని పడుచును పరాయివారు చూచినను తప్పులేదను నాచారము; + అవ + ఆవృతము = కప్పబడనిది (open); అందలము = పల్లకి; అవఘట్టనంబుచే - నీరుపోవు భూమిలోని రాతితూము పగిలి పోవుటచే దారియంతయు బురదయైనదని పోపీలు లేదనియు మూలాను సారముగా భావము.

మూ:- అవఘట్టిత ప్రణాలీప్రస్నృత సలిలవిషమం

యక్షిణి—గ్రామదేవత; అభ్యంతర బంధనము = లోపలి కారాగారము; రాగలీలలు — అనురాగమువల్లకల్గినవిలాసములు.

పుట 40. కష్టములు - రుమణ్వంతునిదృష్టికి రాజు వాసవదత్తను ప్రేమించుట తమ యెత్తులకు బంధాకర మగును.

వృద్ధులము - యౌగంధరాయణుడు రాజే చేష్టలుచేసిన నవి యన్నియు తమ లాభమునకే యగునట్లు మార్చుకొను చున్నాడు.

శత్రుజన + అపహాస్యంబు = విరోధి పక్షమువారికి పరిహాసింప దగినది. దేశకాలములు—శత్రుపట్టణము; ఉపాయముచే తప్పించుకొని పోవలసిన కాలము.

(38 ప.) కర...అవని – సొంతచేతులతో పఱచుకోబడిన చాపచే కప్పబడిన నేల. (నేలమీద చాపవేసికొని పరుండుస్థితి; సస్మరః = మన్మథునుకలవాడు (అనురక్తుడు); చరణ + ఉత్ + అంచిత + శృంఖలానవము = కాళ్ళకు తగిలించిన) పెద్ద సంకెలల ధ్వని రాజాయని హెచ్చరించునట్టి కాపలావారి సమూహము కారాగారమున నున్నారే కదా! కరము + ఆలించుచు = కాపలా వారి హెచ్చరింపు మాటలను వినుచు; శృంగార విషయములందు మనస్సుకలిగి చెదరని వారుండరని భావము బాధలలో నున్నపుడు.

పుట 41. వసంతకుడవు కదా – రాజు హితమును సదాకోరు నట్టివాడవు – ఇట్టి మాట పలుకదగునా యని ధ్వని.

(39 ప. విని...మాట – స్నేహితుల మాటలనే ఆధారము చేసికొన్నవాడు – (సుహృజ్జనము పాశ్రిత్య; యుక్తకాలము – ఏసమ యమున నేమి చేయవలయునో తెలియకున్నవాడు.

తా:- బాధలు పడుచున్న రాజును, మననే నమ్మికొన్న వానిని విడిచిపోవుట న్యాయము కాదు. ఈరూపములతోనే మసలి వార మగుదము. పని నెఱవేరువరకు నెంతకాలము పట్టిననుసరే; మాఱువేసములతోనే యుందము. అంతటి యదృష్టమే పట్టినచో మూలము (తత్ నను శ్లాఘ్యం) అది మెచ్చుకోదగినమాట యని భావము. శుభము కోరువాడు చెప్పవలసిన మాటయని యర్థము. లోక మెఱింగినచో – మాఱువేసములతోనుండి స్వామినివిడిపించి, ఎవరు విడిపించిరో లోకమునకు తెలిసినపుడు కదా మనకు ప్రతిష్ఠ యని లోకము మెప్పును వాంఛించు సేవకుడు పలుకుచున్నాడు.

మనకు లోకముతో పనేమి!—స్వామిభక్తిగల మనకు లోకము మెప్పుతో బనిలేదు. నిస్వార్థముగానే మన కర్తవ్యము నెఱవేర్పవలయును. ఈవాక్యము యౌగంధరాయణుని నిష్కామ త్వమును దెల్పుచున్నది.

ఉపక్రమించు = ప్రారంభించు; ఎప్పటి కింకదాని వేళ – విదూషకుని వేసములలోనున్న సేవకునికి ఓర్పుతక్కువ. ఎప్పటికి-

ఈసమాధానము యౌగంధరాయణుని తాల్మికి తార్కాణము.

40 ప.) గాండీవధారియగు నర్జునుడు శత్రుపరాజయము చేసి కృష్ణుని సోదరియగు సుభద్రను హరించి తీసికొని పోయెను. పద్మవల్లరి...వోలె – మదగజము తటాకమునుండి పద్మలతను పెల్లగించినట్లు – బుద్ధిమంతుడగు యౌగంధరాయణుడు తన పరివారము చేసిన సూచనకు తన అంగీకారమునుదెల్పి ప్రతిజ్ఞ చేయునట్టివాడు కాని అహంకారముతో వారి సలహాను తిరస్కరింప లేదు.

పుట 42. ఎల్లి = రేపు ఎల్లి + ఉండి = ఎల్లుండి – రేపుఆగి తర్వాత దినము అని అర్థము.

ప్రియమైన వీణను, ప్రియతరమైనరాజును, రాజునకు ప్రియతమమైన వాసవదత్తను, వీరందరిని కొంపోవుటకు నళాగిరీయనెడి ఏనుగును రాజధానికి జేర్తునని భావము. కాదు కాదు—మన సంఘములోని వ్యక్తులు వేఱువేఱుచోట్ల నున్నను మన ప్రయత్నము లన్నియు రాజును విడిపించుట యనెడి కార్యమునందేకోన్ముఖము కావలయును.

సంఘాతము = సమూహము; ఉన్మత్తుడు – లోకముకంటికి యౌగంధరాయణుడు పిచ్చివాడు.

ద్విపద— ప్రతిపంక్తికి 3 చంద్రగణములు, ఒక సూర్యగణము. 3 గణము మొదటి యక్షరము యతి మైత్రికి స్థానము. రెండేసి పాదములకు ప్రాసవలయును.

రాహువు మహాసేనుడనియు, దొంగతనముగా రాజునుపట్టెననియు, ప్రాణపదమగు రాజును విడిపింతుననియు ధ్వని.

అంగిలిక + చీల్చి – గొంతు పగులదీసి – రాహుకంఠము ఇదివరకే తెగియున్నది.

పొంగకు = సంతోషపడకు; గరువము + తేజి = మదించిన గుఱ్ఱము; గగ్గోలు = పెద్ద హడావుడి.

పుట 43. పిచ్చసాగింతు = పిచ్చిమాటలను మఱల లేదా, బిచ్చ – బిక్షము ప్రారంభింతును. చిట్టినాయనలార – అల్పబుద్ధి

గలవారాయని వ్యంగ్యగర్భముగా పల్కుట; బాజాఱు - ఇది హిందూస్తానీపదము. దీనిలో శకటరేఫ ఉండనక్కఱలేదు. ఈ వచనమంతయు ద్విపదలోని భావమే.

చ తు ర్థాం క ము

44. వేసారిపోవుట = బాధపడుట; భద్రవతి = ఏనుగుపేరు; కండిలశౌండికి = త్రావి మదించియున్న కల్లమ్మునది;

ఎవడు + ఓసి + ఈడు = 'ఈడు' గ్రామ్యశబ్దము

[ఉత్తమ మధ్యమ పురుషలందు, ఏకవచన బహువచనము లందు ఏను, ఏము, ఈవు, ఈరు అని రూపాంతరము లున్నవి. గాని, వీడునకు 'ఈడు' లేదు. వీరునకు 'ఈరు' లేదు.]

రాదారి—'రాహ్' అనగా హిందుస్తానీబాషలో 'దారి' యని యర్థము. 'రాదారి' నిజముగా పునరుక్తి. కాని తెనుగున వాడుచున్నాము.

మోయన పిలుత్తాడు - 'మో' (బోరు) అను ధ్వనితో పిలుచును. గ్రామ్యశబ్దములు పాత్రోచితముల నిగ్రహింపవలెను.

త్రాగిత్రాగి-ఎంత తాగినను తృప్తితీరదని ధ్వని.

జపాకుసుమము-'జపాపుష్పము'-ఎఱ్ఱనివి; యథా + ఉక్త + ఆకారము - పైని చెప్పిన ఆకారముతో. ప్రారంభమున హాస్యమునకై కల్లు వాని ప్రసంగము.

45. ఐతే + ఏమి-ఐతేమ్ - గ్రామ్యము; చూచిండు = చూచినాడు (తెలంగాణమున నీ మాండలికము గలదు.)

దన్నాలు—ధన్యులు; వోళ్లే = వారలే; శాతనె = చేతనే; కైపు = మత్తు;వొళ్లను = ఒడలంతయు; అట్టైనఇట్టైన = బ్రతికినను చచ్చినను; బోగాలు = భోగములు, సుఖములు; యింటూ = వినుచు; కంటూ = కనుచు; కట్టాలు = కష్టములు, ఎమలోకం = యమలోకము.

46. ఆమెబళ్లు + ఎఱుగదు—రాజు ప్రేమించి విరహతాపము చెందుచున్నడని ధ్వని-అల్లే రాజు విషయమును, ఈడ = ఇక్కడ; గోపించ + బద్దూ 'వలదు' యని ప్రతిమాలుకొనుట; అసంబద్ధ ప్రలాపము = పనికిమాలిన ప్రేలుడు; కుది = తాకట్టు (Mortgage) స్వాభావవినమ్ర = నైజముచే నెమ్మదిగలది; దండ = మెడలోని చంద్రవంకను బోలిన హారము మాలము 'క్షురప్రమాలా', Cresent necklet)

రాజకుమారి జలక్రీడకై బయలుదేరునపుడు (ఎవరేని రాజవంశమువారు కదలునపుడు) ఏనుగును అలంకరించుట ఆచారము కదా? గంటయేమిటికి - రాజవీథులలో తిరుగబోదు గనుక - అల్లే కొరడాయును అక్కఱలేదు.

47. మొదలు + అంట(క) + చెడకు - నీ వ్యాపారము మొదటికే మోసము తెచ్చుకొనకుము. త్రాగుము, త్రాగుము—తాగినవాడవుకనుకనే శత్రువగు వత్సరాజు శుభమును గోరుచున్నావనియర్థము - తగినట్టి తత్ + తత్ + ఉచితస్థానములు - ఆయా చోట్లు; సైగ = సంజ్ఞ ('సన్న' యని మఱియొకవికృతిరూపము) వల్లత్రాచులు 1 పగసాధించుటయందును, (2 పాముచెవులు లవారనియు ధ్వని.

48. ప్రభువు ఉప్పుపులును తినునట్టి భటుడు యుద్ధసమయములలో వెనుదీయరాదు. అట్లుచేసినవాడు నరకమునకు బోవును. యుద్ధమునకుపోవుటకు పూర్వము భటులకు హెచ్చరికగా, ప్రతిజ్ఞగా, చక్కని పాత్రను నీరుపోసి దర్భలచే పవిత్రముచేసి చేతికిత్తురు. అది చేతపుచ్చుకొనుట భటులకు సత్కారముగకూడ భావింపబడును. ఇది కౌటిల్యుడు అర్థశాస్త్రమున తేటపఱచినాడు. (X -3-68)

వ. 48. నిక్కలి పదనైనట్టియు, (స్వచ్ఛమయినట్టి) కావున మెఱయుచున్నట్టియు కత్తిధరించి, అంబరముల్ దాల్చి - మంత్రికి

వేషభూషలతో, పసిండికోడెము = బంగారుఅంచులు
౦చి, తళ్కుమించు...నాగ = ప్రకటితుడగు చంద్రు
ని కాంతియుగల మేఘమువలె.

రాతు = ఆశ్వికులు; బిట్టుగ = పూర్తిగా; సింధుర...
= ఏనుగుదంతముచే కొట్టబడిన చేయికలవాడై

గంధరాయణుని యుద్ధచాతుర్యము, పట్టుదల వర్ణితము.

క్షము రంగముపై చూపరాదు. ప్రక్కనున్నవారిచే
ర లెను. ఛీ = దుఃఖసూచకము; ప్రాకారతోరణం
ృము వత్సరాజు పరివారమే. కోటగోడలు, సింహా
త్రము మహాసేనుని నగరముఅని తెలియజేయు

జదారిక = రాజకుమారి; పొడమిన = కలిగిన;
చిత్రభ్రమ; ఖడ్గద్వితీయుడు = కత్తియేసాయముగా
ఔక్షౌహిణులు = బహుసంఖ్యగల సేన; ఆలంబు =
ంతావళము = ఏనుగు; ఖడ్గదోషము – కత్తిఎదుటి
ఉగలక శత్రువు ఏనుగుదంతమునకు తగిలి బ్రద్దలగుట
ఁదోషము = ప్రయత్నలోపము.

ారతోరణంబులులేని కౌశాంబి – ద్వారప్రాకారములే
; సేనావారమంతయు ఎక్కువగా వత్సరాజుచేసుమా
ు.

శయనీయము – పలకవలెనున్న కొయ్యమంచము

స్వామి కార్యము నెఱవేరు టచే(stretcher) దిగులు
త్రురాజునకు చిక్కితిని. నిష్కశత్రులు = భార్యలేని
ాప్తకాములు = సిద్ధించినకోరికగలవారు; దైవవినిపా
దృష్టము సంభవించుట; అపశ్చాత్తాపకరంబు =
చారింపవలసిన కారణములేనిది; సంచితధర్ములు =
సూడబెట్టుకొన్నవాడు; కాలధర్మంబు = మృత్యువు;

భార్యాపుత్రులు లేనివారు అడవినిజేరి సుఖింతురు. కార్యసిద్ధి యైన తదుపరి అదృష్టము విషమించినను భయములేదు. పుణ్యము చేసికొన్నవారు మరణమువచ్చినపుడు చింతింప నవసరములేదు.

50. ప. 46 సమంబుగ = ఒక్కమాటుగా, ఒక్కవిధముగ; నయము = నీతి (రాజ); నీతితో, బాణములతో కార్యమునుచేసి రెండువస్తువులకు సహభావమును మనోహరముగా వర్ణించినచో సహోక్తి యలంకారము. తనవారి అపకీర్తిని శత్రురాజుల సంపదలనుపోగొట్టి—ఇదియు సహోక్తి యలంకారమే. జయమును, వత్సభూపతిని, కీర్తినిగాంచుట—దీపకాలంకారము.

ప. 47 యౌగంధరాయణుడే మాటలతో మంత్రి కార్యనిర్వహణమందలి కష్టమును దెలుపుచున్నాడు. వరలెడు = కలిగిన; అవారిగ = ఎడతెగక; దుర్భర = భరింపరాని; తిరమగునో = చెదరకఉండునో; తదీప్సితము — ఆకోరిక; ధీరతలేమి = ధైర్యము లేకపోవుటచే; వెసన్ = శీఘ్రముగా.

ప. 48 పిచ్చివానికీ రూపము, పిచ్చివానికీ చేష్టలుతగునా యని ప్రజలు ఆశ్చర్యపడుదురని భావము. ఇది యెన్నటికిని జరుగబోదు. వత్సరాజును బట్టుకొనుట అసాధ్యమని, దురవస్థ పాలైనప్పుడుకూడ బుద్ధిమంతుడగు యౌగంధరాయణుడు పలుకుచున్నాడు.

ప. 49. భద్రవతీత్వరన్ = భద్రవతి వేగముగా పరుగెత్తుటచే కల్లంగడిలో తాకట్టుపెట్టించుకొనుట యౌగంధరాయణుని ఎత్తుగడయే) దుస్సంధులు = దుర్మార్గులు; దవ్వుగా = దూరముగా (వెనుకపడునట్లు) త్రుటిన్ = క్షణకాలములో; యోజనము = ఆమడ (నాల్గుక్రోసులు) గమించు = పోవు; బంధురకీర్తి = చక్కని కీర్తిగలవాడు.

51. స్వస్థచిత్తముతో—మత్తుమందులచేత నళాగిరి మతి తప్పి యున్నది; శిక్ష = అభ్యాసము (Training) విరించి = బ్రహ్మ; ఆయుధీయులు = ఆయుధములుకలవారు; పరిహాస్యము = నవ్వదగినది.

ప. 51. జాగ్రతపడవలసినపుడువత్సరాజును బంధించి కొంపకు నిష్పంటించుకొనిరి. రత్నమేగిన పెట్టి — పట్టవలసినవాడు తప్పించుకొనిపోయిన కారాగారము.

ప. 52. కోపముతోనే బల్కిన గరువంపుమాటలు వాని మనస్సును ఎంతో కష్టబెట్టినవి. నాఎత్తునకు పైయెత్తు నడపుటకు సామర్థ్యము లేనివాడాతడు.

52. రాజనీతియందు చెప్పబడిన వాక్యములను సూక్ష్మదృష్టితో చూడనివాడు; విజయినః = జయించిననన్ను. ప్రతిక్రియా విరతిః = మాటెత్తులేని సమయమున.

ప. 53. పూర్వమే తనపని మోసముచే సాధించి, చూడ శక్యముకానివాడై మాఱువేసము ధరించుటచేనని కూడ ధ్వని) రాజుకొఱకు కష్టములుపడి, కాలముతప్పివచ్చిన యీ సమయమున నీ మహానుభావుడగు యౌగంధరాయణుడుమాత్రమందే కట్టువడి, త్రొక్కినపుడు తలమాత్రమెత్తు పామువలె నున్నాడు. అట్టివాని నేమని నిందింతును.

ప. 54. కపటనీలహస్తి — మోసముకొఱకయిన నల్లని ఏనుగు; తద్విరోధము = ఆ (వంచనయనెడి శత్రుభావము; ఎవా = ఏవో నిందావాక్యములు; నాకు = నాకోసము.

ఏక + అక్షర + ఆత్మికము = ఒకేఅక్షరము 'ఓ' అను) గలది; స్వరగాంభీర్యము = గంభీరమైన కంఠధ్వని - మహాత్ముల లక్షణము.

53. అశరీరంబులగు నక్షరములు — యౌగంధరాయణు డనుపేరేగాని వ్యక్తినిజూడలేదు.

ప. 55. వైర, సద్వ్రత + ఏక, నిష్ఠ = శత్రుత్వమును సాధించుటయనెడి వ్రతమునందె పూనికిగల తండ్రియగు ద్రోణుని పరాభవించిన ధృష్టద్యుమ్నుని కూలిచి తృప్తిసెంది శాంతపడిన అశ్వత్థామువలె; గజవ్యాజంబున = మదించినఏనుగును వశపఱచు

కొనుటకు ఒక్క వత్సరాజే సమర్థుడని చెప్పి చెఱనుండి విడుపు పొంది, మోసముచేయుటచేత.

ప. 56. వరనాగము = శ్రేష్ఠమగుగజము; చెఱన్ = కారాగారమున; చేయి + దిండు = చేదిండు—(తలక్రింద చేయిపెట్టుకొని శయనించుట); రిత్తనేల = వట్టినేల; సెజ్జన్ + ఒనర్పించుటల్ = ప్రక్కగావించుట; మఱిన్యాయ్యంబులు = ఆవియన్నియు న్యాయమైనపనులా; త్వత్ + కృతంబు + అనుకరింపక = మీరు చేసినప్రకారమే మేమును చేసితిమి.

ఆత్మజ = కూతురు; అదత్త + అపహారగము = ఇవ్వని దానిని దొంగిలించుట; చోరవర్తనము = దొంగనడవడి.

ప. 57. భరతవంశమునబుట్టి వత్సరాజ్యమున కధిపతి యగు మహారాజు లేత వయసులోనున్న అందమైన రాకొమరితను మోహించి, వరించి, భార్యగా జేసికొన్నతర్వాతనే శిష్యురాలినిగా జేసికొనెను.

బంధమోచనసత్కారము...సమంజసమా — చెఱనుండి విడిచినపుడు కృతజ్ఞుడై యుండవలెను గాని, కూతు నపహరించుట తగునాయని వేఱొక్క దోష మారోపించుచున్నాడు.

54 (ప. 58.) నళాగిరి గజ శాస్త్రమును దెలిసినవారికే లొంగును. కావున నది మా వత్సరాజు ఆజ్ఞప్రకారము వర్తించును. అందుచే తన్ను దారకట్టించుకొనుటకును (స్నేహితుల ప్రాణములను కాపాడుటకును) మా రాజును మీ రాజు విడిచిపెట్టెను.

రాజ్యతంత్రజ్ఞుడవయ్యుక — బంధమునయున్న శత్రురాజు సంహారింపబడవచ్చునని తెలిసికూడ; సత్కృతుండు — గౌరవింపబడినవాడు; శరీరమంటలేదు—అపకారము చేయలేదు.

ప. 59. లోకములో నెక్కడయినను సేనుగు నెక్కి . . . డాను గ్రహింతురు—అట్లే రాజునకు శిక్ష విధించినచో శత్రువు నెట్లు వశపఱచుకొనుట? జయము గొనుట?

ప. 60. తక్కు + పనులు = మిగిలినపనులు; పెద్దగ్రామానే పడగొట్టిన వానికి మహాసేనునే మోసగించి, వత్సరాజును విడిపించినవానికి భరతరోహకాదులను ఓడించుట యేపాటి పని?

55. కినుక = కోపము; భృంగారము = సారాయపాత్రము (Chalice) దండ్యుఁడు = దండింపఁదగినవాడు; సౌధ + అగ్రసీమ = మేడ పై భాగమున; కురరి = కుందేటిపిల్ల; అనుకరించె = పోలును; శోక + అతిరేకము = దుఃఖాతిశయము; సంతప్తస్వాంత = సంతాపముచెందిన మనస్సుకలది.

56. ఇతఃపూర్వము = ఇంతకుముందే; నిర్వృత్తము = జరిగినది; ఫలకస్థితులు = చిత్రఫలకముపైనున్న (బొమ్మలోనున్న)

ప. 63. (సంతోషమును కప్పిపుచ్చుచు) ముఖములు కన్నీటిచే ఆవరింపబడి యుండగా, హఠాత్తుగా మంగళద్రవ్యములఁ గూర్చి, వివాహమంగళవిధులు స్త్రీలు ఆచరించుచున్నారు.

వ్యసనము = దుఃఖము; పరచక్రము = శత్రుసమూహము; చతుర్ + వార్ధిసహితమహీతలంబు = నాల్గుసముద్రములతో కూడిన (చుట్టబడిన భూమండలము)

ANNOTATIONS

ససందర్భము వ్యాఖ్యానించునది

ప్రథమాంకము

పుట

1. వత్సరాజాభిధానుఁడ వార్యశక్తిరాజితుండగు యౌగంధరాయణుండు.

1. బంధుకులంబున నేదోయస్వస్థత వాటిల్లినట్లు నేఁడుకలఁగంటిని

3. బలమెంతయున్న ననురాగము లేనియెడల గళత్రమూ.

ప్రథమాంకము

1. వత్సరాజాభిధానుఁడ వార్యశక్తి రాజితుండగు యౌగంధరాయణుండు. (పుట 1)

ఈపంక్తులు నాంది యనంతరము సూత్రధారుడు ప్రస్తావించినవి. ఇది కుమారస్వామిని గూర్చిన స్తోత్రమును దెల్పుచు, నాటకమునవచ్చు పాత్రలను గూడ సూచించుచున్నది.

కుమారస్వామి పరముగా శివకుమారుడు, కుమారరాజు, శక్తిసమన్వితుడు మీకు శుభములు కలుగుజేయునని యర్థము. కథాపరముగా వత్సరాజును, మహాశక్తివంతుడగు యౌగంధరాయణమంత్రియు మీకు శుభముల నిచ్చుగాక యని యర్థము. వేరే నాందీపద్యముకాక దేవతాస్తుతి పరమగు నీపద్యమును జదువుట యీ నాటకములోని విశేషము.

2. బంధుకులంబున నేదోయస్వస్తతవాటిల్లినట్లు నేఁడు కలఁగంటిని. (పుట 1)

సూత్రధారుడు నటిని పాట పాడుమని చెప్పినపుడు నటి యీ విధముగా సమాధానించినది.

తన చుట్టాల కెవరికో జబ్బు చేసినట్లు తనకు కలవచ్చినదనియు, దానినిగూర్చి విచారించుచుంటి ననియు నామెయనెను.

ప్రస్తావనలోని యీవాక్యము వత్సరాజు శత్రువులకు జిక్కునని కథావస్తువును ధ్వనించుచున్నది.

3. బలమెంతయున్న ననురాగము లేనియెడఁ గళత్రమా. (పుట 3)

మహాసేనుడు మోసముచేసి వత్సరాజును బంధించెను. యుద్ధముచేసి జయింపలేదు. బుద్ధిమంతుడగు యౌగంధరాయణు డీవిషయమునుబట్టి యీవిధముగా నూహించుచున్నాడు.

మహాసేనునకు ఎంతో సేనగలదు. అయినను వారు తమ రాజునకు ప్రాణము నిచ్చువారు కారు. అందుచే ఎంత సేనయున్నను అది రాజభక్తి లేనిదగుచో 'అబలమే' యగును. స్త్రీయగు భార్య శారీరకముగా యుద్ధమునకు ఎట్లు సాయపడ లేదో అట్లే రాజభక్తిలేని సేనయు నని భావము.

4. జాగరూకునికంటెను విధియే బలవత్తరము. (పేజీ 6)

హంసకు డనువాడువచ్చి వత్సరాజు పట్టుబడిన విధమంతయు యౌగంధరాయణున కెఱిగించు చుండెను. వాని నోటివెంట మాట వచ్చీ రాకమునుపే యౌగంధరాయణుడు సంభావ్య విషయము చెప్పివేయుచుండగా హంసకుడిట్టి మేధాశాలియగు మంత్రి యున్నను, ఇట్టి యనర్థ ముప్పతిల్లిన దనును. దానికి మంత్రి చెప్పిన సమాధాన మిది.

ఎంత మెలకువతోఁ బురుషుఁడు ప్రవర్తించినను కానున్నది కాకమానదు. దైవ నిర్దేశము జరిగి తీరును.

ఈ వాక్యము వలన యౌగంధరాయణుని దైవవిశ్వాసము, వినయమునను విషయములు తేటపడుచున్నవి.

5. కాని రక్షణకశక్యంబు లగుటంజేసి దేశాంతరంబులు సన్నిహితానర్థంబులై యుండును. (పేజీ 7)

మంత్రితో హంసకుడు వత్సరాజు పట్టుబడిన విధముఁ జెప్పు సందర్భమునందలి విషయమిది. రుమణ్వంతుడను నమాత్యుడు వత్సరాజును వారించినాడట. "పరాయిదేశమున నున్న రాజునకు సరియగు రక్షయుండదు. కావున నెవరే నేదే నపకారము తలపెట్ట వచ్చును" అని నివేదించుచు వత్సరాజు ఒంటరిగా పోవుటను వారించినా డమాత్యుడు.

6. మాసంతాపాకృతియని నుడువుము. (పేజీ 8)

మహాసేనుడు వత్సరాజేనుగు వేటయం దభిలాష గలవాడని మాయఏనుగు నొకదానిని కల్పించి అందు సైనికులను దాగుకో బెట్టి, వత్సరాజు నాకర్షించి పట్టించెను. అట్టి యేనుగునుగూర్చి హంసకుడు మంత్రియగు యౌగంధరాయణునితో నది అలౌకికమగు ఏనుగనియు దానికి నాలుగు దంతములు కలవనియు జెప్పెను. అంత అది 'దివ్యవారణ ప్రతికృతి' కాదనియు తమ సంతాపావే ఆకారము ధరించి ఏన్గు రూపమున వచ్చినదో యనియు మంత్రి

ఉత్ప్రేక్షించు చున్నాడు. వత్సరాజును బంధించుటకు కారణమైన యా యేనుగు మంత్రి కంతటి ఉద్వేగము కలిగించినది. ఎంతటి స్వామిభక్తి కలవాడు మంత్రి!

7. తగిలించిరే మహా కఠినమతులు కంకణంబుల నిడుచోట సంకెలలను. (పేజీ 10)

వత్సరాజునుపట్టి సంకెలలతో బంధించిరనువార్త హంసకుని వలన విని యౌగంధరాయణుడు నిట్టూర్చు చున్నాడు. "రాజ భూషణములగు కంకణాదులు ధరింపవలసిన చేతులు సంకెళ్ళలో తగుల్కొన్నవా, ఎట్టి క్రూరకార్యము నొనరించిరి మహాసేన సైనికులు" అని మంత్రి తన దుఃఖమును ప్రకటించు చున్నాడు.

8. పాలితంబయి పుడమి తన్నేలు ధరణిపాలుఁ బాలింపుచుండు నాపదల యందు. (పేజీ 11)

వత్సరాజును పట్టి బంధించుటయే కాక మహాసేనుని సైనికు డొకడు చంపనుగూడబోయెను. కాని రక్తపుబురద నేలమీద కాళ్లు తడబడి వానికత్తికి వాడే బలియయ్యెను. ఈ మాట విన్న యౌగంధరాయణుడు సురక్షితమగు పుడమియే వత్సరాజును రక్షించినదని తన దైవవిశ్వాసమును ధర్మమందలి నమ్మకయును ప్రకటితము చేయుచున్నాడు.

9. దురవస్థ శత్రుసేనియు మిత్రకార్యంబునకుఁ బురికొల్పునుగదా! (పే.11)

మహాసేనుని సైనికులు వత్సరాజును పరాభవింపుచుండగా శాలంకాయనుడను మహాసేనామాత్యుడు మూర్ఛదేరి వత్సరాజునకు నమస్కరించి రాజునకిట్టి అమర్యాద జరుగరాదని బంధనము లూడదీయించెను. అట్టివాని బుద్ధి వైభవమును మెచ్చుకొనుచు యౌగంధరాయణుడీ విధముగా బలుకుచున్నాడు.

పురుషుడు హీనస్థితిలో నున్నపుడు శత్రువునకు సయితము గుండెకరిగి మిత్రునట్లు ఆచరింప బుద్ధిపుట్టునుకదా యని భావము.

10. స్నేహదుర్బలంబగు మాతృహృదయం బెట్లైని రక్షింపవలయును. (పే. 13)

విజయయను ప్రతీహారిద్వారా యౌగంధరాయణుడు వత్సరాజు పట్టుబడినవార్తను రాజమాత కందజేయునపుడు విజయకు హెచ్చరికగా పలికినమాట యిది.

పుత్రప్రేమచే నిండిన తల్లిగుండె అతి సుకుమారముగా నుండును. ఒక్కమాటుగా వత్సరాజు బంధనవిషయమును దెల్పి రాజమాతకు పాటు కూర్పకుండ జాగ్రత్తగా ప్రవర్తింపుము అని భావము.

11. ఈశోకంబగుంబో మంత్రుల ప్రాకట సామర్థ్యహైన్యపర వర్ణనముగా. (పేజీ 15)

వత్సరాజు పట్టువడిన వార్తవిని అంతఃపురస్త్రీ లేడ్తురు. అది విని యౌగంధరాయణు డిట్లనుకొనుచున్నాడు.

ఈ ఏడ్పున కర్థము స్త్రీల దుఃఖమేయైనను ఇందుమూలమున మంత్రులు చేతకానివారన్న విషయము అభిమానము గలవానికి గోచరించును. ఇంత గొప్ప మంత్రులుండియు రాజును రక్షించలేక పోయిరని ధ్వనించుటను గుర్తించి యౌగంధరాయణుడు తన కర్తవ్యమును సూక్ష్మబుద్ధితో నిరూపించుచున్నాడు.

12. కాదసాధ్యముత్సాహుల కేదికూడ. (పేజీ 18)

వత్సరాజును విడిపింప వలయునను ప్రతిజ్ఞచేసి యౌగంధరాయణుడు ప్రయత్నమున కుత్సాహము తోడుపడినచో ఎట్టి పనియైని సాధ్యమగునని పల్కుచున్నాడు. కట్టెలు రాయిగా నిప్పు పుట్టునట్లును, భూమిని త్రవ్వగా నీరు పుట్టునట్లును సాధనమున పనులు సమకూరు ధరలోన నన్న లోకోక్తి ననుసరించి యీ వాక్యము మంత్రి మనోనిశ్చయమును దెల్పుచున్నది.

ద్వితీయాంకము

13. కన్యాదాన విషయంబున దైవమే సమర్థంబు. (పేజీ 19)

మహాసేనుడు తన కూతురగు వాసవదత్తకు వివాహము చేయగోరినవాడై ఎందరో రాజులవద్దనుండివచ్చు దూతలతో

మాట్లాడుచున్నను, ఏదేనొక నిశ్చయమునకు. వచ్చుటలేదు. ఈ విషయమును గూర్చి తలపోయుచు కాంచుకేయు డిట్లనుకొను చున్నాడు. పురుషకార మెంతయున్నను, దైవ మేర్పరచినవాడే వాసవదత్తకు వరుడు కాగలడని భావము.

14. తక్కు వైభవములమాట దానిదాని ప్రాక్కృతంబగు సుకృతంబుఁ బట్టి యుండు. (పేజీ 21.)

మహాసేనుడు కాంచుకేయునితో వాసవదత్తకు తగినవరుని గురించి మాట్లాడుచుండును. అనేకసద్గుణము లేయొక్కనియందుం డునో యట్టివాడు రాజునకిష్టము. సద్గుణములుగల వరుని వెదకి పెండ్లిచేయుటయే తండ్రి చేయగలడుగాని, తదుపరి కూతురుభాగ్య మామె పూర్వపుణ్యమునుబట్టి యుండునని దెల్పుచున్నాడు.

15. ఏమీ వాసవదత్తకు గాంధర్వమున నభిలాష జనించినదా? (పేజీ 22)

దేవివలన మహాసేనుడు కూతురు సంగీతము నేర్చుకొనుటకై పోయియున్నదని తెలిసికొని యిట్లనుచున్నాడు. తన కుమారులు సంగీత విద్యయందభిరుచి లేనివారగుటయు కూతురగు వాసవదత్త కభిలాష గాంధర్వవిద్య (సంగీతము) నందు కలుగుటయు రాజునకు సంతోషదాయకము. ఈ వాక్యమునకు అర్థాంతరము కలదు. అనుకోకుండ రాజీ విషయమును చదువరులకు స్ఫురింపజేయు చున్నాడు. మున్ముందు వత్సరాజునుజూచి వాసవదత్త మోహిం చునుగదా! గాంధర్వపరిణయమును వారిరువురకు జరుగునని మన మూహింపవలసి యున్నది. కవి చమత్కారముగా దీనిని సూచిం చినాడు.

16. భర్తయే వీణను నేర్పునులెమ్ము. (పేజీ 23)

దేవివచ్చి మహాసేనునితో వాసవదత్తకు వీణను నేర్పుటకు వేరే యాచార్యుడు కావలయునని దెల్పును. అంతట రాజిట్లనును.

కొలది కాలములోనే వాసవదత్తకు వివాహమగును కదా! వేఱే యాచార్యుని యవసరములేకుండ కాబోవుభర్తయే వీణ

నేర్పును లెమ్మని మాటవరుసగా నన్నాడు. కాని చదువరి ఇందలి చమత్కారమును గుర్తించును. కాఁబోవు భర్త వత్సరాజు వీణాగాన విశారదుడు. ఆయనకు వాసవదత్త సంగీతవిద్యలో శిష్యురాలగును. భాస డిట్టి చమత్కారము లనేకములు చూపినాడు.

17. అట్లైని యౌగంధరాయణుడు కాలధర్మమొందెనా ? (పుట 25)

కాంచుకీయుడు వచ్చి మహాసేనునితో వత్సరాజు పట్టుబడిన సంగతి నిశ్చయముగా దెల్పును. రాజాశ్చర్యపడి మంత్రి యౌగంధరాయణుడు బ్రతికియుండగా వత్సరాజున కిట్టి యవస్థ కలుగుట అసంభవమను నమ్మకముతో నిట్లు పలుకుచున్నాడు.

యౌగంధరాయణు డేదేని కారణమువలన మరణించి యుండవలయును. లేనిచో వత్సరాజు పట్టుబడుట యబద్ధమని భావము. శత్రువులకు సైతము యౌగంధరాయణునిఁ గూర్చి యిట్టి యభిప్రాయమున్నది.

18. నేఁడుగదా మహాసేనుండనైతిని. (పుట 26)

మహాసేనుడు కాంచుకీయునివలన వత్సరాజు నిశ్చయముగ పట్టుబడెనని విని, నమ్మిక కుదిరి ఇఁక తానును సామంతులును నిర్భయముగా నుండవచ్చునని పలుకుచున్నాడు. వత్సరాజంతటివాడు పట్టుబడిన తర్వాత మహాసేనుడను పేరు సార్థకమైనట్లుగా భావించుకొనుచున్నాడు. చిక్కరాని శత్రువు చిక్కినపుడు గదా సేన గొప్పదియగుట. మహాసేనుడను పదమునకు వ్యుత్పత్తి గొప్ప సేన కలవాడని.

19. ఈఁత తేగుణంబుచే దోషియయ్యెను ? (పుట 26)

వత్సరాజెప్పుడును మహాసేనునివద్దకు వాసవదత్తను వివాహమాడదలచి దూతనైనను బంపలేదు. మహాసేనుడు దేవితో వత్సరాజెంతో గర్వియని పలుకుచున్నాడు. ఆతని వంశము, సంగీత విద్య, రూపము, పౌరుల యనురాగము నాతనికి గర్వకారణము

లట. దేవికివన్నియు వరునకు తగిన గుణంబులే యనిపించినవి. ఇట్టి గుణములున్న వత్సరాజు దోషి కాడని దేవి యనుచున్నది.

20. ఇతరుల వస్తువుల నాసించి పట్టుపడకుము. (పేజీ 33)

వత్సరాజును విడిపింపవలెనని మారు వేసములతో యౌగంధరాయణుడును వాని యనుచరులును మహాసేనుని పట్టణములో దిరుగుచుందురు. వారి మాటలలో అర్థాంతరము మనకు స్ఫురింప జేయుట కవి ఉద్దేశ్యము. ఈ వాక్యము వత్సరాజు వయస్యుడగు వసంతుడు విదూషక వేషము ధరించి పలికినది. ఉన్మత్తుడు యౌగంధరాయణుడు తన లడ్డూలను అపహరించినట్లును, అందులకు వానికి శిక్షకలుగుననియు పైయర్థము. ఆశపడి వత్సరాజును బట్టిన మహాసేనునకు తగినశిక్ష పరాభవము నగునని వేరేయర్థము.

21. వివిధరూపములతో విలసిల్లు నివియె. (పేజీ 33)

పిచ్చివాని వేషమునన్న యౌగంధరాయణుడు తన వెఱ్ఱి పాటలలో విదూషకుని లడ్డూలు రకరకముల రూపములు ధరించి వానిని రక్షింపగలవని యర్థములేనివాక్యమును బలుకుచున్నాడు. తన కనుచరులైన సేవకులు మారు వేసములధరించి వత్సరాజును విడిపింప సాయపడగలరని అంతరార్థము.

22. ఇంద్రుడు పాదపాశికులచే బంధింపబడినాడట. (పేజీ 34)

ఇవి ఉన్మత్త వేషములోనున్న యౌగంధరాయణుని పలుకులు. అర్థాంతర సూచకములు. తానొక యైరావత గజమట. దేవరాజగు నింద్రుడు తనపై నెక్కినచో నాయనను మోచికొని పోగలడట. కాని ఇంద్రుడు ఏనుగుకాళ్ళకు గొలుసులు తగిలించు సేవకులచే బంధింపబడినాడట. అందుచే తానను కొన్న పనికి విఘ్నము కలుగుచున్నదట.

ఇందలి యర్థాంతరము శత్రువులచే బంధింపబడియున్న వత్సరాజును తాను విడిపింతుననుట. ఇంద్రునితో సమానునిగా వత్సరాజునుగూర్చి చెప్పుటలో యౌగంధరాయణుని స్వామిభక్తియు,

పాదపాశికులతో శత్రుసేనను బోల్చుటచే వారి నీచత్వమును స్ఫురించుచున్నవి.

23. సంకట సమయంబులందు రాత్రియే యనర్థపరంపరాప్రదాత్రి. (పేజీ 36)

మారువేసములతో శత్రుపట్టణమందు, ఆపదలనడుమ చరించుచున్న యౌగంధరాయణుడును, రుమణ్వంతుడు నిట్లనుకొనుచున్నారు. రాత్రిగడచిన పగలెట్లు గడచునాయని, పగలెట్లో వెళ్ళముచ్చిన రాత్రిగడచుట యెట్లాయనియు వారిబాధ. అప్పుడు రుమణ్వంతు డిట్లనుచున్నాడు.

కాలమునందు రేవగళ్ళు సమభాగములయ్యును ఆపదలలో నున్నవారికి రాత్రి కష్టదాయకమని భావము. తమకేమి, శత్రువులకేమి, ఇదితథ్యమని యాతడనును.

24. కష్టము లెప్పుడును గట్టలు కట్టుకొనికదా వచ్చును. (పేజీ 40)

మారువేసమునన్న వసంతక యౌగంధరాయణులు వత్స రాజు కారాగార స్థితినిగూర్చి తలపోయుచుండిరి. వార్తలు తెచ్చి వసంతకు డిట్లనును. రాకుమారి వాసవదత్త పల్లకి వత్సరాజున కారాగారము నెదుట నాగినపుడు వారు పరస్పరము చూచుకొ రనియు, వత్సరాజున కామెయెడల ననురాగము గలవాడగుటచే తాము మహాసేనునోడించి, వత్సరాజును విడిపించుట యనెడి కార్యము విఫలమగుననియు దెల్పెను.

వత్సరాజు బంధింపబడుట యొకకష్టము. వాసవదత్త యెడ నాతడనురక్తుడగుట రెండవకష్టము. అందుచే కష్టములు కూడు కొని వచ్చినట్లు. ఈ రెండింటిని సమన్వయించి యౌగంధరాయణుని యుక్తి ప్రవర్తింపవలయును. అట్లే జరుగునని ముందు మనకు తెలియగలదు.

25. ఈ వేసములతోనే మనము వృద్ధులము గావలయును. [పేజీ 40]

వాసవదత్త యెడల ననురాగముగల రాజు తమ ప్రయత్నములకు విరుద్ధముగా ప్రవర్తించుచున్న వాడగుటచే తామ[illegible]యు

త్నము విరమింతమన్న వసంతుని మాటను యౌగంధరాయణుడు వారించును. రాజును విడువదగదని గట్టిగా జెప్పును. అందులకు విదూషకుడగు వసంతకు డంగీకరించి తమకు ముసలితనము వచ్చు వరకు నైనసరే మారు వేసములతోనే యుండి వత్సరాజును విడిపించు ప్రయత్నము మానరాదని ప్రతిజ్ఞ చేసినట్లుగా చెప్పును.

26. బంగారు మాచందురుఁ బట్టఁజూచెదవే,
దొంగరాహువ! నీకు దొరకనిచ్చెదనె? (పేజీ 42)

తనవారితో సంప్రదింపులై పిచ్చివాని వేషముననున్న యౌగంధరాయణు డనుచున్నాడు. పిచ్చివాని మాటలలో పైకి లోకోత్తరవస్తువులు వాచ్యములయినను, అంతరార్థము కథకు సంబంధించినదేయని గ్రహింపవలయు. తమరాజు చంద్రునివంటి వాడు. మోసగించి యాతనిబట్టిన మహాసేనుడు రాహుగ్రహము. తాత్కాలికముగా రాహుగ్రహమునకు జిక్కినచంద్రుడు ఎట్లు తర్వాత విడుపొందునో అట్లే వత్సరాజును విడువడుట నిశ్చయమని యౌగంధరాయణుఁ డనుచున్నాడు.

చతుర్థాంకము

27. ఇది ప్రాకార తోరణంబులులేని కౌశాంబియేసుమా! (పేజీ 49)

యౌగంధరాయణుని యుక్తిమహిమవలన మహాసేన నగరమును కౌశాంబియం దెచ్చుటజూచినను వత్సరాజు సేవకులే. వాని సేనయే. ఇదిగని యాతనియత్నములు భగ్నము కావింపవలెనని మహాసేనుని సేవకులిద్దరు తమలో తమ్ము హెచ్చరిక చేసికొనుచున్నారు. ఇది పేరునకు మననగరము. చుట్టుగోడ బహిఃద్వారము మనవియే కాని యందలి జనములుమాత్రము వత్సరాజు సేవకులని భావము.

28. అపశ్చాత్తాపకరంబుగదా సంచితకర్మలకుఁ గాలధర్మంబు. (పేజీ 49)

శత్రువుల చేతినుండి వత్సరాజును విడిపించియు యౌగంధరాయణుడు దానుమాత్రము శత్రువులచేతఁ జిక్కినాడు. తన

ధర్మమును దాను నిర్వర్తించితి ననియు, ఇఁక తనకు మరణము సంభవించినను చింతింప నవసరము లేదనియు మంత్రి తనలో దా ననుకొనుచున్నాడు. రాజును విడిపించుట యనెడిది తన ధర్మము. శత్రువు తన్ను సంహరించునను నూహ తన్నిక బాధింపదు.

29. రత్నమేగిన పెట్టెకి రక్షయేల? (పేజీ 51)

మహాసేన మంత్రియగు భరతరోహకుని యాజ్ఞవలన భటుడు యౌగంధరాయణుని దెచ్చి ఆయుధపాణులగు వారిచే రక్షింపబడు కారాగారమున నుంచినపుడు యౌగంధరాయణు డీ మాటలనును. రత్నము పోయినతర్వాత పెట్టెను రక్షింపబూనినట్లు, వత్సరాజు తప్పించుకొనిపోయిన పిదప కారాగారమునకు రక్షయేల యని మంత్రి యాక్షేపణము.

30. త్వత్కృతం బనుకరింపఁగ మావి యన్యాయములే. (పేజీ 53)

చేతజిక్కిన యౌగంధరాయణుని మోసముచే వత్సరాజున విడిపించుటయు నొక శౌర్యమేనా యన భరతరోహకు డధిక్షేపింపగా యౌగంధరాయణు డిట్లనుచున్నాడు. ఏనుగువేట యను మిషచే దొంగ ఏనుగుచే వత్సరాజును మీరు పట్టగా, మదవు టేన్గును వశబరచుకొన గలవాడు వత్సరాజని మేమాయనను విడిపించితిమి. మీరు చేసినపనియే మేమును జేసితిమి. ఇది అన్యాయ మెట్లగును?

31. కరివరముపైకి నెక్కకే కరణి ధరణి
వైజయంతిని గొనుటకు దలను పడును? (పేజీ 54)

భరతలోహకుని పోటుమాటలకు సమాధాన మొసంగుచు యౌగంధరాయణు డనుచున్నాడు.

ఏన్గుపై నెక్కి శత్రు జయమును సాధించినవాడు మా రాజు. ఇది లోకసామాన్యమే కదా!

వైజయంతిని గొనుటయనగా జెండాను వశపఱచుకొనుట. జయము సాధించుటయని యర్థము.

32. పెల్లగించితి మొదలంట పెద్దమ్రాను
చిన్నకొమ్మలఁ దునుమ శేచిక్కులుండెఁ? (పేజీ 58)

ప్రాణములు దక్కవు సుమా యని భరత రోహకుడు యౌగంధరాయణుని బెదరించగా యౌగంధరాయణు డిట్లను చున్నాడు.

నాయంతటి వానిని బంధించుటయే సాధ్యమైనపుడు ఇతర కార్యక్రమ మొక లెక్కలోనిదా? చంపుట అతి సులభము అని భావము.

ఈ దృష్టాంతమున కవి యౌగంధరాయణుని పెనుమ్రానుతో నుపమించినాడు.

33. దండ్యునకు వలదు సత్కారమన్న. (పేజీ 55)

కాంచుకీయుడు వచ్చి భరతరోహకునితో రహస్యముగా నేదో చెప్పగా నాతడు యౌగంధరాయణునకు త్రాగుటకు భృంగార మొసగును. అదిచూచి యౌగంధరాయణు డిట్లనును.

మీరు నన్ను దండింపఁ దలచుకొన్నారు. కాని మీరీ భృంగారమును నాకిచ్చి గౌరవము చూపుచున్నారు. దండింతురని మనసులో నాకున్నపుడు మీరు చేయు గౌరవము నాకు రుచింపదు. చచ్చినచావుగా నుండును. దండింపఁదగినవానిని సత్కరించుట చంపుటవంటిదే. కావున మీగౌరవము నాకు వలదని తిరస్కరించు చున్నాడు.

పాత్రల గుణశీలాదికము

యౌగంధరాయణుడు

యౌగంధరాయణుడే మన నాటకమున ప్రధానపాత్ర. అతని పేరటనే యీ నాటకము, అతని ప్రతిజ్ఞలు, అవి నెరవేరుటయే కథాభాగము. అతని శీలమును, నేర్పును, మహో

మేధావిత్వమును వెలయించుటకే యీ నాటకమును భాసుడు లిఖించినది.

యౌగంధరాయణుడు మూర్తీభవించిన స్వామిభక్తి. మహామంత్రి కది మొదటి లక్షణము. తన జీవితమంతయు రాజును రక్షించుటకే. రాజునకు కష్టము తన సంతాపాకృతియని చెప్పుకొన్నవాడు. రాజు పట్టువడెనన్నవార్త విని శత్రువగు మహాసేనుడుసయితము 'యౌగంధరాయణుడు బ్రతికియుండగనే' యని యాశ్చర్యపడినాడు. స్వామిభక్తియేగదా ఆతనిచే పిచ్చివేసము వేయించినది. రాజును విడిచిపెట్టువఱకు వలసినచో నా వేసములతోనే ముసలివాడగుటకుకూడ నిశ్చయించినాడు. రాజభక్తియే ప్రాణములొడ్డియైన నతనిచే పోరించినది. శత్రువులకు జిక్కినపుడుకూడ మరణమునకేని వెనుదీయక నిర్భయముగా స్వామికార్యమును నెరవేర్చితినన్న సంతోషముతో నుండెను. ఆతని గుణమణిహారమున స్వామిభక్తి నాయకమణి.

రెండవది యౌగంధరాయణుని మేధావిత్వము. విషయగ్రహణమున సునిశితత్వము, ఉపాయాలోచనమున శీఘ్రత్వమును; నిశ్చితత్వమును ఆతని ధీగరిమకు ఫలములు.

రాజుగారు జీవించియేయున్నారని సేవకుడు చెప్పినప్పుడు ఆపద వాటిల్లెనని వెంటనే గ్రహించగలిగినాడు. ఉన్మత్తవేషమును బ్రాహ్మణుడొకడు విడిచివెళ్లెననగానే అవి తాను చేయవలసిన విధి కనుకూలములని వెంటనే గ్రహింపగలిగెను.

ఉపాయములు వెంటనే మదికి తట్టుట యౌగంధరాయణుని జన్మవిద్య. రాజమాతకు, రాజునకు రోజునకుకల్గిన కష్టము నొక్కమాటుగా నెఱుకపడనీయడు. మహావిజ్ఞానము నెఱిగినవాడగుట దీనికి కారణము. శత్రుగజముగు నళాగిరికి మత్తెక్కించుటలో ఎన్నెన్నిఉపాయములు పన్నినాడో! రాకుమారికకు రావలసిన భద్రవతి నేవిధముగా మాయముచేసినాడో! మాడు

ఎందరు సేవకులను శత్రుపట్టణమున విహరింపజేసినాడో! రాజసేవకు కూడ ప్రవేశపెట్టగలిగెనో ఇవియన్నియు నాతని యాలోచనకును కార్యాచరణచణత్వమునకు తార్కాణములు.

కేవలము స్వామిభక్తియును బుద్ధిమంతుడును మాత్రమే గాక మహాపురుష లక్షణమగు వీరత్వము ఆతనియెడ కానవగును. పట్టుబడి యాయుధాగారముననున్నపుడు స్థిరగాంభీర్యము శత్రువులనైతము ఆశ్చర్యపడ జేసినది. భరతరోహకుడు యౌగంధరాయణుని సాక్షాత్కారమున భాగ్యముగా భావించినాడు. ఒంటరిగా యుద్ధముచేసి తుదకు కత్తి జారిపోవుటచే పట్టువడినవాడు గాని ఒకమాత్రమున శత్రులకు స్వాధీనుడుకాడు. బుద్ధికి తగిన ఆత్మవిశ్వాసముకలవాడు. ప్రతిజ్ఞ లీగుణము ఫలమే.

ఇంకను ననేక విద్యలయందారితేరినవాడు మహామంత్రి. ఓషధీవిద్య, గజశాస్త్రము మొదలగునవి తెలిసినవాడు.

ఇట్టి భారమును నిర్వహించి యౌగంధరాయణుడను పేరు సార్థకపఱచికొనియెను. కథలో నెక్కడజూచినను యౌగంధరాయణుడను పేరు వినిపించుచునే యున్నది. కథామూర్తికి హృదయస్థానము, బుద్ధిమత్త, బుద్ధిమత్తను మించిన రాజభక్తి వానికడయున్న వీరత్వమును యౌగంధరాయణుని సాహిత్యలోకమున నమరుని గావించివైచినవి.

మహాసేనుడు

మహాసేనునంతటివాడే లేకుండిన యౌగంధరాయణుని కంతటిగొప్పతనమురాదు. మహాసేనుడెత్తిన యెత్తులు యౌగంధరాయణునినుండి పైయెత్తులు పుట్టించినవి. ఆ విధముగా యౌగంధరాయణుని బుద్ధికి పని కల్పించిన మహాసేనుడెంతటివాడో తెలియవలయును.

మహాసేనుడు వాసవదత్త తండ్రి. వత్సరాజును బంధించుటకే ఆతని ఉద్యమము. వత్సరాజు పట్టుబడినప్పుడే సేదుగదా

నేను మహాసేనుండనైతి ననుకొన్నాడు. యౌగంధరాయణుడు బ్రతికియుండగా వత్సరాజు పట్టుపడుట యింకను నాతనికి ముదావహము.

కాని చిక్కిన శత్రువును గౌరవించు నుదారలక్షణములు గలవాడీ మహాసేనుడు. ఎండతగులకుండ స్థలము మార్చవలెనని, అతిక్రాంతసమరప్రస్తావనలమూలమున శత్రురాజు మానసమును కష్టపెట్టరాదని, క్షతాదుల చికిత్సచేయింపవలెనని కాలానుగుణంబులగు కైవారములుచేయవలెనని వత్సరాజు విషయమున నౌదార్యమును జూపినవాడు.

శత్రువయినను, తనకు బందీయయినను వత్సరాజు వీరగుణములలో మహాసేనుడు వీరగుణములుచూచెను. వత్సరాజనహంకరించుకొను భరతవంశము తగినదట. గాంధర్వవిద్య అభిలషణీయగుణమైనది. వయోనురూపంబగు సురూపము వలసినదే. దేవికూడ మహాసేనునిమాటల కంగీకరించినది. కాని సందేహించుచున్న సమయముననే వత్సరాజు వాసవదత్తతో పలాయితుడయ్యెను. ఇక విచారించి లాభములేదని మహాసేనుడు దేవినోదార్చి చిత్రఫలకముననున్న వాసవదత్తా వత్సభూపతులకు వివాహమాచరించును.

ఇట్టి ఉదారవర్తనముగలవాడు కనుకనే మహాసేనుని శరీరమును యౌగంధరాయణుడు అంటలేదు. దీనికితోడు మహాసేనుడు ఉచితానుచితజ్ఞుడుకూడ. ఘోషవతియను వీణను కొమరుల కివ్వలేదు. కారణములతోనే చెప్పినాడు. సంగీతమన్న నిష్టము కల వాసవదత్తకొసంగినాడు.

వాసవదత్త విషయమున నెంతయు ప్రీతికలవాడు. వీరాన్వేషణమున కెంతయో చూచినాడు. ఆతని ప్రతీక్షకు సత్ఫలము లభించినదని భావించుకొన్నాడు.

మహాసేనుడు వంచనమున వత్సరాజును పట్టుట అతని వీరత్వమునకు లోపమా యనున దొక ప్రశ్న. వత్సరాజు వాసవదత్తనపహరించుటలో మహాసేనుని వంచనమునకు ప్రతివంచనము సమాధానమైనది.

మహాసేనుడొక తండ్రిగా అగుపించునే కాని యుద్ధరంగమున కురికిన వీరునివలె కన్పింపడు. భరతరోహకునివంటి మంత్రి యౌగంధరాయణునితో స్పర్ధింపదలకొన్న వాడాతనికి అండయగుటచే మహాసేనుడు బలవంతుడయ్యెను.

మహాసేనుడు గుణజ్ఞుడగుటయే యాతని గుణము. మహాసేనుడే చేతజిక్కిన శత్రువులపట్ల మఱియొకవిధముగా ప్రవర్తించియున్నచో కథకు వేఱురూపు వచ్చెడిదే. సత్కారమునకు సత్ఫలము లభించుటయందే దైవపతు పాతము గోచరించుచున్నది.

నాటకమునకీ నామమెట్లు తగియున్నది?

ఈ నాటకమునకు ప్రతిజ్ఞాయౌగంధరాయణమని పేరు. ఇది కవిభాసుడు పెట్టినదే ఇందు యౌగంధరాయణుని ప్రతిజ్ఞలు వర్ణితములు. వత్సరాజును విడిపించుటకు మహాసేనుని గజవిషయముననే వంచింతునని మొదటి ప్రతిజ్ఞ, వాసవదత్తతోకూడ వత్సరాజును కౌశాంబికి జేర్తునని రెండవ ప్రతిజ్ఞ. ఈ రెండు ప్రతిజ్ఞలతోను, అనగా ప్రతిజ్ఞలు పట్టుటకు ఏర్పడిన పరిస్థితులతో ప్రతిజ్ఞలను నెరవేర్చిన పద్ధతితో నాటకము విషయమంతయు వచ్చివేసినది. ఇక యీ పేరే ఏల సమంజసముగానున్నది. ఇతర నామ మీ నాటకమునకు పెట్టరాదాయున్న విషయములనుగూర్చి విచారింపవలసియున్నది.

మహాకవికి యౌగంధరాయణుని నేర్పును వెలయించుటే పరమోద్దేశ్యము. స్వామిభక్తి, బుద్ధినిపుణత కార్యాచరణచణత్వము,

మహామంత్రిత్వముయొక్క ఆదర్శమును ప్రపంచమెదుట పెట్టుటయే కవి యూహించెను. అందుచే నీ నామమును బెట్టియుండనోపును. భక్తిని ప్రకటించుకొనుటకు స్వామి యుండవలెను గదా! వత్సరాజు నాక్రమించిన కథ జరిగినది. కార్యాచరణమునకు రంగ మవసరముగదా. బుద్ధి నిపుణతకు ఆలోచనాశక్తికి, యుక్తికి చిక్కు పరిస్థితు లవసరముగదా! కాబట్టి వత్సరాజు బంధనము, మోక్షణము లవసరములైనవి. యౌగంధరాయణుడే కథాహృదయము నధిష్ఠించినది. వత్సరాజు యౌగంధరాయణుని హృదయము నధిష్ఠించిన దేవతామూర్తి కావచ్చును. భక్తుని చరిత్రను వర్ణించుచో భక్తుడే కథానాయకుడు. భక్తునికి భగవంతుడు నాయకుడగుగాక.

ప్రతి అంకమునను యౌగంధరాయణుని ప్రసక్తి వచ్చినది. రెండవ అంకము తప్ప మిగిలినవానిలో నాతడు ప్రత్యక్షముగా అగుపించును. పిచ్చివాని వేసములోనున్నను, అందు యౌగంధరాయణత్వమే ప్రేక్షకుడు చూచును. చదువరి యాలోచించును. పిచ్చివా డెంతబాగా నటించెనన్న మాటలో యౌగంధరాయణుడు పిచ్చివాడుగా ఎంత చక్కగా నటించెనన్నదే ప్రధాన విషయము.

'వత్సరాజ'ను పేర మఱియొకరీ నాటకమును రచించిరి వార లే యుద్దేశ్యముతో నట్లు రచించిరో కాని, భాసుని యుద్దేశ్యము మాత్రము ఆతని 'గ్రంథనామమున' పూర్తిగ ఫలించినది. అద్దమున రత్నములు పొదుగవచ్చును. కాని యది అద్దమే కాని 'రత్నాభరణము' కాజాలదు. అట్లే యిదియును. మఱియు నింకను బంధకములు కలవు. వత్సరాజు వినిపించుటే కాని కనిపింపడు. నాయకుడు ప్రతియంకమునను రంగస్థలముపైకి రావలయునని లాక్షణికుల నిర్దేశము. కావున 'వత్సరాజు' అను పేరు తగి లేదు. మఱియును వత్సరాజుతానై ఘనకార్యము లీకథలో నొనరింపలేదు. పట్టుబడినాడు, విడిపింపబడినాడు. అదేమిగొప్ప

తనము. పైగా నాయకుని బంధించి పెట్టిన అపకీర్తిని మహాకవి తనమీఁదవైచుకొన నిచ్ఛగింపలేదు కాఁబోలు. కావుననే నాటకమున కీ పేరు పెట్టుట.

ఇంకొక్క ప్రశ్న. నాటకమున రసవిషయము అడ్డురాదా యని. ధీరోదాత్తుఁడో, ధీరలలితుఁడో యై నాయకుఁడైన వత్సరాజు బంధితుఁడగుటచే ఉదాత్తతను కనుబరచలేకపోయినాఁడు. శృంగారచేష్టలకు తగినంత సావకాశము లేకపోవుటచే నాటకమున ధీరుని లాలిత్యమును లేదు. ఇఁక రస మేమగును? యౌగంధరాయణునికి సంబంధించినదగును. అనఁగా? వీరాద్భుతములలో నొకటి కావచ్చును. వీరరసపోషకముగా అధికముగా యౌగంధరాయణుడు యుద్ధములలో పాల్గొనలేదు. అద్భుతమన్న సరిపోవును. ఎత్తునకు పైయెత్తులు, మారువేసములు, ఇవి యీ యూహను సమర్థించును. (రసమునుగూర్చి విశేషచర్చ జరుగలేదు.) కాబట్టి యౌగంధరాయణుడే భాసమహాకవి అనుకొన్న నాయకుఁడు. నాయకుఁడన్న పేరు లాక్షణికరీత్యా పనికిరాకున్నచో కథాప్రధాన పురుషుఁడనుఁడు. చిక్కేమి? వత్సరాజు నాయకుఁడుగా ఉద్దేశించలేదు కనుకనే మూలమునందున్న (బృహత్కథలో) సంగీతశిక్షణమును కవితగ్గించివేసినాఁడు. కేవలము సూచనగా జెప్పించినాఁడు. ఎన్నివిధములజూచినను అనఁగా, పాత్రపోషణము, రసము, ప్రత్యంకప్రత్యక్షత, కథావస్తువు, యౌగంధరాయణుడే ప్రధానపురుషుడు. కావుననే నాటకమున కాతఁడు కావించిన ప్రతిజ్ఞలు, అవి పట్టుటకు వలసిన పరిస్థితులు, అవి నెరవేర్చిన విధములు కలిసివచ్చునట్లు 'ప్రతిజ్ఞాయౌగంధరాయణమని' భాసమహాకవి పేరు పెట్టినాఁడు.

వత్సరాజును, ఆతనియుదంతములును వర్ణించుటకు మఱొక నాటక మేర్పరచుకొనెను. అది స్వప్నవాసవదత్త ఉండనే యున్నది.